ప్రభాతనవ

సింగిడి

SINGIDI
తెలుగు దినపత్రిక

ప్రతి రంగూ ఓ నిజం

singidinews.com

శనివారం 24 అక్టోబర్ 2026 | సంపుటి: 1 | సంచిక: 128 | పేజీలు 12 | వెల: 6.50

Published from: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nizamabad,Mahabubnagar

భారతీయ సంస్కృతే
మన అస్తిత్వానికి మూలం
ప్రధాని నరేంద్ర మోడీ



న్యూఢిల్లీలోని భారత్ మంటపంలో నిర్వహించిన 'చిన్మయ అమృత మహోత్సవ్' గ్లోబల్ సమ్మేళనాన్ని ప్రధాని నరేంద్ర మోడీ ప్రారంభించి ప్రసంగించారు. భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మిక వైభవాల విశిష్టతను కొనియాడిన ఆయన, మన దేశం సంస్కృతికి జన్మభూమి అని, మన అస్తిత్వానికి మూలస్తంభమని పునరుద్ఘాటించారు.

-న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (సింగిడి)



కిమ్ జాంగ్ ఉన్ బతికే ఉన్నాడు

వదంతులపై స్పష్టతనిచ్చిన ఎన్ఐఎస్

కిమ్ జాంగ్ ఉన్ మరణించారన్న వార్తలు అవాస్తవమని దక్షిణ కొరియా స్పష్టం

బాణసంచా తయారుచేస్తున్న ఇంట్లో పేలుడు

ఏడుగురు మృతి!



బాణసంచా తయారు చేస్తున్న ఒకఇంట్లో భారీ అగ్నిప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు ఏడుగురు మరణించినట్లు సమాచారం. మరికొంతమంది తీవ్రంగా గాయపడ్డట్లు తెలుస్తోంది. పేలుడు తీవ్రతకు ఇల్లు పూర్తిగా దెబ్బతింది. ప్రమాదస్థలిలో సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. బిహార్‌లోని సివాన్ జిల్లా, బర్హరియా బ్లాక్‌లోని అలంపూర్ గ్రామంలో శుక్రవారం ఈ ఘటన జరిగింది.

పాట్నా, అక్టోబర్ 23 (సింగిడి)

సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం

గ్యాస్ లీకై ఇద్దరి మృతి

సంగారెడ్డి జిల్లా సరాకా పరిశ్రమలో గ్యాస్ లీక్

మృతులు సుదర్శన్, బాలాజీగా గుర్తింపు

యాజమాన్య నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపణలు

ఘటనపై దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు

1100 కాల్ చేస్తే.. ఇంటికే మీ సేవ సర్టిఫికెట్లు

కులం, నివాస, ఆదాయం, జనన, మరణ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ సేవలు కూడా

పోర్టల్ ఆవిష్కరణలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు





తుమ్మిడిహట్టి బ్యారేజీపై
మహారాష్ట్రతో చర్చలు

సిద్ధం కావాలని అధికారులకు సీఎం రేవంత్ ఆదేశం

బ్యారేజీ ఎత్తు, ముంపు ప్రభావంపై సమగ్ర నివేదిక సిద్ధం చేయాలి

అక్టోబర్ 23 తర్వాత మహారాష్ట్ర సీఎంతో చర్చలు జరపనున్నట్టు వెల్లడి

దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాల పనులను వేగవంతం చేయాలి

శ్రీశైలం నుంచి అదనపు నీటిని తరలించేందుకు ఏర్పాట్లకు ఆదేశం

రాష్ట్రంలోని కీలక సాగునీటి ప్రాజెక్టుల పురోగతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీ నిర్మాణంపై మహారాష్ట్ర ప్రభుత్వంతో నిర్వహించనున్న చర్చలకు సర్వసన్నద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. రైతుల ప్రయోజనాలే పరమావధిగా ప్రాజెక్టుల పనులను వేగవంతం చేయాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ప్రధానంగా తుమ్మిడిహట్టి, దిండి, అచ్చంపేట ఎత్తిపోతల పథకాలపై చర్చించారు. తుమ్మిడిహట్టి బ్యారేజీని 152 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ఎల్లంపల్లి వరకు నీటిని తరలించే అవకాశం ఉంటుందని, అయితే దీనివల్ల సుమారు 2,300 ఎకరాల మేర ముంపునకు గురవుతుందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అదే 150 మీటర్ల ఎత్తులో నిర్మిస్తే ముంపు వెయ్యి ఎకరాల లోపే మాత్రమే ఉంటుందని తెలిపారు. దీనిపై స్పందించిన సీఎం, మహారాష్ట్రలో ముంపు ప్రభావాన్ని అంచనా వేస్తూనే, తెలంగాణకు గరిష్ఠంగా నీటి లభ్యత ఉండేలా బ్యారేజీ డిజైన్‌ను రూపొందించాలని సూచించారు.

-హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

సైబర్ నేరాల నియంత్రణలో దేశంలో
తెలంగాణ మొదటి స్థానం

దక్షిణాది రాష్ట్రాల పోలీసుల మధ్య సమన్వయం పెంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానం, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకుంటాం

హైదరాబాద్ పోలీసు వ్యవస్థను 3 కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించాం

నేరాల నియంత్రణకు హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాల ఏర్పాటు

ఆ సార్ కోసమే
ముందస్తు వేడుక(నా)?

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో బల్దియా రామ్‌లీలా నిర్వహణ

గోదావరిఖనిలో ఒకరోజు ముందే దసరా వేడుకలు

ఎమ్మెల్యే కోసమే మార్చారా..?

కార్మిక సంఘాల నేతలకు ఆహ్వానాలు ఏవీ..?

గతేడాది రూ.30 లక్షల వ్యయం.. ఈసారి ఎంత..?

లెక్కలు చెప్పాలంటున్న కార్మిక సంఘాలు

కార్మికుల పండుగ.. నిర్వహణలో మాత్రం ప్రజాప్రతినిధులకే ప్రాధాన్యం.. అవునా అంటే గోదావరిఖనిలో జరిగిన వేడుకలు అవుననే సమాధానం ఇస్తున్నాయి. సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించే రామ్‌లీలా(రావణ దహనం) వేడుక తేదీ మార్పు ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని ఇతర సింగరేణి ప్రాంతాల్లో దసరా రోజున నిర్వహించే రావణ దహన వేడుకలను గోదావరిఖనిలో మాత్రం ఒకరోజు ముందుగానే నిర్వహించడంపై కార్మిక సంఘాల నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే దసరా రోజున అందుబాటులో ఉండరనే కారణంతోనే తేదీ మార్చారా... అన్న ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.

(గోదావరిఖని - సింగిడి)



ఎమ్మెల్యే కోసమే(నా)..

సింగరేణి ప్రాంతాల్లో దసరా వేడుకలు కార్మికులు, వారి కుటుంబాల భాగస్వామ్యంతో నిర్వహించడం ఆనవాయితీ. అయితే గోదావరిఖని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో ఈసారి సోమవారమే రామ్‌లీలా నిర్వహించడం వివాదానికి కారణమైంది. ఆదివారం సద్దుల బతుకమ్మ, సోమవారం సెలవు, మంగళవారం దసరా ఉన్నప్పటికీ.. పండుగ రోజున కాకుండా ముందురోజే కార్యక్రమం నిర్వహించడంపై సందేహాలు వ్యక్తమవుతున్నాయి.దసరా రోజున స్థానిక ఎమ్మెల్యే అందుబాటులో ఉండరనే కారణంతోనే వేడుకలను ముందుకు జరిపారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అయితే తేదీ మార్పుపకు అధికారికంగా ఏ కారణం చూపారన్నది వెల్లడికావాల్సి ఉంది. ప్రజాప్రతినిధుల సౌకర్యం కోసం కార్మికుల పండుగ తేదీని మార్చారా? అన్న ప్రశ్నకు నిర్వాహకులే సమాధానం చెప్పాలి.

గడ్డుకాలం రాబోతుంది

కరెంట్ విషయంలో పాడుపు మంత్రం పాటించాలి:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



వచ్చే 4 నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరికే అవకాశాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదన్నారు. ఇది క్యాన్సర్‌లాంటి నిజమని ముందే ప్రజలకు చెప్పడం మంచిదని అన్నారు.

-హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

సంప్రదాయం మంట కలిపారు: బిజెపి రామగుండం కోఆర్డినేటర్ సంజీవ్



దసరా వేడుకలు ఒకరోజు ముందే నిర్వహించి సంప్రదాయం మంట కలిపారని భారతీయ జనతా పార్టీ రామగుండం అసెంబ్లీ కోఆర్డినేటర్ కొండపర్తి సంజీవ్ కుమార్ ఆరోపించారు. సంప్రదాయం తప్పడమే కాకుండా పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని ఆయన ఆరోపించారు. సింగరేణిలో గత ఏడాది, ఈ ఏడాది కలిపి 60 డివిజన్లలో వీధిలైట్లు ఏర్పాటు కోసం 42 లక్షల రూపాయల బిల్లులు లేపారన్నారు. ఇక దుర్గామాత నిర్వహణ విషయంలో కూడా రామగుండం పాలకులు దుర్నీతి ప్రదర్శించారని ఆయన అన్నారు. మురికి కాలువలో గుంట తీసి దుర్గామాత విగ్రహాలను వేసే విధంగా చేశారన్నారు. ఇది హిందువులు సహించరానిదన్నారు. రామగుండం ఎమ్మెల్యే, సింగరేణి, ఎన్టీపీసీ, బల్దియా అధికారులు ప్రజలను తప్పుదారి పట్టిస్తూ సంస్కృతి సాంప్రదాయాలను చెరపేస్తున్నారన్నారు.ఈ రెండు వేడుకల ఖర్చులను వెంటనే బహిర్గతం చేయాలని ఆయన రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులను డిమాండ్ చేశారు. స్థానికంగా ఎంతో మంది కళాకారులు ఉండగా పట్టణాల నుండి ఇతరులను పిలిపించి షోలు చేయించడం ఇక్కడి కళాకారులను అవమానించడమేనని ఆయన అన్నారు.

ఎమ్మెల్యేకు భయపడుతున్నారు: మాజీ ఎమ్మెల్యే చందర్

సింగరేణి అధికారులతో పాటు ఈ ప్రాంత ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు సైతం రామగుండం ఎమ్మెల్యేకు భయపడుతున్నారని మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు.



'సింగిడి న్యూస్' తో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ ఠాగూర్ ఈ ప్రాంత అధికారులను, సంస్థలను గుప్పిట్లో పెట్టుకొని రౌడీయిజం చేస్తున్నాడని ఆరోపించారు. అన్ని వర్గాల ప్రజలను భయపెడుతూ, ప్రశ్నించిన వారిని భయభ్రాంతులకు గురి చేస్తూ అధికార మదం చూపిస్తున్నారని ఆయన తీవ్రంగా వాఖ్యానించారు. ప్రభుత్వ రంగ సంస్థల అధికారులు సైతం ఆయనకు భయపడి ఆయన చెప్పినట్లు వింటున్నారని అన్నారు. వేడుకల తేదీ మార్చాల్సిన అవసరం.., ప్రముఖులను, కార్మిక సంఘం నాయకులను విస్మరించిన వైఖరి పై సింగరేణి యాజమాన్యం వివరణ ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. రామగుండం బల్దియా బాధ్యత వహించి వివరాలు స్పష్టం చేయకపోతే ఆందోళనకు దిగుతామని ఆయన హెచ్చరించారు.



రేవంత్ పాలన
తాత్కాలికమే

త్వరలో కేసీఆర్ సీఎం అవుతారని ధీమా

కాంగ్రెస్, బీజేపీయేతర కూటమి దేశంలో కీలకపాత్ర పోషిస్తుందని జోస్యం

కరెంట్ కోతలతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ప్రభుత్వంపై విమర్శలు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు యువత తగిన గుణపాఠం చెబుతుందన్న కేటీఆర్

మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

ఇందిరమ్మ టవర్ల నిర్మాణంపై మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్‌లో ఇందిరమ్మ టవర్ల కోసం యుద్ధప్రాతిపదికన భూములు గుర్తించాలని ఆదేశం

ఈ నెలాఖరులోగా లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని మంత్రి పొంగులేటి సూచన

లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేసి పారదర్శకత పాటించాలని స్పష్టం

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా పూర్తి హక్కులు కల్పించనున్న సర్కార్



హైదరాబాద్ కోర్ అర్బన్ రీజియన్ (క్యూర్) పరిధిలో ప్రతిపాదించిన ఇందిరమ్మ టవర్ల నిర్మాణం కోసం యుద్ధప్రాతిపదికన భూములను గుర్తించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులను ఆదేశించారు. హైదరాబాద్‌లో ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లాల కలెక్టర్లతో కలిసి 'క్యూర్' ఇందిరమ్మ టవర్లు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పథకాల పురోగతిపై సుదీర్ఘంగా చర్చించారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, క్యూర్ పరిధిలో మూడు దశల్లో మొత్తం లక్ష ఇందిరమ్మ ఫ్లాట్లను నిర్మించనున్నట్లు వెల్లడించారు.

-హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై
వైఎస్ జగన్ సీరియస్

సుప్రీం కోర్టు ఆదేశాలను ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్న

ఏపీలో నారాసుర రక్త చరిత్ర అంటూ వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు

ప్రజలకు మంచిచేస్తే నామినేషన్లు అడ్డుకోవడం ఎందుకని ప్రశ్న



నామినేషన్ల అంశంపై వైఎస్సార్‌సీపీ న్యాయస్థానాల్లోనే పోరాటం చేస్తుందన్నారు వైఎస్ జగన్. తమ పార్టీ అభ్యర్థుల జాబితాను SECకి, కోర్టుకు అందజేస్తామన్నారు. కోర్టుల్లోనే తేల్చుకుంటామని.. తమ పార్టీ అభ్యర్థుల్ని నామినేషన్లు దాఖలు చేసే పరిస్థితులు లేవని విన్నవిస్తామన్నారు. దాడులు జరిగిన ప్రాంతాల్లో పోలీసుల్ని బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. అలాగే 59మంది అధికారులపై ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. ఎన్నికల కేంద్రాల్లో సీసీ ఫుటేజ్ లైవ్ ఇవ్వాలని.. ప్రజాస్వామ్యంలో ప్రజల హక్కుల్ని కాపాడాలన్నారు జగన్. స్థానిక ఎన్నికల్లో చంద్రబాబు ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిందన్నారు జగన్. అన్ని ఆధారాలు ఎస్ఈసీ, గవర్నర్‌కు సమర్పించామని.. ఇటు సుప్రీంకోర్టు దృష్టికి కూడా తీసుకెళ్లామన్నారు.

-అమరావతి, అక్టోబర్ 23 (సింగిడి)



హైదరాబాద్‌లో
గ్రీన్ వాటర్ స్టేషన్

తాగునీటి కొరతకు చెక్..

కోకాపేటలో ఏర్పాటు చేయడానికి జలమండలి కసరత్తు!

హైదరాబాద్‌లో తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు జలమండలి మరో కీలక చర్యకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నగరంలో తాగునీటి కొరత రాకుండా ముందస్తు ఏర్పాట్లను ముమ్మరం చేసింది.

-హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)



తుమ్మిడిహట్టి బ్యారేజీపై
మహారాష్ట్రతో చర్చలు

అక్టోబర్ 23 తర్వాత చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంకేతాలిచ్చారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సమావేశ వివరాలతో పాటు, సీడబ్ల్యూసీ కోరే ఎలాంటి సమాచారానికైనా సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని తీసుకునేందుకు, శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డి. శ్రీధర్ బాబు, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతే
మన అస్తిత్వానికి మూలం

దేశం స్వాతంత్ర్యం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంలో, వికసిత భారత్ లక్ష్యానికి ఆత్మనూ, వేల సంవత్సరాల మహోన్నతమైన సాంస్కృతిక స్ఫూర్తినీ జోడించడమే తమ ఉద్దేశమని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1993లో వడోదరాలో స్వామి చిన్మయానందతో జరిగిన తన చివరి భేటీ జ్ఞాపకాలను ప్రధాని మోడీ నెమరువేసుకున్నారు. సమ్మేళనంలో ఆధునిక హోలోగ్రాఫిక్ సాంకేతికత ద్వారా స్వామీజీ రూపాన్ని సందర్శించడం, మాట్లాడటం తనకు 33 ఏళ్ల నాటి అనుభవాలను, ఆయన ఆప్యాయతను, ఆశీస్సులను మళ్లీ ప్రత్యక్షం చేసినట్లు ఉందన్నారు. నాటి భేటీలో యువశక్తిని సద్వినియోగం చేస్తూ బలమైన, సమర్థవంతమైన భారతదేశాన్ని నిర్మించడమే ప్రధాన చర్చాంశమని గుర్తుచేశారు. ఆ సమావేశం జరిగిన కొద్ది సంవత్సరాలకే గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ప్రజలు తనకు ప్రసాదించారని, నాటి నుంచి నేటి వరకు గత 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా దేశానికి శక్త్యానుసారం సేవ చేస్తున్నానని ప్రధాని తెలిపారు. ఈ సుదీర్ఘ సేవా ప్రయాణంలో గురుదేవుల ఆశీస్సులు నిరంతరం తనతోనే ఉన్నాయని మోడీ స్పష్టం చేశారు.

1100 కాల్ చేస్తే.. ఇంటికే మీ సేవ సర్టిఫికెట్‌లు

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

1100 కాల్ చేస్తే ఇంటి వద్దకే మీ సేవ ధ్రువపత్రాలు వస్తాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. కులం, నివాస, ఆదాయం, జనన, మరణ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ సేవలు కూడా పొందవచ్చన్నారు. క్యూర్ పరిధిలో ప్రారంభించిన నెల రోజుల్లోనే మంచి స్పందన వస్తోందన్నారు. మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ కోసం నెల రోజుల్లోనే 3,885 కాల్స్ వచ్చినట్లు వివరించారు. శుక్రవారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో పోర్టల్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఇకపై ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల అప్ డేట్ వంటి పలు సేవల కోసం మీ సేవా కేంద్రాలు లేదా ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. క్యూలలో వేచి ఉండకుండా మీ సేవా డోర్‌స్టెప్ డెలివరీ సేవ ద్వారా సేవలను పొందవచ్చు. ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయడం, మీసేవ పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆ తర్వాత మీ సేవ ప్రతినిధి నిర్ణీత సమయంలో ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందిస్తారు.

మొదటి నెలలోనే 3,885 కాల్స్

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, పారదర్శకమైన పాలనను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దార్శనికతలో ఈ కార్యక్రమం ఒక భాగం. ప్రస్తుతం ఈ డోర్‌స్టెప్ సేవలు క్యూర్ పరిధిలోని ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న సర్వీస్ ప్రకారం వర్తించే సేవా రుసుములు చెల్లించాల్సి ఉంటుంది.

డోర్ స్టెప్ సేవలు ఇలా పొందొచ్చు

టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయండి లేదా మీ సేవ పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయండి.
అవసరమైన ధ్రువీకరణ పత్రం లేదా ఆధార్ సేవను ఎంచుకుని, కాల్ సెంటర్ ప్రతినిధికి అవసరమైన వివరాలను అందించండి.
నిర్ణయించిన సమయంలో మీ సేవ డోర్‌స్టెప్ ప్రతినిధి మీ ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందిస్తారు

మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై
వైఎస్ జగన్ సీరియస్

సుప్రీం కోర్టు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి ఆదేశాలు ఇచ్చినా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటున్నారంటే అర్థమేంటని.. వ్యవస్థ దిగజారిపోయిందని అర్థమవుతోందన్నారు. 19 మున్సిపాలిటీలలో నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని.. సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినా సరే కేవలం మైదకూరు, తిరుపతిలో 18, కడపలో కేవలం 11 వార్డులు, రాజంపేటలో 11 వార్డులకు మాత్రమే మళ్లీ నామినేషన్ వేయడానికి అవకాశం ఇవ్వడం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా గెలివాలని చంద్రబాబు చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తున్నారు, చంద్రబాబు ఆదేశాలు పాటిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో స్క్రూటినీ పేరుతో అన్యాయంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను రిజెక్ట్ చేశారని ఆరోపించారు జగన్. ఏకంగా 23 అర్బన్ లోకల్ బాడీస్‌లో పోటీనే లేకుండా కొన్ని చోట్ల నామమా

గడ్డుకాలం రాబోతుంది



వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల కరవు పరిస్థితులపై ప్రజలకు సరిగ్గా వివరించకపోతే తాము రాజకీయంగా దెబ్బతింటామని తేల్చి చెప్పారు. వాస్తవాలు చెప్పకపోతే బీఆర్ఎస్ నేతల చేసే ప్రచారాన్నే జనం నమ్ముతారని అన్నారు. తాగడానికే నీళ్లు దొరకని పరిస్థితుల్లో ఇక వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమన్నారు. యాసంగి పంటలను వేయొద్దని తెలంగాణ రైతాంగాన్ని కోరారు.
వచ్చే 4 నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరికే అవకాశాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదన్నారు. ఇది క్యాన్సర్‌లాంటి నిజమని ముందే ప్రజలకు చెప్పడం మంచిదని అన్నారు. వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల కరవు పరిస్థితులపై ప్రజలకు సరిగ్గా వివరించకపోతే తాము రాజకీయంగా దెబ్బతింటామని తేల్చి చెప్పారు. వాస్తవాలు చెప్పకపోతే బీఆర్ఎస్ నేతల చేసే ప్రచారాన్నే జనం నమ్ముతారని అన్నారు. తాగడానికే నీళ్లు దొరకని పరిస్థితుల్లో ఇక వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమన్నారు. యాసంగి పంటలను వేయొద్దని తెలంగాణ రైతాంగాన్ని కోరారు.

గడ్డుకాలం రాబోతుంది

ఏసీల వాడకాన్ని ప్రజలు తగ్గించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. గడ్డుకాలం రాబోతున్న పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టే ఓపిక తమ నేతలకు ఉండట్లేదని ఆక్షేపించారు. ఎక్కువ ధర పెట్టి కొందామన్నా విద్యుత్ దొరకట్లేదన్నారు. కరెంట్ విషయంలో పొదుపు మంత్రం పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆఫీసుల్లో పగలు లైట్లు, ఫ్యాన్లు వేయొద్దని కోరారు.

రిజర్వాయర్లలో 20 శాతం నీరు లేదు

ప్రస్తుతం సాగు నీరే లేనప్పుడు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడం అసాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీటి నిల్వలు లేవన్న ఆయన కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు కూడా లేవని చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రాబోయే 8 నుంచి 10 నెలలు కరవును ఎదుర్కొవాలన్నారు.

కరవుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం

మూడు నెలల క్రితం ఎల్‌నినో ప్రభావం పెద్దగా లేకపోవడంతో వానాకాలం పంటల నుంచి బయటపడ్డామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 20 వేల మెగావాట్లకు పైగా విద్యుత్ వినియోగం జరిగిందని అన్నారు. కరవుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్న ఆయన ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు.

రాబోయే రోజుల్లో బయటకు కూడా రాలేం

100కు పైగా దేశాలపై ఎల్‌నినో ప్రభావం ఉందన్న ఆయన మహారాష్ట్ర లాంటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలో కూడా నీటి ఎద్దడి ఉందని గుర్తుచేశారు. మహారాష్ట్రలో 20 శాతం తక్కువ నీటిని వాడాలని నిర్ణయించారని తెలిపారు. మరో 8 నెలల పాటు ఎండల తీవ్రతగా ఉంటుందని చెప్పారు. ఎండల తీవ్రతకు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కరవును ఎదుర్కోలేమని స్పష్టం చేశారు. అంతకుముందు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఎల్‌నినో ప్రభావం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కీలక నేతలు పాల్గొన్నారు. 2 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

సైబర్ నేరాల నియంత్రణలో దేశంలో
తెలంగాణ మొదటి స్థానం

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు.
హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు.
ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు.

హైదరాబాద్‌లో గ్రీన్ వాటర్ స్టేషన్..

ఈ నేపథ్యంలోనే నిర్మాణ పనులు, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగించేలా 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎస్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బీ) యోచిస్తోంది. ఇందులో భాగంగా కోకాపేటలో ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశాలను జలమండలి పరిశీలిస్తోంది. ఈ ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే తాగడానికి ఉపయోగించే నీటిని ఇతర పనులకు వినియోగించాల్సిన అవసరం తగ్గనుంది. నీటి నాణ్యతకు సంబంధించిన పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నేరుగా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పరీక్షల వివరాలు పారదర్శకంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులో ఉండేలా రికార్డులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల నీటి నాణ్యతపై పర్యవేక్షణ మెరుగుపడటంతో పాటు సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే విధానంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటి నింపే పరిమితులను నిర్ణయించాలని అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఒక్కో ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారు.. దాని సామర్థ్యం ఎంత.. వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ట్యాంకర్లలో నిర్ణీత పరిమితికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా మిగిలే నీటిని వృథా చేయకుండా సంబంధిత చెరువుకు మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుద్ధి చేసిన నీటిని తాగునీటికి ప్రత్యామ్నాయంగా కాకుండా.. తాగడానికి అవసరం లేని పనులకు వినియోగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జలమండలి అధికారులు చెబుతున్నారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, పార్కులు, తోటల నిర్వహణ వంటి అవసరాలకు ఉపయోగించేలా నగరప్రజలను ప్రోత్సహించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో తాగునీరు వినియోగించే సందర్భాలు తగ్గితే నగరంలోని తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే.. ఈ శుద్ధి చేసిన నీటిని ఏయే అవసరాలకు ఎంత పరిమాణంలో సరఫరా చేయాలన్నది నాణ్యత ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జలమండలి స్పష్టం చేసింది.



సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం..

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని 'సరాకా' పరిశ్రమలో గ్యాస్ లీకై ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సుదర్శన్, బాలాజీగా గుర్తించారు. గ్యాస్ లీకేజీ కారణంగా ఊపిరాడక పోవడంతోనే వారు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో పారిశ్రామికవాడలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా? లేదా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

కిమ్ జాంగ్ ఉన్ బతికే ఉన్నాడు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (సింగిడి)

ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ ఆరోగ్యంపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని దక్షిణ కొరియా స్పష్టం చేసింది. కిమ్ తీవ్ర అనారోగ్యంతో కోమాలోకి వెళ్లి మరణించారంటూ వ్యాపించిన వార్తలన్నీ అవాస్తవాలని దక్షిణ కొరియా జాతీయ గూఢచార సంస్థ తేల్చి చెప్పింది. ఈ మేరకు పార్లమెంటరీ ఇంటెలిజెన్స్ కమిటీతో జరిగిన రహస్య సమావేశంలో ఎన్ఐఎస్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు సమావేశంలో పాల్గొన్న సభ్యులు తెలిపారు.

ఆ సార్ కోసమే ముందస్తు వేడుక(నా)?

కార్మిక సంఘాలకు, ప్రముఖులకు ఆహ్వానాలేవీ..?

వేడుకలకు ప్రధాన కార్మిక సంఘాల నాయకులను, ఏరియా ప్రముఖులను ఆహ్వానించలేదన్న ఆరోపణలు మరో వివాదానికి తెరలేపాయి. స్థానిక ఎమ్మెల్యేకు సంబంధించిన యూనియన్ నేతలకు కూడా కాకుండా ఇతర సంఘాల నాయకులకు ప్రాధాన్యం ఇచ్చి, ప్రధాన కార్మిక నేతలను పక్కనపెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్మిక సంఘాల నాయకులే కాకుండా కార్మికుల హాజరు కూడా ఆశించిన స్థాయిలో లేదని సమాచారం.సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలపై నిరంతరం మాట్లాడే సంఘాల నాయకులను సంస్థ వేడుకలకు దూరంగా ఉంచడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఎమ్మెల్యే తన చాంబర్‌లో సింగరేణి డైరెక్టర్‌తో సమావేశమయ్యారని, తన సౌకర్యానికి అనుగుణంగా వేడుకల తేదీ మార్చాలని ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలను కొందరు నాయకులు ప్రస్తావిస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారిక వివరణ రావాల్సి ఉంది.

రూ.30 లక్షలు ఖర్చు.. ఈసారి ఎంత?

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ వేడుకలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఖర్చుల వివరాలపై ఆసక్తి నెలకొంది. గతేడాది కార్యక్రమానికి సుమారు రూ.30 లక్షలు వ్యయమైనట్లు తెలుస్తున్నది. ఈసారి అదనంగా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు పెరిగి ఉండవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నప్పటికీ, ఈ మొత్తాలకు అధికారిక ధ్రువీకరణ లేదు.సింగరేణి ఎంత నిధులు సమకూర్చింది? ఎన్టీపీసీ వాటా ఎంత? ఆర్ ఎఫ్ సిఎల్ ఏమైనా ఇచ్చిందా..? మొత్తం బడ్జెట్ ఎంత? గతేడాదితో పోలిస్తే ఈసారి ఖర్చు పెరిగిందా? నిర్వహణ బాధ్యతలను ఎవరికి అప్పగించారు? అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. నిధుల కేటాయింపు, ఖర్చుల వివరాలను బహిర్గతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

వేడుకలెవరి కోసం.. బాధ్యత ఎవరిది?

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో జరిగే కార్యక్రమాల్లో పారదర్శకతతోపాటు కార్మికుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ వేడుకల్లో తేదీ మార్పు, కార్మిక సంఘాల నేతలకు ఆహ్వానాలు, వ్యయాల వివరాలపై తలెత్తిన ప్రశ్నలకు నిర్వాహకులు, సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేవంత్ పాలన తాత్కాలికమే

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీ



తుమ్మిడిహట్టి బ్యారేజీపై
మహారాష్ట్రతో చర్చలు

అక్టోబర్ 23 తర్వాత చర్చలకు సిద్ధంగా ఉన్నట్లు మహారాష్ట్ర ముఖ్యమంత్రి సంకేతాలిచ్చారని రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా తెలిపారు. ఇటీవల కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) ఆధ్వర్యంలో రెండు రాష్ట్రాల మధ్య జరిగిన సమావేశ వివరాలతో పాటు, సీడబ్ల్యూసీ కోరే ఎలాంటి సమాచారానికైనా సిద్ధంగా ఉండాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. దిండి ప్రాజెక్టుకు సంబంధించి ఏదుల రిజర్వాయర్ నుంచి 0.5 టీఎంసీలు, అచ్చంపేట ఎత్తిపోతల పథకానికి 0.1 టీఎంసీల నీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేయాలని సీఎం ఆదేశించారు. శ్రీశైలం నుంచి అదనంగా 0.6 టీఎంసీల నీటిని తీసుకునేందుకు, శ్రీశైలం, నార్లాపూర్ నుంచి ఏదుల రిజర్వాయర్‌కు నీటిని మళ్లించేందుకు ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, డి. శ్రీధర్ బాబు, సాగునీటి పారుదల శాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

భారతీయ సంస్కృతే
మన అస్తిత్వానికి మూలం

దేశం స్వాతంత్ర్యం పొంది 75 ఏళ్లు పూర్తయిన సందర్భంలో, వికసిత భారత్ లక్ష్యానికి ఆత్మనూ, వేల సంవత్సరాల మహోన్నతమైన సాంస్కృతిక స్ఫూర్తినీ జోడించడమే తమ ఉద్దేశమని ప్రధాని పేర్కొన్నారు. ఈ సందర్భంగా 1993లో వడోదరాలో స్వామి చిన్మయానందతో జరిగిన తన చివరి భేటీ జ్ఞాపకాలను ప్రధాని మోడీ నెమరువేసుకున్నారు. సమ్మేళనంలో ఆధునిక హోలోగ్రాఫిక్ సాంకేతికత ద్వారా స్వామీజీ రూపాన్ని సందర్శించడం, మాట్లాడటం తనకు 33 ఏళ్ల నాటి అనుభవాలను, ఆయన ఆప్యాయతను, ఆశీస్సులను మళ్లీ ప్రత్యక్షం చేసినట్లు ఉందన్నారు. నాటి భేటీలో యువశక్తిని సద్వినియోగం చేస్తూ బలమైన, సమర్థవంతమైన భారతదేశాన్ని నిర్మించడమే ప్రధాన చర్చాంశమని గుర్తుచేశారు. ఆ సమావేశం జరిగిన కొద్ది సంవత్సరాలకే గుజరాత్ ముఖ్యమంత్రిగా సేవ చేసే అవకాశం ప్రజలు తనకు ప్రసాదించారని, నాటి నుంచి నేటి వరకు గత 25 ఏళ్లుగా ప్రభుత్వ అధినేతగా దేశానికి శక్త్యానుసారం సేవ చేస్తున్నానని ప్రధాని తెలిపారు. ఈ సుదీర్ఘ సేవా ప్రయాణంలో గురుదేవుల ఆశీస్సులు నిరంతరం తనతోనే ఉన్నాయని మోడీ స్పష్టం చేశారు.

1100 కాల్ చేస్తే.. ఇంటికే మీ సేవ సర్టిఫికెట్‌లు

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

1100 కాల్ చేస్తే ఇంటి వద్దకే మీ సేవ ధ్రువపత్రాలు వస్తాయని రాష్ట్ర ఐటీ, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ శాఖమంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. కులం, నివాస, ఆదాయం, జనన, మరణ సర్టిఫికెట్లతో పాటు ఆధార్ సేవలు కూడా పొందవచ్చన్నారు. క్యూర్ పరిధిలో ప్రారంభించిన నెల రోజుల్లోనే మంచి స్పందన వస్తోందన్నారు. మీ సేవ డోర్‌స్టెప్ డెలివరీ కోసం నెల రోజుల్లోనే 3,885 కాల్స్ వచ్చినట్లు వివరించారు. శుక్రవారం ఆర్టీసీ కళ్యాణ మండపంలో పోర్టల్‌ను ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడారు. రాబోయే రోజుల్లో అన్ని ప్రాంతాల్లో ఈ సేవలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలు ఇకపై ఆదాయ, కుల, నివాస, జనన, మరణ ధ్రువీకరణ పత్రాలతో పాటు ఆధార్ నమోదు, ఆధార్ వివరాల అప్ డేట్ వంటి పలు సేవల కోసం మీ సేవా కేంద్రాలు లేదా ఆధార్ కేంద్రాలకు వెళ్లాల్సిన అవసరం లేదు. క్యూలలో వేచి ఉండకుండా మీ సేవా డోర్‌స్టెప్ డెలివరీ సేవ ద్వారా సేవలను పొందవచ్చు. ప్రజలు టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయడం, మీసేవ పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయడం ద్వారా ఈ సేవలను పొందవచ్చు. ఆ తర్వాత మీ సేవ ప్రతినిధి నిర్ణీత సమయంలో ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందిస్తారు.

మొదటి నెలలోనే 3,885 కాల్స్

ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడం, పారదర్శకమైన పాలనను అందించడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన దార్శనికతలో ఈ కార్యక్రమం ఒక భాగం. ప్రస్తుతం ఈ డోర్‌స్టెప్ సేవలు క్యూర్ పరిధిలోని ప్రాంతాల్లో మాత్రమే అందుబాటులో ఉన్నాయి. బుక్ చేసుకున్న సర్వీస్ ప్రకారం వర్తించే సేవా రుసుములు చెల్లించాల్సి ఉంటుంది.

డోర్ స్టెప్ సేవలు ఇలా పొందొచ్చు

టోల్‌ఫ్రీ నంబర్ 1100 కు కాల్ చేయండి లేదా మీ సేవ పౌరుల పోర్టల్ ద్వారా అభ్యర్థన నమోదు చేయండి.
అవసరమైన ధ్రువీకరణ పత్రం లేదా ఆధార్ సేవను ఎంచుకుని, కాల్ సెంటర్ ప్రతినిధికి అవసరమైన వివరాలను అందించండి.
నిర్ణయించిన సమయంలో మీ సేవ డోర్‌స్టెప్ ప్రతినిధి మీ ఇంటికి వచ్చి అవసరమైన సేవలను అందిస్తారు

మూడు దశల్లో లక్ష ఫ్లాట్ల నిర్మాణం

ప్రస్తుతం కొనసాగుతున్న మొదటి దశతో పాటు, రెండు, మూడవ దశలకు అవసరమైన భూములను త్వరితగతిన సేకరించాలని అధికారులకు సూచించారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఈ నెలాఖరు నాటికి అత్యంత పారదర్శకంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ఎంపిక కోసం నిర్వహించే లాటరీ ప్రక్రియను యూట్యూబ్‌లో ప్రత్యక్ష ప్రసారం చేయాలని అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. నగరంలోని పేదలకు వారి నివాస ప్రాంతాలకు, ఉపాధి మార్గాలకు సమీపంలోనే గృహ వసతి కల్పించాలనేదే ఇందిరమ్మ టవర్ల ప్రధాన ఉద్దేశమని మంత్రి వివరించారు. పేదలను నగర శివార్లకు తరలించకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం కింద లబ్ధి పొందే వారికి ఫ్లాట్‌పై పూర్తి యాజమాన్య హక్కులతో పాటు, అవిభాజ్య భూమి వాటాను ఎటువంటి రిజిస్ట్రేషన్ ఛార్జీలు లేకుండా అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు నియోజకవర్గాల్లో ఇందిరమ్మ టవర్ల నిర్మాణానికి శంకుస్థాపనలు జరిగాయని, కొన్ని ప్రాంతాల్లో టెండర్ల ప్రక్రియ కూడా పూర్తయిందని మంత్రి గుర్తుచేశారు. లబ్ధిదారుల అర్హతలను నిశితంగా పరిశీలించిన తర్వాత బహిరంగ డ్రాల ద్వారా ఎంపిక ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే లక్షలాది ఇళ్లను మంజూరు చేసిన ఇందిరమ్మ పథకంలో భాగంగా, పట్టణ ప్రాంత గృహ నిర్మాణానికి కూడా ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. భూముల గుర్తింపుతో పాటు ఇతర అనుబంధ ప్రక్రియలను వేగవంతం చేసి, ప్రాజెక్టుల నిర్మాణ వేగాన్ని కొనసాగించాలని అధికారులను ఆదేశించారు.

ఏపీలో స్థానిక సంస్థల ఎన్నికల తీరుపై
వైఎస్ జగన్ సీరియస్

సుప్రీం కోర్టు కూటమి ప్రభుత్వానికి మొట్టికాయలు వేసి ఆదేశాలు ఇచ్చినా.. వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను అడ్డుకుంటున్నారంటే అర్థమేంటని.. వ్యవస్థ దిగజారిపోయిందని అర్థమవుతోందన్నారు. 19 మున్సిపాలిటీలలో నామినేషన్లు వేయకుండా అడ్డుకున్నారని.. సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పినా సరే కేవలం మైదకూరు, తిరుపతిలో 18, కడపలో కేవలం 11 వార్డులు, రాజంపేటలో 11 వార్డులకు మాత్రమే మళ్లీ నామినేషన్ వేయడానికి అవకాశం ఇవ్వడం దారుణమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఏకపక్షంగా గెలివాలని చంద్రబాబు చూస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం, అధికారులు సుప్రీంకోర్టు ఆదేశాలను పాటిస్తున్నారు, చంద్రబాబు ఆదేశాలు పాటిస్తున్నారా? అంటూ ప్రశ్నించారు. మున్సిపల్ ఎన్నికల్లో స్క్రూటినీ పేరుతో అన్యాయంగా వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల నామినేషన్లను రిజెక్ట్ చేశారని ఆరోపించారు జగన్. ఏకంగా 23 అర్బన్ లోకల్ బాడీస్‌లో పోటీనే లేకుండా కొన్ని చోట్ల నామమా

గడ్డుకాలం రాబోతుంది



వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల కరవు పరిస్థితులపై ప్రజలకు సరిగ్గా వివరించకపోతే తాము రాజకీయంగా దెబ్బతింటామని తేల్చి చెప్పారు. వాస్తవాలు చెప్పకపోతే బీఆర్ఎస్ నేతల చేసే ప్రచారాన్నే జనం నమ్ముతారని అన్నారు. తాగడానికే నీళ్లు దొరకని పరిస్థితుల్లో ఇక వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమన్నారు. యాసంగి పంటలను వేయొద్దని తెలంగాణ రైతాంగాన్ని కోరారు.
వచ్చే 4 నెలలు సాగుకు చుక్కనీరు కూడా దొరికే అవకాశాలు లేవని సీఎం రేవంత్ రెడ్డి రైతులకు సూచించారు. తాగునీటి అవసరాలు తీర్చుకోవడం తప్ప వేరే గత్యంతరం లేదన్నారు. ఇది క్యాన్సర్‌లాంటి నిజమని ముందే ప్రజలకు చెప్పడం మంచిదని అన్నారు. వచ్చే పది నెలలు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి రాబోతోందని అన్నారు. ఎల్‌నినో వల్ల కరవు పరిస్థితులపై ప్రజలకు సరిగ్గా వివరించకపోతే తాము రాజకీయంగా దెబ్బతింటామని తేల్చి చెప్పారు. వాస్తవాలు చెప్పకపోతే బీఆర్ఎస్ నేతల చేసే ప్రచారాన్నే జనం నమ్ముతారని అన్నారు. తాగడానికే నీళ్లు దొరకని పరిస్థితుల్లో ఇక వ్యవసాయానికి నీళ్లు ఇవ్వలేమన్నారు. యాసంగి పంటలను వేయొద్దని తెలంగాణ రైతాంగాన్ని కోరారు.

గడ్డుకాలం రాబోతుంది

ఏసీల వాడకాన్ని ప్రజలు తగ్గించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సోలార్ విద్యుత్‌ను ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. గడ్డుకాలం రాబోతున్న పరిస్థితుల్లో ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. పశుసంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. బీఆర్ఎస్ దుష్ప్రచారాన్ని ఎండగట్టే ఓపిక తమ నేతలకు ఉండట్లేదని ఆక్షేపించారు. ఎక్కువ ధర పెట్టి కొందామన్నా విద్యుత్ దొరకట్లేదన్నారు. కరెంట్ విషయంలో పొదుపు మంత్రం పాటించాలని ప్రజలకు సూచించారు. ప్రభుత్వ ఆఫీసుల్లో పగలు లైట్లు, ఫ్యాన్లు వేయొద్దని కోరారు.

రిజర్వాయర్లలో 20 శాతం నీరు లేదు

ప్రస్తుతం సాగు నీరే లేనప్పుడు వ్యవసాయానికి విద్యుత్ ఇవ్వడం అసాధ్యమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రిజర్వాయర్లలో 20 శాతం కూడా నీటి నిల్వలు లేవన్న ఆయన కృష్ణా జలాల్లో 200 టీఎంసీలు కూడా లేవని చెప్పారు. నీటిని పొదుపుగా వాడుకోవాలని సూచించారు. రాబోయే 8 నుంచి 10 నెలలు కరవును ఎదుర్కొవాలన్నారు.

కరవుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నాం

మూడు నెలల క్రితం ఎల్‌నినో ప్రభావం పెద్దగా లేకపోవడంతో వానాకాలం పంటల నుంచి బయటపడ్డామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది 20 వేల మెగావాట్లకు పైగా విద్యుత్ వినియోగం జరిగిందని అన్నారు. కరవుపై 6 నెలల నుంచి ప్రజలను అప్రమత్తం చేస్తున్నామన్న ఆయన ఇది కాంగ్రెస్ తెచ్చిన కరువు అని దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. రాజకీయ దురుద్దేశంతో బీఆర్ఎస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆక్షేపించారు.

రాబోయే రోజుల్లో బయటకు కూడా రాలేం

100కు పైగా దేశాలపై ఎల్‌నినో ప్రభావం ఉందన్న ఆయన మహారాష్ట్ర లాంటి అభివృద్ధి చెందిన రాష్ట్రంలో కూడా నీటి ఎద్దడి ఉందని గుర్తుచేశారు. మహారాష్ట్రలో 20 శాతం తక్కువ నీటిని వాడాలని నిర్ణయించారని తెలిపారు. మరో 8 నెలల పాటు ఎండల తీవ్రతగా ఉంటుందని చెప్పారు. ఎండల తీవ్రతకు ఇళ్ల నుంచి బయటకు వచ్చే పరిస్థితి ఉండదని హెచ్చరించారు. ప్రజల భాగస్వామ్యం లేకుండా కరవును ఎదుర్కోలేమని స్పష్టం చేశారు. అంతకుముందు హైదరాబాద్‌లోని ప్రజాభవన్‌లో కాంగ్రెస్ నేతల సమావేశం జరిగింది. ఎల్‌నినో ప్రభావం, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, డీసీసీ అధ్యక్షులు, కీలక నేతలు పాల్గొన్నారు. 2 గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకునేలా సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

సైబర్ నేరాల నియంత్రణలో దేశంలో
తెలంగాణ మొదటి స్థానం

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

దక్షిణాది రాష్ట్రాల పోలీసు బలగాల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రాల సరిహద్దులతో సంబంధం లేకుండా పోలీసులు పరస్పరం సమన్వయంతో పనిచేసేలా పటిష్ఠ వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సూచించారు. హైదరాబాద్‌లోని 'ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్' (ఐసీసీసీ)లో శుక్రవారం జరిగిన దక్షిణ ప్రాంతీయ పోలీసు సమన్వయ కమిటీ (ఎస్ఆర్‌పీసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళం రాష్ట్రాల డీజీపీలు, ఐజీలు, అండమాన్ నికోబార్ దీవులు, పుదుచ్చేరి, లక్షద్వీప్ ప్రతినిధులు, కేంద్ర దర్యాప్తు సంస్థల ఉన్నతాధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. దక్షిణ భారతదేశాన్ని సురక్షిత ప్రాంతంగా తీర్చిదిద్దే బాధ్యత పోలీసు అధికారులపై ఉందని సీఎం పేర్కొన్నారు. పొరుగు రాష్ట్రాలతో సాంకేతిక పరిజ్ఞానాన్ని, ఐసీసీసీ వ్యవస్థలను పంచుకోవడానికి తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. నేరాల స్వరూపం మారుతున్న నేపథ్యంలో పోలీసింగ్ విధానాల్లోనూ నిరంతర సంస్కరణలు అవసరమని రేవంత్‌రెడ్డి అన్నారు. పోలీసులకు కేటాయించే నిధులను ఖర్చుగా కాకుండా మెరుగైన సమాజ నిర్మాణానికి, ప్రజల భద్రతకు చేసే పెట్టుబడిగా చూడాలని చెప్పారు. ప్రజలు సమర్థంగా పనిచేసే, నైతిక విలువలను పాటించే, పక్షపాతం లేకుండా వ్యవహరించే పోలీసు వ్యవస్థను ఆశిస్తున్నారని పేర్కొన్నారు.
హైదరాబాద్ పోలీసు వ్యవస్థను మూడు కమిషనరేట్లుగా పునర్వ్యవస్థీకరించామని సీఎం తెలిపారు. దీనివల్ల ప్రతి పోలీసు కమిషనర్ తన పరిధిపై ప్రత్యేకంగా దృష్టి సారించే అవకాశం ఉంటుందన్నారు. వివిధ రకాల నేరాల నియంత్రణ కోసం హైడ్రా, ఈగల్, టీ-సేఫ్ వంటి ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.
సైబర్ నేరాలు, మాదకద్రవ్యాల అక్రమ రవాణా, ట్రాఫిక్ సమస్యలు ప్రస్తుతం కీలక సవాళ్లుగా మారాయని రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. వీటిని ఎదుర్కొనేందుకు సాంకేతిక పరిజ్ఞాన వినియోగం, సిబ్బందికి శిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని ప్రధాని అధ్యక్షతన జరిగిన ప్రగతి సమీక్ష సమావేశంలో గుర్తించినట్లు సీఎం తెలిపారు. తెలంగాణను నక్సలిజం రహిత రాష్ట్రంగా మార్చడంలో పోలీసుల కృషిని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రశంసించారని చెప్పారు. మాదకద్రవ్యాల నియంత్రణలో ఈగల్ విభాగానికి కేంద్ర ప్రభుత్వం 80 శాతానికి పైగా స్కోరు ఇచ్చిందన్నారు. సైబర్ నేరాల్లో బాధితులు కోల్పోయిన డబ్బును తిరిగి ఇప్పించడంలో తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతోందని పేర్కొన్నారు.
ఆహార కల్తీని అరికట్టడం, ఔషధాల నియంత్రణ కోసం అమెరికా ఎఫ్‌డీఏ తరహాలో వివిధ శాఖల మధ్య సమన్వయం కల్పించేలా టీ-సేఫ్ విభాగాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. చెరువులు, సరస్సులు, ఇతర జలవనరులను పరిరక్షించి పునరుద్ధరించడంలో హైడ్రా కృషికి ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వ, ప్రజా ఆస్తుల పరిరక్షణకు కూడా ఈ సంస్థ పనిచేస్తోందన్నారు.

హైదరాబాద్‌లో గ్రీన్ వాటర్ స్టేషన్..

ఈ నేపథ్యంలోనే నిర్మాణ పనులు, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత వంటి అవసరాలకు శుద్ధి చేసిన మురుగునీటిని తిరిగి వినియోగించేలా 'గ్రీన్ వాటర్' సరఫరా వ్యవస్థను అభివృద్ధి చేయాలని హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (హెచ్ఎస్‌డబ్ల్యూఎస్‌ఎస్‌బీ) యోచిస్తోంది. ఇందులో భాగంగా కోకాపేటలో ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ ఏర్పాటు చేసే అవకాశాలను జలమండలి పరిశీలిస్తోంది. ఈ ప్రత్యేక గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్ అందుబాటులోకి వస్తే తాగడానికి ఉపయోగించే నీటిని ఇతర పనులకు వినియోగించాల్సిన అవసరం తగ్గనుంది. నీటి నాణ్యతకు సంబంధించిన పరీక్షల ఫలితాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి సూచించారు. ఈ వివరాలను హైదరాబాద్‌లోని జలమండలి ప్రధాన కార్యాలయం నుంచే నేరుగా పర్యవేక్షించేలా వ్యవస్థను రూపొందించాలని తెలిపారు. ఇందుకు అవసరమైన సాంకేతిక సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు ఐటీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. నీటి పరీక్షల వివరాలు పారదర్శకంగా ఉండటంతో పాటు అవసరమైనప్పుడు సులభంగా అందుబాటులో ఉండేలా రికార్డులను నిర్వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనివల్ల నీటి నాణ్యతపై పర్యవేక్షణ మెరుగుపడటంతో పాటు సరఫరా వ్యవస్థను సమర్థంగా నిర్వహించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. గ్రీన్ వాటర్ ఫిల్లింగ్ స్టేషన్‌లో ట్యాంకర్లకు నీటిని నింపే విధానంపైనా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నారు. ప్రతి ట్యాంకర్ సామర్థ్యాన్ని బట్టి నీటి నింపే పరిమితులను నిర్ణయించాలని అశోక్‌రెడ్డి ఆదేశించారు. ఒక్కో ట్యాంకర్‌కు ఎంత నీటిని సరఫరా చేశారు.. దాని సామర్థ్యం ఎంత.. వంటి వివరాలను కచ్చితంగా నమోదు చేయాలని సూచించారు. ట్యాంకర్లలో నిర్ణీత పరిమితికి మించి నీరు నింపకుండా నియంత్రణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని తెలిపారు. అదనంగా మిగిలే నీటిని వృథా చేయకుండా సంబంధిత చెరువుకు మళ్లించేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక ప్రణాళికను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. శుద్ధి చేసిన నీటిని తాగునీటికి ప్రత్యామ్నాయంగా కాకుండా.. తాగడానికి అవసరం లేని పనులకు వినియోగించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని జలమండలి అధికారులు చెబుతున్నారు. ఈ నీటిని నిర్మాణ రంగం, పరిశ్రమలు, రోడ్ల శుభ్రత, దుమ్ము నియంత్రణ, పార్కులు, తోటల నిర్వహణ వంటి అవసరాలకు ఉపయోగించేలా నగరప్రజలను ప్రోత్సహించాలని అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం ఈ పనుల్లో తాగునీరు వినియోగించే సందర్భాలు తగ్గితే నగరంలోని తాగునీటి వనరులపై ఒత్తిడిని తగ్గించేందుకు ఉపయోగపడుతుందని చెబుతున్నారు. అయితే.. ఈ శుద్ధి చేసిన నీటిని ఏయే అవసరాలకు ఎంత పరిమాణంలో సరఫరా చేయాలన్నది నాణ్యత ప్రమాణాలు, భద్రతా నిబంధనలకు అనుగుణంగా నిర్ణయించాల్సి ఉంటుంది. ఫిల్లింగ్ స్టేషన్లలో నీటి నాణ్యత, సరఫరా పరిమాణం, భద్రతా ప్రమాణాలను నిరంతరం పర్యవేక్షించాలని జలమండలి స్పష్టం చేసింది.



సంగారెడ్డి ఫ్యాక్టరీలో విషాదం..

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

తెలంగాణలోని సంగారెడ్డి జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. జిన్నారం మండలం గడ్డపోతారం పారిశ్రామికవాడలోని 'సరాకా' పరిశ్రమలో గ్యాస్ లీకై ఇద్దరు కార్మికులు ప్రాణాలు కోల్పోయారు. మృతులను సుదర్శన్, బాలాజీగా గుర్తించారు. గ్యాస్ లీకేజీ కారణంగా ఊపిరాడక పోవడంతోనే వారు మృతి చెందినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు. ఈ దుర్ఘటనతో పారిశ్రామికవాడలో విషాద ఛాయలు అలముకున్నాయి. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాదానికి గల కచ్చితమైన కారణాలపై దర్యాప్తు ప్రారంభించారు. పరిశ్రమలో భద్రతా ప్రమాణాలు పాటించారా? లేదా? అనే కోణంలో విచారణ జరుపుతున్నారు. ఫ్యాక్టరీ యాజమాన్యం నిర్లక్ష్యం, భద్రతా లోపాల కారణంగానే ఈ ప్రమాదం జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని మృతుల కుటుంబ సభ్యులు, కార్మిక సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

కిమ్ జాంగ్ ఉన్ బతికే ఉన్నాడు

న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (సింగిడి)

ఉత్తర కొరియా అధినేత కిమ్ జాంగ్ ఉన్ ఆరోగ్యంపై గత కొద్ది రోజులుగా సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారంలో వాస్తవం లేదని దక్షిణ కొరియా స్పష్టం చేసింది. కిమ్ తీవ్ర అనారోగ్యంతో కోమాలోకి వెళ్లి మరణించారంటూ వ్యాపించిన వార్తలన్నీ అవాస్తవాలని దక్షిణ కొరియా జాతీయ గూఢచార సంస్థ తేల్చి చెప్పింది. ఈ మేరకు పార్లమెంటరీ ఇంటెలిజెన్స్ కమిటీతో జరిగిన రహస్య సమావేశంలో ఎన్ఐఎస్ అధికారులు ఈ విషయాన్ని వెల్లడించినట్లు సమావేశంలో పాల్గొన్న సభ్యులు తెలిపారు.

ఆ సార్ కోసమే ముందస్తు వేడుక(నా)?

కార్మిక సంఘాలకు, ప్రముఖులకు ఆహ్వానాలేవీ..?

వేడుకలకు ప్రధాన కార్మిక సంఘాల నాయకులను, ఏరియా ప్రముఖులను ఆహ్వానించలేదన్న ఆరోపణలు మరో వివాదానికి తెరలేపాయి. స్థానిక ఎమ్మెల్యేకు సంబంధించిన యూనియన్ నేతలకు కూడా కాకుండా ఇతర సంఘాల నాయకులకు ప్రాధాన్యం ఇచ్చి, ప్రధాన కార్మిక నేతలను పక్కనపెట్టారన్న విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో కార్మిక సంఘాల నాయకులే కాకుండా కార్మికుల హాజరు కూడా ఆశించిన స్థాయిలో లేదని సమాచారం.సింగరేణి ఉత్పత్తి, ఉత్పాదకత, ఆర్థిక పరిస్థితి, కార్మికుల సమస్యలపై నిరంతరం మాట్లాడే సంఘాల నాయకులను సంస్థ వేడుకలకు దూరంగా ఉంచడం ఏమిటని వారు ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ ఎమ్మెల్యే తన చాంబర్‌లో సింగరేణి డైరెక్టర్‌తో సమావేశమయ్యారని, తన సౌకర్యానికి అనుగుణంగా వేడుకల తేదీ మార్చాలని ఒత్తిడి తెచ్చారనే ఆరోపణలను కొందరు నాయకులు ప్రస్తావిస్తున్నారు. ఈ ఆరోపణలపై అధికారిక వివరణ రావాల్సి ఉంది.

రూ.30 లక్షలు ఖర్చు.. ఈసారి ఎంత?

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈ వేడుకలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఖర్చుల వివరాలపై ఆసక్తి నెలకొంది. గతేడాది కార్యక్రమానికి సుమారు రూ.30 లక్షలు వ్యయమైనట్లు తెలుస్తున్నది. ఈసారి అదనంగా రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షల వరకు ఖర్చు పెరిగి ఉండవచ్చన్న అంచనాలు వినిపిస్తున్నప్పటికీ, ఈ మొత్తాలకు అధికారిక ధ్రువీకరణ లేదు.సింగరేణి ఎంత నిధులు సమకూర్చింది? ఎన్టీపీసీ వాటా ఎంత? ఆర్ ఎఫ్ సిఎల్ ఏమైనా ఇచ్చిందా..? మొత్తం బడ్జెట్ ఎంత? గతేడాదితో పోలిస్తే ఈసారి ఖర్చు పెరిగిందా? నిర్వహణ బాధ్యతలను ఎవరికి అప్పగించారు? అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు రావాల్సి ఉంది. నిధుల కేటాయింపు, ఖర్చుల వివరాలను బహిర్గతం చేయాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.

వేడుకలెవరి కోసం.. బాధ్యత ఎవరిది?

సింగరేణి, ఎన్టీపీసీ నిధులతో జరిగే కార్యక్రమాల్లో పారదర్శకతతోపాటు కార్మికుల భాగస్వామ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ నిర్వహించిన ఈ వేడుకల్లో తేదీ మార్పు, కార్మిక సంఘాల నేతలకు ఆహ్వానాలు, వ్యయాల వివరాలపై తలెత్తిన ప్రశ్నలకు నిర్వాహకులు, సంబంధిత అధికారులు వివరణ ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

రేవంత్ పాలన తాత్కాలికమే

హైదరాబాద్, అక్టోబర్ 23 (సింగిడి)

దేశ రాజకీయాల్లో బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కీలక పాత్ర పోషించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని, ఆయన జాతీయ స్థాయిలో చక్రం తిప్పే సమయం ఆసన్నమైందని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి ప్రభుత్వ హడావిడి కొద్దిరోజులు మాత్రమేనని, ఆ తర్వాత మళ్లీ కేసీఆరే ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన అంబర్‌పేట నియోజకవర్గ బీఆర్ఎస్ ముఖ్య నేతల సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫలమైందని కేటీ

బడుగు బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ప్రతీక పండుగ సాయన్న

అదనపు కలెక్టర్ వెంకటాచారి, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి





వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): తెలంగాణ ఆత్మగౌరవ పోరాట యోధుడు, పేదల పెన్నిధి పండుగ సాయన్న ముదిరాజ్ 174వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ లో బి సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అదనపు కలెక్టర్ వెంకటాచారి, పరిగి పట్టణంలో ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి లు పాల్గొని నివాళ్ళు అర్పించారు. అదేవిధంగా జిల్లా పరిధిలోని ఆయా పట్టణాల్లో, గ్రామాల్లో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఆనాటి నిజాం ప్రభుత్వ హయాంలో భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు పండుగ సాయన్న అని ఆయన సేవలు కొనియాడారు. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన విశేషంగా కృషి చేశారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాల తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పండుగ సాయన్న ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి, సామాజిక స్పృహ నేటి యువతకు మార్గదర్శకంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ కమిషన్ సభ్యులు కె రంగా రాజ్, జయపాల్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సిములు, సంబంధిత అధికారులు బి సి సంఘాల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పరిగిలో ఎమ్మెల్యే మాట్లాడుతూ పండుగ సాయన్న పేదలందరి నాయకుడని పేర్కొన్నారు. బడుగు, బలహీన వర్గాల ఆత్మగౌరవానికి ఆయన ప్రతీకగా నిలిచారని అన్నారు. పేదల హక్కుల కోసం, సామాజిక సమానత్వం కోసం ఆయన చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. పండుగ సాయన్న ఆశయాలను స్మరించుకుంటూ సమాజంలోని అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ మరో రాబిన్‌వుడ్ పండుగ సాయన్న

- బహుజనులకు రాజ్యాధికార స్థాపనకై పోరాడిన ధీరుడు
- దాన ధర్మాలలో అపర అభినవ కర్ణుడు
- కీసర సర్కిల్ ఏఎంసీ చంద్రశేఖర్



జవహర్‌నగర్, అక్టోబర్ 23(సింగిడి): భారత స్వాతంత్రోద్యమ (1900) కాలంలో నిజాం రాజ్యంలో జరిగిన తిరుగు బాట్లు, ఉద్యమాలకు ఒక సమాంతర చరిత్ర ఉందని కీసర సర్కిల్ ఏఎంసీ చంద్రశేఖర్ పేర్కొన్నారు. పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి సందర్భంగా గురువారం కీసర సర్కిల్ ఆఫీస్ నందు ఏఎంసీ చంద్రశేఖర్ చేతుల మీదుగా పండుగ సాయన్న ముదిరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి వందనం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పండగ సాయన్న 1860 నుండి 1900 సంవత్సరం వరకు జీవించి 30బి 35 ఏళ్ల వయసులో మరణించాడని తెలిపారు. పండుగ సాయన్న తెలంగాణ రాబిన్ వుడ్ గా సుపరిచితుడని ప్రజలను దోసుకుంటున్న దొరల, దేశ్‌ముకుల సంపన్నుల ఆస్తులను తీసుకొని ఇవ్వకపోతే దోచుకొని పేదలకు పంచిన ధీరుడని పండుగ సాయన్న కీర్తి ప్రతిష్టలు దేశానికే గర్వకారణం అన్నారు. ఆనాటి నిరంకుశ నిజాం అధికారాలను ప్రశ్నించి వారిని ఎదిరించి తన సొంత పాలన వ్యవస్థను స్థాపించుకున్న ధీరుడు అని సరికొత్త బహుజన రాజ్యాన్ని స్థాపించడానికి ప్రయత్నం చేశాడని కానీ ఆధిపత్య శక్తులైన దేశముకులు, కరణం పటేళ్లు భూస్వాములు పథకం వేసి ఆనాటి నిజాం ప్రభుత్వం చేత సాయన్నను చంపించాలని తెలిపారు. అటువంటి మహావీరుని జయంతి ఉత్సవాలు నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కీసర సర్కిల్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ విద్యా పర్యటనకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనాపూర్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి ఎంపిక



కొమురవెల్లి అక్టోబర్ 23 (సింగిడి): సిద్దిపేట జిల్లా కొమురవెల్లి మండలంలోని ఐనాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెడ్‌మాస్టర్ గ్రేడ్--2 జె. శ్రీనివాస్ రెడ్డి అంతర్జాతీయ స్థాయి విద్యా అధ్యయన రంగానికి ఎంపికయ్యారు. తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఫిన్లాండ్‌లో నిర్వహించనున్న "ఎక్స్‌పోజర్ అండ్ ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్" లో పాల్గొనేందుకు ఆయనకు అవకాశం లభించింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన అక్టోబర్ 24 నుండి అక్టోబర్ 31 వరకు ఫిన్లాండ్‌లో పర్యటించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా విశేష ఆదరణ పొందిన ఫిన్లాండ్ విద్యా విధానాలు, ఆధునిక బోధన-అభ్యసన పద్ధతులు, పాఠశాల నిర్వహణ, విద్యార్థి కేంద్రీకృత బోధన, ఉపాధ్యాయుల వృత్తిపరమైన అభివృద్ధి మరియు విద్యా రంగంలో సాంకేతిక పరిజ్ఞానం వినియోగం వంటి పలు కీలక అంశాలను ఆయన అక్కడ ప్రత్యక్షంగా అధ్యయనం చేయనున్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం జె. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. "తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ప్రపంచ ప్రసిద్ధి పొందిన ఫిన్లాండ్ విద్యా విధానాన్ని అధ్యయనం చేసే అవకాశం రావడం చాలా సంతోషంగా ఉంది. అక్కడ పరిశీలించిన వినూత్న బోధనా పద్ధతులను, ఉత్తమ విద్యా విధానాలను మన పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థుల ఉజ్జ్వల భవిష్యత్తుకు ఉపయోగించేందుకు నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు. ఫిన్లాండ్ పర్యటనకు ఎంపికైన శ్రీనివాస్ రెడ్డి గారికి ఐనాపూర్ గ్రామ సర్పంచ్ ఏర్పుల కళ్యాణి కృష్ణ, ఏ ఏ పి ఎస్ చైర్‌పర్సన్ శ్రీరాముల లక్ష్మి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఐనాపూర్ ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు ప్రత్యేక అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

వికారాబాద్‌లో సైబర్ టిప్‌లైన్ సైబర్ టిప్లైన్ కలకలం

ఇప్పటివరకు రెండు కేసులు నమోదు



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): ఇంటర్ నెట్ సౌకర్యం ఏర్పడిన నేపథ్యంలో కొందరు ఈ టెక్నాలజీని దుర్వినియోగం చేస్తూ కొందరు సమాజానికి చీడపీడగా మారారు. టెక్నాలజీ ని మంచికి కాకుండా చెడుకు వినియోగించడం లాంటి చర్యలు పాల్పడితే తగిన మూల్యం చెల్లించక తప్పదని వికారాబాద్ సీ ఐ రఘుకుమార్ హెచ్చరిస్తున్నారు. అశ్లీల కంటెంట్ చూసినా, డౌన్‌లోడ్ చేసినా, ఫార్వర్డ్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని సిఐ అన్నారు. పిల్లల ఫోన్ వినియోగంపై తల్లిదండ్రులు ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు. వికారాబాద్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో సైబర్ నేరాలపై ప్రజలకు కీలక హెచ్చరికచేశారు. గత నెల మరియు ఈ నెలలో ఇప్పటివరకు రెండు సైబర్ టిప్‌లైన్ కేసులు నమోదు కాగా, దీనిపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు ఈ ప్రత్యేక ప్రకటన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న బాలికలకు సంబంధించిన లైంగిక వేధింపుల కంటెంట్‌ను (సెక్సువల్ అబూసింగ్ కంటెంట్) ఎవరైనా సరే చూసినా, డౌన్‌లోడ్ చేసుకున్నా, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లేదా ఇతర ప్లాట్‌ఫారమ్‌ల ద్వారా వేరే వారికి ఫార్వర్డ్ చేసినా ఈ సైబర్ టిప్‌లైన్ కింద కేసులు నమోదు చేయబడతాయని అన్నారు. ఎన్‌సిఎంఈసి (ఎన్ సీ ఎం ఈ సీ నేషనల్ సెంటర్ ఫర్ మిస్సింగ్ అండ్ ఎక్స్‌ప్లాయిటెడ్ చిల్డ్రన్) ఇటువంటి అంశాలపై పనిచేసే ఒక ఐక్యరాజ్యసమితి (యూ ఎన్) ఆధారిత సంస్థ. ప్రపంచవ్యాప్తంగా 18 ఏళ్ల లోపు బాలికల అశ్లీల కంటెంట్‌ను ఎవరెవరు వీక్షిస్తున్నారో ఆ డేటాను సేకరించి ఆయా దేశాలకు, అక్కడి స్టేట్ సైబర్ క్రైమ్ బ్రాంచ్‌కు (ఎస్ సీ ఆర్ బి) ఆ ఐడీలు, సోషల్ మీడియా అడ్రస్‌లను పంపిస్తుందని తెలిపారు. ఆ తరువాత ఎస్‌సిఆర్‌బి ఆయా పోలీస్ స్టేషన్ పరిధిలను గుర్తించి జిల్లా అధికారుల ద్వారా సంబంధిత వ్యక్తులపై కేసులు నమోదు చేయాల్సిందిగా మెమో జారీ చేస్తుందని అన్నారు. ఈ విషయంలో తల్లిదండ్రులు జాగ్రత్త వహించాలని విజ్ఞప్తి చేశారు. చాలా మంది తల్లిదండ్రులు పిల్లల చదువుల కోసం లేదా ఇతర అవసరాల కోసం ఫోన్లు ఇస్తున్నప్పటికీ, ఆ ఫోన్లలో పిల్లలు ఎలాంటి వీడియోలు చూస్తున్నారు, ఏమైనా డౌన్‌లోడ్ చేసుకుంటున్నారా లేదా ఎవరికైనా షేర్ చేస్తున్నారా అనే అంశాలను ఎప్పటికప్పుడు గమనించాలని సిఐ కోరారు. తల్లిదండ్రుల నిర్లక్ష్యం వల్ల తెలియకుండానే పిల్లల భవిష్యత్తు కోర్టుల చుట్టూ తిరిగే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. పోక్సో చట్టం (పోక్సో యాక్ట్) సెక్షన్ 15 ప్రకారం చైల్డ్ పోర్నోగ్రఫీ కింద కేసులు నమోదు చేసి, వారి ఫోన్లు లేదా లాప్‌టాప్‌లను సీజ్ చేసి మెటా (ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్) ప్లాట్‌ఫారమ్‌లకు బ్లాక్ చేయాలని కోరుతూ లేఖలు పంపడం జరుగుతుందని తెలిపారు. కాబట్టి పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి ఒక్కరూ ఇటువంటి అశ్లీల కంటెంట్‌కు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేస్తున్నారు..

వికారాబాద్‌లో కాశీవిశ్వేశ్వర సామికి ప్రత్యేకపూజలు



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): జిల్లా కేంద్రంలోని శ్రీ అన్నపూర్ణా సహిత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయం వార్షికోత్సవం సందర్భంగా గురువారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా మహన్యాస పూర్వక రుద్రాభిషేకము, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ కార్యక్రమం భక్తులందరి సహకారంతో ఘనంగా, విజయవంతంగా ముగించారు. శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాథుని కృపా కటాక్షములు అందరిపై ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమానికి స్థానిక మున్సిపల్ వైస్ చైర్మన్ అర్ధ సుధాకర్ రెడ్డి దంపతులు అన్ని వారై ప్రత్యేక పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గాంధీ గంజ్ వాసులు తదితరులు పాల్గొన్నారు.

శబరిమలకు గోనె రామిరెడ్డి గురుస్వామి పాదయాత్ర



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23 (సింగిడి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, దుండిగల్ సర్కిల్ భౌరంపేట్ గ్రామానికి చెందిన గోనె రామిరెడ్డి గురుస్వామి కేరళలోని శబరిమల అయ్యప్ప సన్నిధానానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, అయ్యప్ప భక్తులు ఆయనను ఘనంగా సన్మానించారు. అనంతరం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి రామ్ రెడ్డి గురుస్వామిని సన్మానించి, పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో గురుస్వామి యాత్ర సాఫీగా సాగాలని ప్రార్థించారు.

పెద్దేముల్ మండల పార్టీ అధ్యక్షుడి విషయంలో డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ స్పష్టత

నూతన అధ్యక్షుడిగా లొంక నర్సింలు పేరు సిఫార్సు



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): జిల్లా పరిధిలోని పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి రాజీనామా ఆమోదం తెలుపుతూ నూతన మండల అధ్యక్షుడిగా లొంక నర్సింలు పేరును అధిష్టానానికి సిఫారసు చేస్తున్నట్లు గురువారం వికారాబాద్ డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ తెలిపారు. పార్టీ నిబంధనల ప్రకారం టీపీసీసీ నామినేటెడ్ విధానంలో సహకార సంఘాల పదవులు, పార్టీ కమిటీల్లో పదవులు పొందే విషయంలో ఒక వ్యక్తికి ఏదో ఒక పదవి మాత్రమే కేటాయించాలనే నిబంధన ఉందని తెలిపారు. ఈ నేపథ్యంలో టీపీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ సూచనల మేరకు, తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఆదేశాలతో పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష పదవికి మహిపాల్ రెడ్డి రాజీనామా చేశారని వెల్లడించారు. ఆయన రాజీనామా లేఖను పార్టీ అధిష్టానం ఆమోదించిందని తెలిపారు. అలాగే, ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సూచన మేరకు పెద్దేముల్ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్ష పదవికి లొంక నర్సింలు పేరును సిఫారసు చేస్తూ నియామక ప్రతిపాదన లేఖను పార్టీ అధిష్టానానికి పంపించినట్లు డీసీసీ అధ్యక్షుడు జాదవ్ ధారాసింగ్ నాయక్ స్పష్టం చేశారు. త్వరలో నూతన మండల అధ్యక్షుడి నియామకంపై పార్టీ అధిష్టానం నుంచి అధికారిక ప్రకటన వెలువడనుందని ఆయన తెలిపారు.

పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తి

నివాళులర్పించిన వికారాబాద్, నారాయణ పేట్ కలెక్టర్లు



కొడంగల్, అక్టోబర్ 23(సింగిడి): పండుగ సాయన్న జీవితం నేటి తరానికి స్ఫూర్తి అని వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారీ, నారాయణ పేట జిల్లా కలెక్టర్ సిహెచ్ ప్రియాంకలు అన్నారు. పండుగ సాయన్న 174వ జయంతి సందర్భంగా కొడంగల్ లోని కడ కార్యాలయంలో సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పండుగ సాయన్న పోరాట నేపథ్యాన్ని, పోరాట పఠిమను, కొనియాడారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్, వెంకటాచారి, కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, ఆర్ డిఓ అనిత, మిషన్ భగీరథ అధికారి రవికుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23(సింగిడి): మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ శంబీపూర్ రాజు, బీఆర్ఎస్ ఎల్పీ విప్, కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ సర్కిల్ గండిమైసమ్మ, భౌరంపేట్ ప్రాంతానికి చెందిన ఆటో సంఘం ప్రతినిధులు గురువారం భౌరంపేట్ మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి ని కలిశారు. ఈ సందర్భంగా ఆటో కార్మికులు ఎదుర్కొంటున్న ఆర్థిక ఇబ్బందులు, జీవనోపాధి పై పడుతున్న ప్రభావాన్ని ఆయనకు వివరించారు. ప్రభుత్వం ఆటో కార్మికులకు ప్రతి ఆటోకు సంవత్సరానికి రూ. 12వేల చొప్పున అందిస్తామని ప్రకటించిన ఆర్థిక సహాయానికి సంబంధించిన పెండింగ్ బకాయిలను విడుదల చేసేలా కృషి చేయాలని కోరారు. ఆర్టీసీ బస్సుల పోటీ కారణంగా ఆటో కార్మికుల ఆదాయం తగ్గి, కుటుంబ పోషణ భారంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటో కార్మికుల సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి, పెండింగ్ ఆర్థిక సహాయాన్ని విడుదల చేయడంతో పాటు తమ జీవనోపాధికి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమావేశంలో పాల్గొన్న కొలన్ హన్మంత్ రెడ్డి





కుత్బుల్లాపూర్, అక్టోబర్ 23(సింగిడి): మహబూబ్‌నగర్--రంగారెడ్డి--హైదరాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గురువారం శంషాబాద్‌లో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సామ రామ్మోహన్ రెడ్డి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు చిగురింత పారిజాత నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయ సమావేశంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, వాణిజ్యం, శాసన వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఎమ్మెల్సీ ఎన్నికల సమన్వయకర్తగా నియమితులైన జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు లక్ష్మీకాంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచార వ్యూహాలు, పట్టభద్రుల ఓటర్లను సమన్వయం చేయడం, పార్టీ శ్రేణుల మధ్య సమన్వయంతో పనిచేయడం వంటి అంశాలపై నాయకులు చర్చించారు. ఈ సందర్భంగా హన్మంత రెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని, పట్టభద్రుల ఓటర్లను కలిసి పార్టీ విధానాలు, ప్రజా సంక్షేమ కార్యక్రమాలను వివరించాలని పేర్కొన్నారు. పార్టీ నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నియోజకవర్గ ఇంచార్జులు, డిసిసి సభ్యులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ, ఎస్ టి , ఎన్ ఎస్ యు ఐ , ఐ ఎన్ టి యు సి విభాగాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు

- జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్
- గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష సమావేశం



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23(సింగిడి): ప్రతి ఓటరు జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్--2026) ప్రక్రియను పకడ్బందీగా నిర్వహిస్తూ, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో ఉండేలా చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు సంగీత, పాండుతో కలిసి ఎస్ఐఆర్--2026 ప్రక్రియ పురోగతిపై గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు అనుగుణంగా ఎస్ఐఆర్ ప్రక్రియను నిర్ణీత గడువులో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఓటరు జాబితాకు సంబంధించి అందే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్దేశిత ప్రామాణిక కార్యాచరణ విధానం (ఎస్ఓపీ) ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించాలని సంబంధిత అధికారులకు సూచించినట్లు పేర్కొన్నారు. నవంబర్ 5వ తేదీలోగా ప్రక్రియను పూర్తి చేసి, నవంబర్ 9న తుది ఓటరు జాబితాను ప్రచురించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియకు సంబంధించి ఏవైనా సమస్యలు, అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరారు. ఈ సమావేశంలో గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న ధైర్యసాహసాలు అందరికీ స్ఫూర్తిదాయకం

- సబ్ కలెక్టర్ ఉమా హారతి



సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 23(సింగిడి): అణగారిన, బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం పండుగ సాయన్న కనబరిచిన ధైర్యసాహసాలు, తెగువ నేటి తరానికి స్ఫూర్తిదాయకమని నారాయణఖేడ్ సబ్ కలెక్టర్, ఇన్‌చార్జి డీఆర్‌డీఓ ఉమా హారతి అన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ సమావేశ మందిరంలో పండుగ సాయన్న జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబ్ కలెక్టర్ ఉమా హారతి, పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఆనాటి భూస్వాములు, దొరల అరాచకాలకు వ్యతిరేకంగా పండుగ సాయన్న వీరోచితంగా పోరాడారని కొనియాడారు. సామాజిక అసమానతలు, అన్యాయాలకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలిచి పోరాటం సాగించిన ఆయన ధైర్యసాహసాలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. పండుగ సాయన్న ఒక వర్గానికే పరిమితం కాకుండా అన్ని వర్గాల ప్రజలకు స్ఫూర్తిగా నిలిచారని తెలిపారు. ఆయన ఆశయాలు, పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి జగదీశ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంజయ్య, ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షుడు పులిమామిడి రాజు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ, యువజన సంఘాల అధ్యక్షుడు కూన వేణు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

కేటీఆర్‌కు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



మల్కాజిగిరి, అక్టోబర్ 23 (సింగిడి): ఈ మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి గారు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు, సిరిసిల్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) ని బీఆర్ఎస్ భవన్‌లో మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేటీఆర్ కి ఎమ్మెల్యే మర్రి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. దసరా పండుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సమృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షించారు.

దసరా ఉత్సవాల్లో పాల్గొన్న డిసిసి వైస్ ప్రెసిడెంట్ ఎల్లా శ్రీనివాస్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి అక్టోబర్ 23(సింగిడి): సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా దసరా ఉత్సవాలు ఘనంగా జరిగాయి. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం కొండాం రాజు పల్లి నాగరాజు పల్లి గ్రామంలో జరిగిన ఉత్సవాల్లో పాల్గొన్నారు డిసిసి ఉపాధ్యక్షులు ఎల్లా శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా పండుగ విజయానికి ప్రతీక అన్నారు.

కుల వివక్షత కారణంగా బిజెపి పార్టీకి రాజీనామా

సర్పంచ్ వర్ష మహిపాల్



వికారాబాద్ ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): జిల్లా పరిధిలోని మోమిన్ పేట మండల పరిధిలోని రాళ్లగుడుపల్లి గ్రామ సర్పంచ్ వర్ష మైపాల్ బీజేపీ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్ గా గెలుపొందినప్పటి నుండి పార్టీ సభ్యత్వం స్వీకరించి పార్టీ ఆదేశాలను గౌరవించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పార్టీలో చేరినట్లు చెప్పారు. అయితే మండల స్థాయి నాయకుల నుండి తీవ్ర కుల వివక్షకు గురవుతున్నట్లు తెలిపారు. అధిష్టానం ఆదేశాలను పాటిస్తూ మసులు కుంటున్నానని ఈ నేపథ్యంలో అడుగడుగునా వివక్ష భరించలేక పోతున్నానని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ఎస్టీ సర్పంచ్ అనే కారణంగా మండల నాయకులు నాపై చిన్నచూపు చూస్తూ అనేక అవమానాలకు గురి చేశారని ఆరోపించారు. పార్టీ కార్యక్రమాలకు, అధికారిక వేదుకలకు ఎస్టీ సర్పంచ్ అనే భావంతో నన్ను ఆహ్వానించక పోవడం, వల్ల అనేకసార్లు తీవ్రంగా మానసిక ఇబ్బందికి గురయ్యానని అన్నారు. విషయంపై జిల్లా అధిష్టానానికి, పలుమార్లు చెప్పిన పట్టించుకోకపోవడంతో, పార్టీ ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామాను

ఎడిటోరియల్

Editorial

ఆదిలాబాద్ రాజకీయాల్లో నయా ట్విస్ట్ ఏంటి?

జాతీయ రాజకీయాల్లో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాలు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ రాజకీయ కార్యాచరణ, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రభుత్వ నిర్ణయాలు చర్చనీయాంశాలుగా మారుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక రాజకీయాల్లోనూ పార్టీల వ్యూహాలు, నాయకుల భవిష్యత్తుపై చర్చ సాగుతోంది. అయితే ప్రజల జీవితాలను నేరుగా ప్రభావితం చేసే అంశాలను పక్కనపెట్టి రాజకీయ ఆధిపత్యంపైనే దృష్టి సారిస్తే, అసలు సమస్యలు మరుగునపడే ప్రమాదం ఉంది. ప్రతిపాదిత విమానాశ్రయం పురోగతి, రైల్వే ఓవర్‌బ్రిడ్జి నిర్మాణం కారణంగా సంజయ్ నగర్ లో పెరిగిన ట్రాఫిక్ రద్దీ, తాంసి బస్‌స్టాండ్ సమీపంలో జరుగుతున్న అండర్‌పాస్ పనులు, ట్రాక్ వద్ద పలు సమస్యలు, పత్తి కొనుగోళ్లలో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు.. ఇవే ఇప్పుడు ప్రధాన చర్చకు రావాల్సిన అంశాలు. విమానాశ్రయ ప్రాజెక్టు తదుపరి దశ ఎప్పుడు ముందుకు సాగుతుంది? రైల్వే పనులతో ఏర్పడుతున్న ఇబ్బందులకు పరిష్కారం ఎప్పుడు లభిస్తుంది? పత్తి రైతుకు ప్రకటించిన మద్దతు ధర వాస్తవంగా అందుతోందా? ఈ ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వగలగడమే ప్రజాప్రతినిధుల పనితీరుకు ముఖ్యమైన సూచిక. ఇక్కడే రాజకీయాల అసలు ట్విస్ట్ దాగి ఉంది. ఎవరు ఎక్కువగా మాట్లాడారన్నది కాదు, ఎవరు ప్రజలకు ఉపయోగపడే ఫలితాలను సాధించారన్నదే కీలకం.

అభివృద్ధి పనులు సరే.. ప్రజల ఇబ్బందులకు పరిష్కారం ఎప్పుడు?
ఆదిలాబాద్ విమానాశ్రయ అభివృద్ధికి భూసేకరణ, అనుబంధ పనుల కోసం రూ. 2,278. 14 కోట్ల పరిపాలనా అనుమతి 2026 జూలైలో లభించింది. సుమారు 2,009. 23 ఎకరాల భూసేకరణ ప్రణాళికలో భారత వైమానిక దళానికి 1,609. 23 ఎకరాలు, పౌర విమానయాన సదుపాయాలకు 400 ఎకరాలు కేటాయించాలని నిర్ణయించారు. అయితే నిధుల అనుమతి నుంచి విమాన సేవల ప్రారంభం వరకు ప్రయాణం ఇంకా మిగిలే ఉంది. ప్రాజెక్టు ఏ దశలో ఉంది? పనులు ఎప్పుడు పూర్తవుతాయి? భూములు కోల్పోయే కుటుంబాలకు పరిహారం, పునరావాసం ఎలా కల్పిస్తారు? సంబంధిత శాఖలు ఈ వివరాలను స్పష్టంగా వెల్లడించాలి. మరోవైపు సంజయ్‌నగర్ రైల్వే ఓవర్‌బ్రిడ్జి పనుల నేపథ్యంలో స్థానికులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ ఇబ్బందులకు తక్షణ పరిష్కారం అవసరం. తాంసి బస్‌స్టాండ్ సమీపంలోని అండర్‌పాస్ పనులు, రైల్వే ట్రాక్‌కు సంబంధించిన సమస్యల పరిష్కారంలోనూ సమన్వయం కనిపించాలి. పనులు పూర్తయ్యే వరకు ప్రత్యామ్నాయ రవాణా ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణ, ముందస్తు సమాచారం అందించాలి. విమానాశ్రయం భవిష్యత్తులో వాణిజ్యం, రవాణా, ఉపాధికి అవకాశాలు కల్పించవచ్చు. రైల్వే పనులు పూర్తయితే ప్రయాణికుల కష్టాలు తగ్గవచ్చు. కానీ భవిష్యత్తు అభివృద్ధి పేరుతో నేటి ప్రజల ఇబ్బందులను నిర్లక్ష్యం చేయలేం. నిధుల కేటాయింపు పురోగతికి ఆరంభం మాత్రమే. పనుల పూర్తి, సమస్యల పరిష్కారమే అభివృద్ధికి అసలైన అర్థం.
పత్తి ధర పలికింది.. రైతుకు గిట్టుబాటు దక్కాలి!
2026--27 మార్కెటింగ్ సీజన్‌కు కేంద్ర ప్రభుత్వం మధ్యస్థాయి నార పత్తికి క్వింటాల్‌కు రూ. 8,267, పొడవైన నార పత్తికి రూ. 8,667 కనీస మద్దతు ధర ప్రకటించింది. గత సీజన్‌తో పోలిస్తే రెండు రకాల పత్తిపైనా రూ. 557 పెంచింది. ఆదిలాబాద్‌లో కొనుగోళ్ల మొదటి రోజు క్వింటాల్ పత్తికి గరిష్ఠంగా రూ. 9,260 ధర పలికినట్లు అధికారిక సమాచారం. ఇది మధ్యస్థాయి నార పత్తి మద్దతు ధర కంటే రూ. 993, పొడవైన నార పత్తి మద్దతు ధర కంటే రూ. 593 అధికం. అయితే తొలి రోజు నమోదైన గరిష్ఠ ధర రైతులందరికీ లభించిందని భావించలేం. పత్తి నాణ్యత, తేమ శాతం ఆధారంగా వాస్తవ విక్రయ ధర మారవచ్చు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, కూలీల ఖర్చులు భరించి పంట పండించే రైతుకు విక్రయం ద్వారా వచ్చే ఆదాయమే తదుపరి సాగు పెట్టుబడులు, అప్పుల చెల్లింపులు, కుటుంబ అవసరాలకు ఆధారం. అందుకే కొనుగోలు కేంద్రాల్లో తేమ, నాణ్యత పరీక్షలు పారదర్శకంగా నిర్వహించాలి. పత్తిని తిరస్కరిస్తే కారణాలు తెలియజేయాలి. తూకంలో పారదర్శకత పాటించి, చెల్లింపులు సకాలంలో అందించాలి. భారత పత్తి సంస్థ (సీసీఐ), వ్యవసాయ శాఖలు కొనుగోళ్ల పురోగతి, రైతులకు లభిస్తున్న ధరలు, చెల్లింపుల వివరాలను అధికారికంగా వెల్లడించాలి. మద్దతు ధర ప్రకటన రైతుకు భరోసా ఇవ్వాలి. మార్కెట్ ధర ఆశలు పెంచాలి. కానీ సాగు ఖర్చులు పోను రైతు చేతిలో మిగిలే ఆదాయమే గిట్టుబాటు ఎంతవరకు దక్కిందో తేల్చుతుంది.

నేతల ఆటలో.. ప్రజలకు దక్కేదిరిజల్ట్ ఏంటి?
ఎంపీ గోడం నగేశ్, ఎమ్మెల్యే పాయల్ శంకర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం, సంబంధిత కేంద్ర--రాష్ట్ర శాఖలు తమ పరిధిలో తీసుకున్న చర్యలను ప్రజలకు వివరించాలి. కాంగ్రెస్ నాయకులు డాక్టర్ నరేశ్ జాధవ్, కంది శ్రీనివాసరెడ్డి, ఆడే గజేందర్ సహా స్థానిక నాయకత్వం ప్రజల సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కార పురోగతిపై సమాచారం అందించవచ్చు. బీజేపీ కేంద్ర ప్రాజెక్టుల స్థితిని వివరించాలి. అధికార కాంగ్రెస్ ప్రభుత్వం తన నిర్ణయాల అమలుపై స్పష్టత ఇవ్వాలి. బీఆర్ఎస్ సహా ప్రతిపక్షాలు విమర్శలతో పాటు ప్రత్యామ్నాయాలను ప్రజల ముందుంచాలి. మాజీ డీసీసీ అధ్యక్షుడు భార్గవ్ బీఆర్ఎస్‌లో చేరే అవకాశాలపై రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. నాయకుల రాజకీయ భవిష్యత్తుపై చర్చ సాగడం సహజమే. కానీ చర్చలు ఏమైనా ప్రజల అవసరాలను వెనక్కినెట్టకూడదు. విమానాశ్రయానికి సంబంధించిన భూసేకరణ, అనుమతులు, నిర్మాణ దశలపై స్పష్టత రావాలి. ట్రాఫిక్ సంబంధిత సమస్యలను పరిష్కరించేందుకు కార్యాచరణ ముందుకు సాగాలి. పత్తి రైతుకు పారదర్శక కొనుగోళ్లు, మద్దతు ధర, సకాలంలో చెల్లింపులు అందాలి. ఎవరు ఏం చేశారన్నది అధికారిక రికార్డులు, అమలు పురోగతి, ప్రజలకు అందిన ప్రయోజనాల ఆధారంగా అంచనా వేయాలి. రాజకీయాల్లో అసలైన ట్విస్ట్ ఎవరు పైచేయి సాధిస్తారన్నది కాదు. ప్రజల సమస్యలను ఎవరు పరిష్కరించి, అభివృద్ధిని ఆచరణలో చూపిస్తారన్నదే.



ఫిరోజ్ ఖాన్
సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్

పోలియో రహిత ప్రపంచంకోసం
నిరంతర పోరాటం

అక్టోబర్ 24... ప్రపంచ పోలియో దినోత్సవం

ప్రతి సంవత్సరం అక్టోబర్ 24న ప్రపంచ వ్యాప్తంగా ప్రపంచ పోలియో దినోత్సవంను జరుపుకుంటారు. ఈ దినోత్సవం ఉద్దేశం – పోలియో నిర్మూలన కోసం జరుగుతున్న ప్రపంచవ్యాప్త పోరాటంలో ప్రజల్లో అవగాహన కల్పించడం, ఇప్పటివరకు



సాధించిన విజయాలను గుర్తుచేయడం, ఇంకా మిగిలిన సవాళ్లను ఎదుర్కొనే కర్తవ్యాన్ని పునరుద్ఘాటించడం. పోలియో నిర్మూలనలో మానవజాతి చేసిన కృషి వైద్య చరిత్రలో ఒక అద్భుత ఘట్టంగా నిలిచింది.

పోలియో లేదా పోలియో మైలిటిస్ అనే ఈ వ్యాధి ఒకప్పుడు ప్రపంచ వ్యాప్తంగా భయానకంగా విస్తరించి, లక్షలాది పిల్లలను పక్షవాతం బారిన పడేలా చేసింది. కలుషిత నీరు, ఆహారం లేదా మలిన వాతావరణం ద్వారా వ్యాప్తి చెందే ఈ వైరస్ నాడీ వ్యవస్థను దెబ్బతీసి, శాశ్వత అంగ వైకల్యాన్ని కలిగిస్తుంది. ముఖ్యంగా ఐదేళ్ల లోపు పిల్లల్లో ఈ వ్యాధి ఎక్కువగా ప్రభావితం చేస్తుంది. దీనికి నేరుగా చికిత్స లేకపోయినా, టీకా ద్వారా మాత్రమే దీనిని అడ్డుకోవచ్చు.

ఈ వ్యాధిని నియంత్రించేందుకు శాస్త్రవేత్తలు ఎంతో కాలం కృషి చేశారు. అందులో ప్రధాన పాత్ర పోషించినవారు అమెరికాకు చెందిన డా. జోనస్ సాక్ ఆయన 1955లో తొలి సమర్థమైన పోలియో వ్యాక్సిన్‌ను అభివృద్ధి చేశారు. ఆయన పుట్టినరోజు అయిన అక్టోబర్ 24నే ప్రపంచ పోలియో దినోత్సవంగా జరుపుకుంటారు. తరువాత డా. అల్బర్ట్ సాబిన్ మౌఖిక పోలియో వ్యాక్సిన్ ను అభివృద్ధి చేసి ప్రపంచ వ్యాప్తంగా వినియోగంలోకి తెచ్చారు. వీరి కృషి వల్ల కోట్లాది చిన్నారుల జీవితాలు మారిపోయాయి.

1988లో గ్లోబల్ పోలియో ఎరాడికేషన్ ఇనిషియేటివ్ స్థాపించ బడింది. ఇందులో ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్లూ), యునిసెఫ్, రోటరీ ఇంటర్నేషనల్, సెంటర్స్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అండ్ ప్రివెన్షన్ (జణజ) వంటి సంస్థలు భాగస్వాములయ్యాయి. ఆ సమయంలో ప్రపంచ వ్యాప్తంగా 125 దేశాలలో 3. 5 లక్షలకు పైగా కేసులు నమోదయ్యేవి. కానీ అంతర్జాతీయ స్థాయిలో టీకా కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన, వైద్య సదుపాయాల పెంపు వంటి చర్యలతో పోలియో కేసులు 99 శాతం కంటే ఎక్కువగా తగ్గాయి.

భారతదేశం వంటి విస్తృత జనాభా గల దేశంలో పోలియో నిర్మూలన ఒక మహత్తర విజయంగా నిలిచింది. 1995లో ప్రారంభమైన 'పల్స్ పోలియో ప్రోగ్రాం' దేశవ్యాప్తంగా అద్భుత ఫలితాలు ఇచ్చింది. "రెండు చుక్కలు జీవన రక్షణ" అనే నినాదం ప్రతి ఇంటికీ చేరింది. కోటికి పైగా ఆరోగ్య కార్యకర్తలు ప్రతి గ్రామం, ప్రతి బస్తీని చుట్టి పిల్లలకు మౌఖిక పోలియో వ్యాక్సిన్ అందించారు. 2011లో భారతదేశంలో చివరి పోలియో కేసు నమోదైంది. దీని అనంతరం 2014 మార్చి 27న డబ్లూ భారతదేశాన్ని పోలియో రహిత దేశంగా అధికారికంగా ప్రకటించింది.

అయితే ప్రపంచ వ్యాప్తంగా పోలియో పూర్తిగా నిర్మూలించబడిందని చెప్పడం త్వరిత నిర్ణయం అవుతుంది. ప్రస్తుతం పోలియో వైరస్ స్థానికంగా (జుఅఎవఎఅఎ) ఉన్న దేశాలు అఫ్ఘానిస్తాన్, పాకిస్తాన్ మాత్రమే. అయినప్పటికీ వైరస్ ఇంకా సజీవంగా ఉండటం వల్ల, టీకాలు సరిగ్గా అందని ప్రాంతాలకు వ్యాధి మళ్లీ వ్యాపించే ప్రమాదం ఉంది. అందుకే నిరంతర టీకా కార్యక్రమాలు, నిఘా వ్యవస్థలు, పరిశుభ్రత, ప్రజల్లో అవగాహన --- ఇవన్నీ కొనసాగించాల్సిన అత్యవసర చర్యలు.

పోలియో నిర్మూలనలో ప్రపంచం సాధించిన పురోగతి నిజంగా ఆశ్చర్యకరమైనది. 1988లో ప్రతి సంవత్సరం 3. 5 లక్షల కేసులు నమోదు అయితే, 2024 నాటికి ఈ సంఖ్య కొద్ది డజన్లకు మాత్రమే తగ్గిపోయింది. ఇది వైద్యశాస్త్ర విజయమే కాదు, మానవ సంకల్పానికి నిదర్శనం.

ప్రపంచ పోలియో దినోత్సవం మనకు ఒక స్ఫూర్తి సందేశం ఇస్తుంది. ప్రతి బిడ్డకు టీకా అందించేవరకు మన కర్తవ్యము ముగియదు. పోలియో రహిత ప్రపంచం అంటే కేవలం వైద్య విజయం కాదు --- అది మానవ సహకారం, సామాజిక బాధ్యత, సాంకేతికత, నిబద్ధతల సమ్మేళనం.

మానవ చరిత్రలో మహమ్మారులను జయించిన ఎన్నో ఘట్టాలు ఉన్నప్పటికీ, పోలియో నిర్మూలన యాత్ర మాత్రం అత్యంత ప్రేరణాత్మకం. ప్రపంచ దేశాల సమిష్టి కృషి, శాస్త్రవేత్తల ప్రతిభ, ఆరోగ్య కార్యకర్తల అంకితభావం, ప్రజల విశ్వాసం – ఇవన్నీ కలిపి ఒక గొప్ప అద్భుతం సృష్టించాయి.

–రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్, కాలమిస్ట్...9440595494

పుల్లెల శ్రీరామ చంద్రుని రచనలు
భారతీయ తత్త్వ శాస్త్రానికి మార్గదర్శక దీప స్తంభాలు

భారతీయ తత్వశాస్త్రం, వేదాంత సిద్ధాంతం, సంస్కృత సాహిత్య పరిష్కారానికి తన జీవితాన్నే అంకితం చేసుకున్న మహా మనిషి పుల్లెల శ్రీరామ చంద్రుడు (అక్టోబరు 24, 1927 – జూన్ 24, 2015). 20వ శతాబ్దపు భారతీయ పండిత లోకంలో ఆయన ఒక వెలుగొందిన నక్షత్రంగా నిలిచారు. సంస్కృత భాష పట్ల అపారమైన ప్రేమ, వేదాల మీద లోతైన అవగాహన, తత్త్వ గ్రంథాలపై నిబద్ధత, విశ్లేషణ సామర్థ్యం ఆయన్ను ఋషి సమానంగా చేసి మానవ సంస్కృతిలో అమర చరిత్రగా నిలిపాయి. ఆయన జీవితం ఒక నిరంతర విజ్ఞానాధ్యయన ప్రయాణం. జీవన ధ్యేయంగా సంస్కృతం, తత్త్వ చింతనను స్వీకరించి, అన్వేషణను, అధ్యయనాన్ని, బోధనను త్రిబంధంగా మలిచిన వారిలో పుల్లెల ప్రథమ శ్రేణిలో నిలిచారు. పాండిత్యంలో, వ్యాస రచనలో, ఉపనిషత్ వ్యాఖ్యానంలో, వేదాంత విశ్లేషణలో ఆయనకు సమకాలీనుల్లో సాటి లేరు. ఆయన పదునైన తత్త్వ దృష్టి, సారగ్రాహిత్యం, భాషా పటిమ ఆయన రచనల్లో ప్రతిఫలించి, భక్తజన హృదయాల్లో చిరస్థాయిగా నిలిచాయి.



1927 అక్టోబరు 24న తూర్పుగోదావరి జిల్లా ఐనవోలు మండలం ఇందుపల్లి గ్రామంలో పుల్లెల సత్యనారాయణ శాస్త్రి, సత్యవతి దంపతులకు జన్మించిన శ్రీరామ చంద్రుడు చిన్ననాటి నుంచే పాండిత్య వాతావరణంలో ఎదిగారు. తండ్రి వద్దే పంచ కావ్యాలు, నైషధం, అనర్ఘరాఘవం వంటి ప్రాచీన కావ్యాలను, సిద్ధాంత కౌముదిని అధ్యయనం చేశారు. ఆయన విద్యారంభం నరేంద్రపురం లోని సంస్కృత పాఠశాలలో మొదలై మైలాపూర్ సంస్కృత కళాశాలలో వేదాంత శిరోమణి విద్యతో పరిపుష్టి చెందింది. ఆంగ్ల భాషను వి. వెంకటాచలం అనే సహపాఠి వద్ద నేర్చుకొని, హిందీలో విశారదగా ఉత్తీర్ణులై మలికిపురం హైస్కూలులో హిందీ పండితుడిగా ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించారు.

విద్య పట్ల ఉన్న అసాధారణ అభిరుచి ఆయనను అనేక విశ్వ విద్యాలయాల దాకా తీసుకెళ్లింది. బెనారస్ హిందూ యూనివర్సిటీలో అలంకార శాస్త్రంలో ఎం.ఎ., ఆంగ్లంలో ఎం.ఎ., హిందీలో ఎం.ఎ. పూర్తి చేశారు. 1966లో ఉస్మానియా విశ్వ విద్యాలయం నుంచి పీహెచ్.డి పొందారు. "జశీశ్రీతీఅఎబ్అశీఅం శీట్ఝాఅఎఖ్ఘుతీఖ్ఘయి జీఘ్ఘ్రుఅఆఫ్ఘ్రఖ్ శీఝాఅంఎతీఖ్ఘూశీవీఅఎం" అనే అంశంపై చేసిన పరిశోధన ఆయన్ను తత్త్వ సాహిత్యంలో అధ్యయన శ్రేణి లోనూ, విశ్లేషణా దృష్టి లోనూ అగ్రగామిగా నిలిపింది.

ఉద్యోగ జీవితంలో మలికిపురం నుండి అమలాపురం, వరంగల్, హైదరాబాద్, తిరుపతి వరకు వివిధ కళాశాలల్లో సంస్కృత పండితునిగా, లెక్చరర్‌గా, ప్రొఫెసర్‌గా సేవలందించారు. ఉస్మానియా విశ్వ విద్యాలయం ఆర్ట్స్ కళాశాలలో సంస్కృత విభాగ అధిపతిగా, సంస్కృత అకాడెమీ డైరెక్టర్‌గా, సురభారతి సమితి కార్యదర్శిగా, ఉపాధ్యక్షునిగా పలు బాధ్యతలు నిర్వర్తించారు. ఆయన బోధనా శైలి లోతైన తత్త్వాన్ని సరళంగా వివరిస్తూ, శిష్యులకు ఆధ్యాత్మిక అధ్యయనంలో ఆరాటాన్ని కలిగించేదిగా ఉండేది.

ఆయన రచనలు భారతీయ తత్త్వ శాస్త్రానికి మార్గదర్శక దీప స్తంభాలు. ఉపనిషత్తులపై ఆయన చేసిన వ్యాఖ్యానాలు -- ఐతరేయ, కేన, కఠ, మాండూక్య, ఇశావాస్య, శ్వేతాశ్వతర, బృహదారణ్యక -- విశ్లేషణా దృష్టిలో, భాషా నైపుణ్యంలో, తత్త్వనిష్ఠలో అత్యున్నతంగా నిలిచాయి. వేదాంత ప్రసారం కోసం రాసిన శంకర విజయం, ఉపనిషత్తుల సారం, శ్రీరామకృష్ణ పరమహంస చరితం, భగవద్గీత భావ దీపిక, వేదాంత దర్శనం, భారతీయ తత్త్వశాస్త్ర పరిచయం వంటి గ్రంథాలు ఆధ్యాత్మిక విభూతుల దృష్టికీ, సాధారణ పాఠకుల ప్రశ్నలకూ సమాధానాలుగా నిలిచాయి. బ్రహ్మసూత్ర శంకర భాష్యానికి తెలుగులో వ్యాఖ్యానం, భరతముని నాట్య శాస్త్రానికి తెలుగు వ్యాఖ్యానం, మహాభారత. సార సంగ్రహం" తో పాటు, శ్రీ వాల్మీకి రామాయణము (అనువాదం – 10 సంపుటాలు), అలంకార శాస్త్రంలో 16 గ్రంథాలకు తెలుగులో వ్యాఖ్యానం వ్రాసిన ఏకైక పండితులు పుల్లెల. తమ పదునాలుగవ యేట నుండి రచనలు చేయడం ప్రారంభించారు. తెలుగు, సంస్కృత, ఆంగ్ల భాషలలో 200లకు పైగా పుస్తకాలను వెలువరించారు.

ఆయన భాషాశైలి శాస్త్రీయంగా ఉండి కూడా అర్థవంతంగా ఉంటుంది. సంస్కృతం, తెలుగు, ఆంగ్లం భాషల్లో సమానమైన పట్టు కలిగిన పుల్లెల శ్రీరామ చంద్రుడు మల్టీ లింగ్వల్ స్కాలర్‌గా అంతర్జాతీయంగా గుర్తింపు పొందారు. భాషల మధ్య మాధుర్యాన్ని, తత్త్వాల మధ్య అన్వయాన్ని, భావాల మధ్య సంస్కారాన్ని నిర్మించిన తత్త్వవేత్త ఆయన.

ఆయనకు భారత ప్రభుత్వం 2011లో పద్మశ్రీ పురస్కారం ప్రకటించింది. కేంద్ర సాహిత్య అకాడెమీ నుండి ఉత్తమ అనువాద పురస్కారం (1996), ఉత్తమ సాహితీ విమర్శ పురస్కారం (2002) లభించాయి. బిర్లా ఫౌండేషన్ వాచస్పతి పురస్కారం (2004), మహామహోపాధ్యాయ బిరుదు, తెలుగు విశ్వ విద్యాలయం గౌరవ డాక్టరేట్ (2011), కేంద్ర రాష్ట్రీయ సంస్కృత సంస్థాన్ గౌరవ డి.లిట్ (2013), సి.పి. బ్రౌన్ అకాడమీ తెలుగు భాషా పురస్కారం (2011) తదితర ఎన్నో అవార్డులతో ఆయన్ను సత్కరించారు. రాష్ట్రపతి పురస్కారం, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాల విశిష్ట సత్కారాలు ఆయన సేవలకు గౌరవ సూచకాలు.

విద్యార్థులపై ఆయనకున్న మక్కువ, ఉపాధ్యాయ ధర్మంపై ఆయనకున్న నిబద్ధత ఆయనను గౌరవప్రదమైన గురువుగా మార్చాయి. పరిశోధన పరంగా విద్యార్థులకు సహకరించడంలో ఆయన చిరస్థాయిగా గుర్తింపు పొందారు. జ్ఞానాన్ని వితరణగా పరిగణించి, అధ్యయనాన్ని సాధనగా స్వీకరించి, తన శిష్య బృందానికి దారి దీపంగా నిలిచారు. శిష్యులు ఆయనకు కనకాభిషేకం చేసి, తన తత్త్వ ప్రయాణానికి అక్షర సాక్ష్యం ఇచ్చారు.

ఆయన చివరి రోజుల్లో అనారోగ్యంతో బాధ పడుతూ, 2015 జూన్ 24న హైదరాబాద్ బంజారా. హిల్స్‌లోని స్టార్ హాస్పిటల్‌లో తుదిశ్వాస విడిచారు. భారతీయ తత్త్వ విజ్ఞానానికి జీవ రూపం ఇచ్చిన పుల్లెల శ్రీరామ చంద్రుడు, తన జీవితాన్ని ధర్మ సిద్ధాంతానికి, వేదాంత ప్రచారానికి అంకితం చేశారు. ఆయన రచనలు, బోధనలు, జీవన ఆదర్శం భావితరాలకు బోధనా చరిత్రగా నిలిచిపోతాయి.

పుల్లెల శ్రీరామ చంద్రుడి జీవితకథ, భారతీయ ఆధ్యాత్మిక విజ్ఞాన సముపార్జనకు వెలకట్టలేని సంపద. భావితరాల్ని ప్రభావితం చేసే ఆయన సాహిత్య ప్రస్థానం, తపస్సుతో కూడిన పాండిత్యం, నిరంతర అధ్యయన సంకల్పం భారతీయ సంస్కృతిని, తత్త్వ దృష్టిని పదిలంగా నిలిపే శాశ్వత దీపం. అలాంటి మహానుభావుని జయంతి (అక్టోబర్ 24) రోజున మనం ఆయనకు జ్ఞాపకార్థాంజలి ఘటించాల్సిందే.

-రామ కిష్టయ్యసంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494

నిజాంసాగర్‌లో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుల నియామకం



• బంజపల్లి అధ్యక్షుడిగా గాండ్ల రమేష్..
సుల్తాన్ నగర్ అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషా

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23 (సింగిడి):కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని బంజపల్లి, సుల్తాన్ నగర్ గ్రామాలకు నూతన గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులను నియమించారు. గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా ఈ నియామకాలు చేపట్టారు. కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు ఏలే మల్లికార్జున్ ఆధ్వర్యంలో, నిజాంసాగర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రజా పందిరి నేతృత్వంలో ఈ నియామకాలు చేపట్టారు. ఇందులో భాగంగా బంజపల్లి గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా గాండ్ల రమేష్‌ను, సుల్తాన్ నగర్ గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా షేక్ చాంద్ పాషాను నియమించారు. నూతనంగా నియమితులైన అధ్యక్షులు గ్రామాల్లో పార్టీ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు, ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు కార్యకర్తలను కలుపుకొని ముందుకు సాగాల్సి ఉంటుంది. గ్రామస్థాయిలో పార్టీకి మరింత బలమైన పునాది కల్పించేందుకు కృషి చేయాలని పార్టీ నాయకత్వం ఆకాంక్షిస్తోంది. ఈ నియామకాలతో ఆయా గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకలాపాలు మరింత చురుగ్గా సాగుతాయని పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.

అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్ల పథకం

• కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 23 (సింగిడి): రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామపంచాయతీలో శుక్రవారం జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఇందిరమ్మ ఇళ్ల పథకం రెండో విడతలో భాగంగా కొత్తగా ఇళ్లు మంజూరైన అటికెల భూమయ్య, గణేష్‌లకు మంజూరు పత్రాలను అందజేశారు. అనంతరం లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులకు భూమిపూజ నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం పేదలకు సొంతింటి కల్పనే లక్ష్యంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. అర్హులైన లబ్ధిదారులు మంజూరైన ఇళ్లను నిబంధనల ప్రకారం నిర్మించుకోవాలని సూచించారు. ఇళ్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటించాలని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధిదారులు తమ సొంతింటి కలను సాకారం చేసుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా ప్రయోజనం చేకూరేలా సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ దామోదర్ రెడ్డి గారు, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, తహశీల్దార్ ఉమలత, ఏఈ సురేష్, విష్ణువర్ధన్, ఏఈ ట్రాన్స్కో సుధాకర్, ఏపీవో ధర్మారెడ్డి సర్పంచ్ కిషన్ యాదవ్ , ఉప సర్పంచ్ మధుకర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి పాల్గొన్నారు.

విధులకు ఆటంకం కలిగిస్తే చర్యలు తప్పవు



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 23, (సింగిడి): సిద్దిపేట జిల్లా తొగుట మండలం గుడికందుల లో జరిగిన ఘర్షణలో 12 మందిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు మిరుదొడ్డి ఎస్ఐ. అందే. సతీష్ తెలిపారు. ఎస్ఐ. వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 20న రాత్రి వేళ గ్రామానికి చెందిన గోనేపల్లి నర్సింలు గౌడ్ కుటుంబ సభ్యులకు అదే గ్రామానికి చెందిన సుకూరీ విజయ్ కుమార్ కు మధ్య గొడవ జరిగిందనీ ఈ గొడవలో నర్సింలు గౌడ్ కుమారులు యాదగిరి గౌడ్, అనిల్ గౌడ్, ఇద్దరు కలిసి విజయ్ కుమార్ తలపై కొట్టడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. శాంతి పద్ధతులకు విఘాతం కలగకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసుల విధులకు అటంకం కలిగించిన పలువురి పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని ఎస్ఐ. సతీష్ తెలిపారు.. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరిగిన లేక సృష్టించిన పోలీసు వారికి సమాచారం అందించాలని ఎవరు కూడా అధికారాన్ని తమ చేతుల్లోకి తీసుకోకూడదని తీసుకుంటే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మెకు
నాయకుల సంఘీభావం

11వ రోజుకు చేరిన నిరవధిక సమ్మె..
న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్



వనపర్తి ప్రతినిధి, అక్టోబర్ 23 (సింగిడి): వనపర్తి జిల్లాలో నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె 11వ రోజుకు చేరుకుంది. శుక్రవారం ఈ సమ్మెకు సిపిఎం జిల్లా నాయకులు జబ్బర్, సిఐటియు వనపర్తి జిల్లా వైస్ ప్రెసిడెంట్ నిక్సన్, సామాజిక కార్యకర్త గంధం నాగరాజు లు పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు నేషనల్ హెల్త్ మిషన్ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడం, ఉద్యోగ భద్రత కల్పించడం, సమాన పనికి సమాన వేతనం అమలు చేయడం, వేతనాలు పెంచడం, 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు మంజూరు చేయడం వంటి డిమాండ్లను పరిష్కరించాలని పేర్కొన్నారు. దీర్ఘకాలంగా వైద్య ఆరోగ్య శాఖలో సేవలందిస్తున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా వారి న్యాయమైన హక్కులను కల్పించాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని నేషనల్ హెల్త్ మిషన్ జేఏసీ నాయకులు స్పష్టం చేశారు. సమ్మెకు మద్దతు తెలిపిన నాయకులకు ఎన్ హెచ్ ఎం జేఏసీ జిల్లా నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.



ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లలో ప్రాధాన్యత

మంత్రి పొన్నం ప్రభాకర్



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 23, (సింగిడి): గౌరవెల్లి–గండిపల్లి ప్రాజెక్టు లో ఇల్లు కోల్పోయిన వారు, రహదారి విస్తరణలో ఇళ్లు కోల్పోయిన అర్హులైన నిర్వాసితులకు, ఇండస్ట్రియల్ పార్క్‌కి భూములు ఇచ్చి ఇల్లు అర్హత ఉన్న వారికి ఇందిరమ్మ ఇళ్లు కల్పించాలని కోరుతూ, అర్హులందరికీ న్యాయం చేయడమే లక్ష్యం అని రవాణా శాఖ, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో పూర్తిగా ఇళ్లు లేని నిరుపేదలకు, గుడిసెల్లో నివసిస్తున్న వారికి ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల కోసం అర్హుల నుంచి డిమాండ్ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో, అత్యంత దయనీయ పరిస్థితుల్లో నివసిస్తున్న వారికి ముందుగా న్యాయం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రాధాన్యతా క్రమంలో ఇళ్లను కేటాయిస్తోందని పేర్కొన్నారు. అదేవిధంగా గౌరవెల్లి – గండిపల్లి ప్రాజెక్టు నిర్మాణం కారణంగా ఇళ్లు కోల్పోయి, ఇప్పటివరకు ఎలాంటి ఇల్లు పొందని నిర్వాసితుల్లో భూమి ఉండి, ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి వెల్లడించారు. కొత్తపల్లి నుంచి హుస్నాబాద్ వరకు నిర్మిస్తున్న నాలుగు వరుసల రహదారి విస్తరణలో భాగంగా చిగురుమామిడి, సుందరగిరి తదితర ప్రాంతాల్లో ఇళ్లు కోల్పోయిన అర్హులైన కుటుంబాలకు కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అలాగే హుస్నాబాద్ పట్టణంలోని మల్లెచెట్టు చౌరస్తా నుంచి జనగామ మార్గంలో అక్కన్నపేట మీదుగా రహదారి విస్తరణ తదితర కారణాలతో ఇళ్లు కోల్పోయిన అర్హులైన వారికి సైతం ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. హుస్నాబాద్ చౌటపల్లి వద్ద ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన వారికి అర్హత ఉండి ఇల్లు లేని వారికి కూడా ఇందిరమ్మ ఇళ్లు కేటాయించేల చర్యలు తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఇళ్లు లేని నిరుపేదలకు, గుడిసెల్లో జీవనం సాగిస్తున్న కుటుంబాలకు, వివిధ అభివృద్ధి ప్రాజెక్టులు, రహదారి విస్తరణ కారణంగా నివాసాలను కోల్పోయిన అర్హులైన నిర్వాసితులకు న్యాయం చేయాలన్నదే తమ లక్ష్యమని మంత్రి పేర్కొన్నారు. అర్హుల సంఖ్య ఎక్కువగా ఉన్నప్పటికీ, అత్యంత అవసరంలో ఉన్న కుటుంబాలకు మొదటి ప్రాధాన్యతనిస్తూ, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం జరిగేలా కృషి చేస్తామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

విహాన్ పుట్టినరోజు వేడుకల్లో సామాజిక బాధ్యత



మంచిర్యాల, అక్టోబర్ 23 (సింగిడి): పుట్టినరోజు అంటే కేక్ కట్ చేయడం.. బంధుమిత్రులతో ఆనందంగా గడపడం.. కానీ ఆ వేడుకలతో మరికొందరి ముఖాల్లో చిరునవ్వులు పూయిస్తే ఆ ఆనందం మరింత ప్రత్యేకం. తమ చిన్నారి పుట్టినరోజును పేద విద్యార్థుల మధ్య నిర్వహిస్తూ.. వారికి చదువుకు అవసరమైన సామగ్రిని అందించి ఓ కుటుంబం సేవాభావాన్ని చాటుకుంది. శ్రీరాంపూర్ ఏరియాలోని ఎస్ఆర్పీఓసీలో పనిచేస్తున్న ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకుడు, సమాజ సేవకుడు యుగంధర్ సాయి తన రెండో కుమారుడు విహాన్ పుట్టినరోజు వేడుకలను ఏసీసీలోని ప్రాథమిక పాఠశాల విద్యార్థుల మధ్య నిర్వహించారు. విహాన్ పుట్టినరోజు సందర్భంగా పాఠశాల విద్యార్థులకు విద్యా పలకలు, పుస్తకాలు, పెన్నులు, కంపాస్ బాక్సులను యుగంధర్ సాయి పంపిణీ చేశారు. సాధారణంగా పుట్టినరోజు వేడుకలు కుటుంబ సభ్యులు, స్నేహితుల మధ్య నిర్వహించుకుంటారు. అందుకు భిన్నంగా.. సమాజానికి ఉపయోగపడేలా వేడుకలను నిర్వహించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. చదువుకునే చిన్నారులకు అవసరమైన వస్తువులను అందించడం ద్వారా వారిలో విద్య పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు, చదువు ప్రాముఖ్యతను తెలియజేయాలనే ఉద్దేశంతో ముందడుగు వేశారు. విద్యార్థుల చేతుల్లో పుస్తకాలు.. వారి ముఖాల్లో చిరునవ్వులు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్ననాటి నుంచే పుస్తకాలపై ఆసక్తి, విద్య పట్ల అభిరుచి, సమాజం పట్ల బాధ్యతను పెంపొందించడం ఎంతో అవసరమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను అభ్యసిస్తూ ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు.

వేడుకల్లో సేవాభావం.. విద్యార్థుల్లో స్ఫూర్తి...

పుట్టినరోజు అనేది కేవలం వ్యక్తిగత ఆనందానికి పరిమితం కాకుండా.. ఇతరుల జీవితాల్లో సంతోషాన్ని పంచే అవకాశంగా మారాలని ఈ కార్యక్రమం చాటిచెప్పింది. విద్యార్థులకు అవసరమైన సామగ్రిని అందించడం చిన్న సహాయమే అయినా.. వారి చదువుకు ప్రోత్సాహాన్ని అందించే మంచి ప్రయత్నంగా నిలిచింది. ఇలాంటి కార్యక్రమాలు సమాజంలో సేవాభావాన్ని పెంపొందించడంతో పాటు, విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని నింపుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. విహాన్ తల్లిదండ్రులు యుగంధర్ సాయి, రమ్యకృష్ణల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి పాఠశాల ఎండీ ఎం. సురేశ్, ప్రధానోపాధ్యాయురాలు సంగీత సహకారం అందించారు. చిన్నారి పుట్టినరోజు వేడుకలు విద్య పట్ల ప్రేమను, సామాజిక బాధ్యతను చాటుతూ ఆదర్శంగా నిలిచాయి.

మల్లన్నసాగర్‌ను నింపి రైతులకు సాగునీరు అందించాలి..!

ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



సిద్దిపేట ప్రతినిధి, అక్టోబర్ 23, (సింగిడి): ప్రాజెక్టులు అందుబాటులో ఉన్నప్పటికీ రైతులకు సాగునీరు అందకపోవడం బాధాకరమని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మల్లన్నసాగర్‌ను నింపి, కూడవెల్లి వాగులో నీటి ప్రవాహాన్ని పునరుద్ధరించి రైతుల పంటలను కాపాడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దుబ్బాక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లలిత కుమారి ఆధ్వర్యంలో, ముఖ్య అధికారిగా శ్రీనివాసరావు అధ్యక్షతన నిర్వహించిన మండల స్థాయి అధికారుల సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై వివిధ శాఖల పనితీరును సమీక్షించారు. మండలంలోని పంటల వివరాలపై వ్యవసాయ శాఖ అధికారి ప్రవీణ్‌ను ప్రశ్నించగా, సరైన సమాచారం ఇవ్వకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. ఏఈఓలు సమావేశానికి హాజరుకాకపోవడంపై కూడా ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు తమ శాఖలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ రైతుల సమస్యలను గుర్తించి పరిష్కరించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో నీటి వనరులను పొదుపుగా వినియోగించాలని, మిషన్ భగీరథ తాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. గ్రామ కార్యదర్శులు నీటి సరఫరాను పర్యవేక్షిస్తూ లీకేజీలను అరికట్టాలని, ప్రజలకు తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచించారు. నీటి సంరక్షణ, తాగునీటి వృథా నివారణపై సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. రైతులకు సాగునీరు అందించడంతో పాటు ప్రజలకు తాగునీటి సమస్యలు తలెత్తకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్‌రెడ్డి స్పష్టం చేశారు. ఈ సమావేశంలో వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు



జమ్మికుంట, అక్టోబర్ 22 (సింగిడి): కరీంనగర్ జిల్లా బీజేపీ ఉపాధ్యక్షుడిగా ఎర్రబెల్లి సంపత్ రావు మూడోసారి నియమితులయ్యారు. జమ్మికుంట మండలం గండ్రపల్లి గ్రామానికి చెందిన ఆయన బీజేపీఎం మండల అధ్యక్షుడిగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి, పార్టీ వివిధ హోదాల్లో పనిచేస్తూ జిల్లా స్థాయి బాధ్యతలకు చేరుకున్నారు. సంపత్ రావు తొలుత బీజేపీఎం జమ్మికుంట మండల అధ్యక్షుడిగా, అనంతరం బీజేపీ జమ్మికుంట మండల అధ్యక్షుడిగా మూడుసార్లు బాధ్యతలు నిర్వహించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ బీజేపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా, కరీంనగర్ జిల్లా బీజేపీ కార్యదర్శిగా పనిచేశారు. అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టి, తాజాగా మరోసారి అదే పదవికి నియమితులయ్యారు.

నాయకత్వానికి కృతజ్ఞతలు

తనపై నమ్మకంతో మరోసారి జిల్లా ఉపాధ్యక్షుడిగా అవకాశం కల్పించిన కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్, ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం, మాజీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డికి సంపత్ రావు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, కార్యకర్తలకు అందుబాటులో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

సంపత్ రావుకు బీజేపీ శ్రేణుల సన్మానం

జిల్లా ఉపాధ్యక్షుడిగా మూడోసారి నియామకం కావడంతో జమ్మికుంటకు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు సంపత్ రావును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జమ్మికుంట పట్టణ మాజీ అధ్యక్షుడు జీడీ మల్లేష్, ఇల్లంతకుంట మండల మాజీ అధ్యక్షుడు సింగిరెడ్డి తిరుపతిరెడ్డి, కోరె రవీందర్, కొమ్ము అశోక్, మేక సుధాకర్ రెడ్డి, పల్లపు రవి, గుర్రం పరుశురాం, గట్టు సాయిరాం, మోత స్వామి, ఇటుకాల స్వరూప, ఎదలాపురం అశోక్, మోడెం రాజు, లోకిని రాజేష్, తూర్పాటి శంకర్, కడెం సతీష్, ఉడుగుల మహేందర్, పోడేటి అనిల్, ఎగ్గటి హరీష్, చంద్ర మౌళి, బొజ్జ శరత్, కనుమల్ల లక్ష్మి, లల్లు, పసునూటి శివ, లకిడే రాజు, గడ్డం శ్రీ వర్మ, కొడం శ్రావణ్, పల్లబోయిన పవన్ కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

అనాథ వృద్ధులకు అండగా బాల వికాస

• వృద్ధుల సంక్షేమానికి పోలీసుల భరోసా..
• బాల వికాస సేవలను
అభినందించిన ఏసీపీ మాధవి



జమ్మికుంట, అక్టోబర్ 23 (సింగిడి): కుటుంబ సభ్యుల ఆదరణకు నోచుకోక నిరాదరణకు గురవుతున్న అనాథ వృద్ధులను చేరదీసి, వారికి నిత్యావసర వస్తువులు, దుస్తులు, దుప్పట్లు అందిస్తున్న బాలవికాస స్వచ్ఛంద సేవా సంస్థ సేవలు అభినందనీయమని హుజూరాబాద్ ఏసీపీ మాధవి అన్నారు. వృద్ధుల సంక్షేమానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జమ్మికుంటలోని బాలవికాస కార్యాలయ ఆవరణలో శుక్రవారం నిర్వహించిన అనాథ వృద్ధుల సంక్షేమ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే వారిపై ఇకపై కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వృద్ధులు ఆరోగ్యంపై శ్రద్ధ చూపుతూ, సమయానికి ఆహారం తీసుకోవాలని, చిన్నపాటి వ్యాయామాలు చేయాలని సూచించారు. వచ్చే ఏడాది కూడా అనాథ వృద్ధులకు తనవంతుగా దుస్తులు, దుప్పట్లు అందజేస్తానని హామీ ఇచ్చారు.

వృద్ధులకు పోలీసుల అండ

జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ, వృద్ధులకు పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. గత ఏడాది బాలవికాస నిర్వహించిన కార్యక్రమం తనకు స్ఫూర్తినివ్వడంతో ఈసారి వృద్ధులకు దుప్పట్లు, టవళ్లు అందజేసినట్లు తెలిపారు. 15వ వార్డు కౌన్సిలర్ పాతకాల మౌనిక మాట్లాడుతూ, వృద్ధులకు తనవంతు సహకారం అందిస్తానని పేర్కొన్నారు.

ఏడు రాష్ట్రాల్లో బాలవికాస సేవలు

బాలవికాస ఉమెన్ ప్రోగ్రాం ప్రాజెక్టు కోఆర్డినేటర్ గోపు జ్యోతి మాట్లాడుతూ, తమ సంస్థ ఏడు రాష్ట్రాల్లోని 3,500 గ్రామాల్లో వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందని, 250 మంది సిబ్బంది సేవలందిస్తున్నారని వివరించారు. ఈ సందర్భంగా కృష్ణ కాలనీకి చెందిన మైస స్వప్న తన దివంగత భర్త జ్ఞాపకార్థం, ఇల్లంతకుంటకు చెందిన మోటపోతుల ఉజ్వల్ తన తండ్రి జ్ఞాపకార్థం ఒక్కొక్కరు రూ.5 వేల చొప్పున విరాళాలు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై రవి, బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన, కోఆర్డినేటర్లు కే. సుమలత, ఏ. స్వాతి, ఆసియా, 40 మంది అనాథ వృద్ధులు, ఏడుగురు దివ్యాంగులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణ పనుల పరిశీలన

• నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ
పనులు వేగంగా పూర్తి చేయాలి
• కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు



కరీంనగర్, అక్టోబర్23(సింగిడి): నగరపాలక సంస్థ పరిధిలోని 50వ డివిజన్ జ్యోతినగర్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను స్థానిక కార్పొరేటర్ బోయినపల్లి ప్రవీణ్‌రావు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో, గుత్తేదారులతో మాట్లాడి పనుల నాణ్యతను సమీక్షించారు. నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు, నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, స్థానికులకు రాకపోకల్లో ఇబ్బందులు కలగకుండా పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

శ్రీనివాస్ నగర్‌లో ప్రభుత్వ అల్పాహారం పథకం ప్రారంభం



మానకొండూర్, అక్టోబర్23(సింగిడి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకాన్ని శ్రీనివాస్ నగర్ గ్రామ సర్పంచ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్ ఘనంగా ప్రారంభించారు. పాఠశాల విద్యార్థులకు అల్పాహారాన్ని స్వయంగా వడ్డించి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థుల ఆరోగ్యం, పౌష్టికాహారాన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిత,ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, ఉపాధ్యాయ బృందం, గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

రోడ్లపై రైతులు ధాన్యం పోస్తే కఠినచర్యలు

ఎస్సై పుష్పరాజ్



కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సింగిడి): కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండల కేంద్ర ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు ఇటీవల కొంతమంది రహదారిపై వడ్లు, మక్కలు, ఇతర ధాన్యాన్ని ఆరబెడుతున్నట్లు మా దృష్టికి వచ్చింది. ఇది చట్టరీత్యా నేరం మరియు ప్రమాదకరం. అని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ అన్నారు ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ రోడ్డుపై ధాన్యం పోయడం వల్ల వాహనాలు అదుపుతప్పి తీవ్ర రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. దీనివల్ల ప్రాణ నష్టం జరిగితే దానికి పూర్తి బాధ్యులు ధాన్యం ఆరబెట్టిన వారే. కావున ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా. 1. ఇకపై ఎవరూ ప్రధాన రహదారిపై, గ్రామ రహదారులపై ధాన్యం ఆరబెట్టరాదు. 2. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై బిఏసీ సెక్షన్ 283 (రహదారిలో ప్రమాదం కలిగించడం) ప్రకారం కేసు నమోదు చేసి, జరిమానా మరియు చట్టపరమైన చర్యలు తీసుకోబడును. 3. దీనివల్ల జరిగే ఏ ప్రమాదానికైనా ధాన్యం యజమానే బాధ్యత వహించాల్సి ఉంటుందని సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు.

అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో 20 కి.మీ. సైకిల్ ర్యాలీ

ఆదివారం నిర్వహణ పోస్టర్, మార్గ పటాలను ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం



కరీంనగర్, అక్టోబర్ 23(సింగిడి): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 25న ఆదివారం కరీంనగర్‌లో 20 కిలోమీటర్ల సైకిల్ ర్యాలీ నిర్వహించనున్నట్లు పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ర్యాలీ పోస్టర్, మార్గ పటాలను ఆవిష్కరించారు. ఆదివారం ఉదయం పోలీస్ పరేడ్ మైదానంలో ప్రారంభమయ్యే ర్యాలీ బస్టాండ్, ప్రతిమ మల్టీప్లెక్స్, గీతాభవన్ చౌరస్తా, మంకమ్మతోటలోని పొన్నం కాంప్లెక్స్, కెమిస్ట్ భవన్ మీదుగా విద్యుత్ కార్యాలయం వరకు సాగుతుంది. అక్కడి నుంచి కోర్టు, మంచిర్యాల, గాంధీ, నాఖా, బోట్, కమాన్ చౌరస్తాల మీదుగా తిరిగి బస్టాండ్, ప్రతిమ మల్టీప్లెక్స్ మీదుగా పోలీస్ పరేడ్ మైదానానికి చేరుకుంటుందని వివరించారు. అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా ఈ నెల 31 వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు కమిషనర్ తెలిపారు. ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు.

పండుగ వేళ.. రాజకీయ ఆత్మీయ పలకరింపు



మంచిర్యాల, అక్టోబరు 23 (సింగిడి): పండుగలు ఆత్మీయతను పెంపొందిస్తాయి.. రాజకీయ నాయకుల మధ్య పరస్పర మర్యాదలు, స్నేహసంబంధాలను మరింత బలోపేతం చేస్తాయి. విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబును మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో శుక్రవారం జరిగిన ఈ భేటీలో మంత్రికి దసరా శుభాకాంక్షలు తెలిపారు. శాలువాలతో సన్మానించి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. విజయదశమి సందర్భంగా నిర్వహించిన ఈ మర్యాదపూర్వక భేటీ రాజకీయ వర్గాల్లో ప్రాధాన్యం సంతరించుకుంది. పండుగ వేళ నాయకుల మధ్య ఆత్మీయ పలకరింపులు, పరస్పర గౌరవం పార్టీ శ్రేణుల్లోనూ సానుకూల వాతావరణాన్ని కల్పిస్తాయి. రాష్ట్ర స్థాయిలో మంత్రిగా శ్రీధర్‌బాబు, నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేగా ప్రేమ్‌సాగర్‌రావు తమ బాధ్యతలను నిర్వహిస్తున్న నేపథ్యంలో ఈ కలయికకు ప్రత్యేకత ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా ఆర్టీఏ సభ్యుడు అంకతి శ్రీనివాస్, మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 31వ డివిజన్ కార్పొరేటర్ తాళ్ల సంపత్‌రెడ్డి, నాయకులు కోడూరి విజయ్, అంజి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నమ్మకమే పోలీసుల బాధ్యత

డీసీపీ భాస్కర్



మంచిర్యాల, అక్టోబరు 23 (సింగిడి): కష్టంలో ఉన్నప్పుడు పోలీస్ స్టేషన్ మెట్టెక్కే సామాన్యుడికి అక్కడి సిబ్బంది పలకరింపు ఎంతో ధైర్యాన్నిస్తుంది. తన సమస్యను ఓపికగా విని.. న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటే పోలీస్ వ్యవస్థపై నమ్మకం మరింత పెరుగుతుంది. ఫిర్యాదుదారులకు అలాంటి భరోసా కల్పించడంతో పాటు కేసుల దర్యాప్తులో జాప్యాన్ని నివారించడమే లక్ష్యంగా మంచిర్యాల డీసీపీ ఎ. భాస్కర్ పోలీస్ స్టేషన్ల పనితీరును పరిశీలిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం సాయంత్రం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం రిసెప్షన్ కేంద్రాన్ని సందర్శించి రికార్డులను పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. సమస్యతో వచ్చిన వ్యక్తి చెప్పేది ఓపికగా వినాలని.. అతడి ఆవేదనను అర్థం చేసుకుని చట్టపరిధిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన తర్వాత తమ సమస్యకు పరిష్కారం లభిస్తుందనే నమ్మకం ప్రజల్లో కల్పించాల్సిన బాధ్యత సిబ్బందిపై ఉందని పేర్కొన్నారు. స్టేషన్‌లో నమోదైన కేసులు, వాటి దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల వివరాలను సమీక్షించారు. ప్రతి కేసును ప్రాధాన్యంతో పరిశీలించి దర్యాప్తును వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కేసుల పరిష్కారంలో జాప్యం జరిగితే బాధితులు ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని.. అందువల్ల పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, వివిధ రిజిస్టర్లను పరిశీలించారు. విధుల నిర్వహణలో క్రమశిక్షణ, పారదర్శకత పాటించాలని తెలిపారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడిన డీసీపీ.. కేసుల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయడం, సంబంధిత రికార్డులను సక్రమంగా అప్‌లోడ్ చేయడం వంటి అంశాలపై ఆరా తీశారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీస్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీరాంపూర్ ఇన్‌స్పెక్టర్ అశోక్, ఎస్ఐ సంతోష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మాటల్లో కాదు.. చేతల్లో మానవత్వం చాటిన హరీష్ రెడ్డి

నీలి నందు కుటుంబానికి అండగా బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు

సంవత్సరికం సందర్భంగా 50 కిలోల బియ్యం, ఆర్థిక సహాయం అందజేత



గోదావరిఖని, అక్టోబర్ 23 (సింగిడి): తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో తన వంతు పాత్ర పోషించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నీలి నందు కుటుంబానికి పార్టీ రాష్ట్ర నాయకుడు వ్యాల్ల హరీష్ రెడ్డి అండగా నిలిచారు. ఉద్యమ సహచరుడి కుటుంబానికి కష్టసమయంలో తోడ్పాటు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారు. నీలి నందు సంవత్సరిక కార్యక్రమాన్ని పురస్కరించుకుని హరీష్ రెడ్డి తరఫున మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్, నీలి నందు సోదరుడు నీలి రాజేందర్‌కు 50 కిలోల బియ్యంతో పాటు ఆర్థిక సహాయాన్నిలిలి అందజేశారు. కుటుంబానికి అవసరమైన సమయంలో అండగా నిలవాలనే ఉద్దేశంతో ఈ సహాయాన్ని అందించినట్లు నాయకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సాగిన ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తల సేవలను స్మరించుకోవడమే కాకుండా, వారి కుటుంబాలకు అవసరమైన సమయంలో సహకారం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఉద్యమ సహచరుడి కుటుంబానికి అందించిన ఈ సాయం ఆప్యాయతకు, పరస్పర సహకారానికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్న కుటుంబాలకు తమ వంతు సహాయం అందించడం ద్వారా వారికి భరోసా కల్పించవచ్చని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో మానవీయ విలువలను మరింత బలోపేతం చేస్తాయని నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు గాండ్ల సంపత్, జోడు సదానందం, ఎండీ గుంశావళి, ఐలవేణి రాజేందర్‌తో పాటు బీఆర్ఎస్ నాయకులు పసుల బాపన్న, కడమండ శ్రీహరి, కొండ సురేష్, పొయ్యిల రవికుమార్, దిగు యాదగిరి, నిజాం, గణేష్ పాల్గొన్నారు.

ఫామ్ పాండ్ల నిర్మాణంతో భూగర్భజలాల పెంపు

జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23(సింగిడి): రామారెడ్డి మండలం గొల్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పర్యటించి, కందూరి భూలక్ష్మి రైతు పొలంలో నిర్మాణంలో ఉన్న వ్యవసాయ క్షేత్రపు నీటి కుంట (ఫామ్ పాండ్) పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రైతుతో మాట్లాడుతూ, వ్యవసాయ క్షేత్రాల్లో ఫామ్ పాండ్ల నిర్మాణం చేపట్టడం ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకోవచ్చని, తద్వారా భూగర్భ జలాల పెంపునకు దోహదపడటంతో పాటు పంటలకు అవసరమైన సమయంలో సాగునీరు అందించుకోవచ్చని తెలిపారు. ఫామ్ పాండ్లలో చేపల పెంపకం చేపట్టడం ద్వారా రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చని పేర్కొన్నారు. ప్రస్తుత ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో వర్షపాతం లోటు, భూగర్భ జలాల తగ్గుదల వంటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను బట్టి పంటల సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని, తక్కువ నీటితో సాగు చేయగల ఆరుతడి పంటలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి నీటి బొట్టును సమర్థవంతంగా వినియోగించుకుంటూ, నీటి సంరక్షణ చర్యలు చేపట్టాలని, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటలను ఎంపిక చేసుకోవాలని రైతులకు సూచించారు. ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించి, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయంలో తగిన మార్పులు చేసుకోవడం ద్వారా పంట నష్టాలను తగ్గించుకోవడంతో పాటు రైతులు మెరుగైన ఆదాయం పొందేందుకు అవకాశం ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దామోదర్ రెడ్డి, మండల ప్రత్యేక అధికారి శ్రీకాంత్, ఎంపీడీవో నాగేశ్వర్, తహశీల్దార్ ఉమలత, సురేష్, విష్ణువర్ధన్, సుధాకర్, ధర్మారెడ్డి సర్పంచ్ కిషన్ యాదవ్ , ఉప సర్పంచ్ మధుకర్ మరియు పంచాయతీ కార్యదర్శి పాపిరెడ్డి పాల్గొన్నారు.

భద్రతా ఆవిష్కరణల్లో ఎన్టీపీసీ తెలంగాణ అగ్రగామి!

అంతర్జాతీయ వేదికపై సత్తాచాటిన రామగుండం విద్యుత్ ప్రాజెక్టు

సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026'తో అరుదైన గుర్తింపు



గోదావరిఖని, అక్టోబర్ 23 (సింగిడి): పారిశ్రామిక భద్రతకు వినూత్న ఆవిష్కరణలను జోడిస్తూ, సురక్షిత విద్యుత్ ఉత్పత్తి దిశగా ముందుకు సాగుతున్న ఎన్టీపీసీ తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు మరో ప్రతిష్ఠాత్మక మైలురాయిని అధిగమించింది. భద్రతా నిర్వహణలో అనుసరిస్తున్న ఉత్తమ పద్ధతులు, ప్రమాదాల నివారణకు చేపడుతున్న చర్యలకు గుర్తింపుగా 'సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026 ను అందుకుంది. అంతర్జాతీయ స్థాయి వేదికపై ఈ పురస్కారం లభించడం ప్రాజెక్టు భద్రతా ప్రమాణాలకు లభించిన విశేష గుర్తింపుగా నిలిచింది.

అంతర్జాతీయ సదస్సులో పురస్కార ప్రదానం

న్యూఢిల్లీలోని లోధి రోడ్డులో ఉన్న ఇండియా హ్యాబిటాట్ సెంటర్‌లో అక్టోబర్ 23న నిర్వహించిన 23వ అంతర్జాతీయ భద్రతా సదస్సు--2026లో ఈ అవార్డును ప్రదానం చేశారు. ఐఈఐ--ఎస్‌యూఎఫ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఎన్టీపీసీ తెలంగాణ తరఫున ఏజీఎం (ఈఎండీ) రజనీష్ చంద్ర సన్యాల్, సీనియర్ మేనేజర్ (భద్రత) ఏ.వి.ఎన్. రెడ్డి పురస్కారాన్ని స్వీకరించారు. విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియలో ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, వాటిని నివారించే చర్యలు చేపట్టడం, ఆధునిక భద్రతా విధానాలను అమలు చేయడం వంటి అంశాలకు ఎన్టీపీసీ తెలంగాణ ప్రాధాన్యమిస్తోంది. ఉద్యోగులు, కార్మికులు, సిబ్బందికి సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడంతో పాటు, విధి నిర్వహణలో భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించేలా అవగాహన కల్పిస్తోంది. ఈ సమష్టిప్రయత్నాలకు అవార్డు రూపంలో గుర్తింపు లభించింది. పారిశ్రామిక రంగంలో భద్రత అనేది కేవలం నిబంధనలకే పరిమితం కాకుండా ప్రతి ఉద్యోగి బాధ్యతగా మారాలనే లక్ష్యంతో సంస్థ ముందుకు సాగుతోంది. అధికారులు, ఉద్యోగులు, సాంకేతిక నిపుణులు, కార్మికుల భాగస్వామ్యంతో భద్రతా ప్రమాణాలను నిరంతరం మెరుగుపరచేందుకు చర్యలు చేపడుతోంది. ప్రమాదరహిత పని వాతావరణం కోసం చేస్తున్న ఈ ప్రయత్నాలకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించడం ప్రాజెక్టు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపనుంది.

సురక్షిత విద్యుత్ ఉత్పత్తికి మరింత ప్రోత్సాహం

'భద్రతే ప్రథమం.. ఎల్లప్పుడూ, ప్రతిచోటా' అనే నినాదానికి అనుగుణంగా ఎన్టీపీసీ తెలంగాణ భద్రతా విధానాలను మరింత పటిష్ఠం చేసే దిశగా కృషి చేస్తోంది. సేఫ్టీ ఇన్నోవేషన్ అవార్డు--2026 సాధనతో సంస్థ ప్రతిష్ఠ మరింత పెరగడమే కాకుండా, పారిశ్రామిక భద్రతలో కొత్త ప్రమాణాలను నెలకొల్పేందుకు ప్రోత్సాహం లభించింది. సురక్షితమైన విద్యుత్ ఉత్పత్తి, ప్రమాదాల నియంత్రణ, ఉద్యోగుల సంక్షేమం అనే లక్ష్యాలతో ఎన్టీపీసీ తెలంగాణ సాగిస్తున్న ప్రయాణంలో ఈ పురస్కారం మరో కీలక విజయంగా నిలిచింది.

నాడు మాట ఇచ్చారు.. నేడు నిలబెట్టుకున్నారు

"స్వేచ్ఛ ఆడబిడ్డ" పథకం ప్రారంభం

ఇద్దరు చిన్నారులకు రూ.2, 016 చొప్పున అందజేత

సేవామార్గంలో తనుగుల ఉప సర్పంచ్ దంపతులు





జమ్మికుంట, అక్టోబర్ 23 (సింగిడి): కొంతమంది నేతల హామీలు నీటి మూటలుగా మారుతున్న ప్రస్తుత తరుణంలో.. అందుకు భిన్నంగా ఇచ్చిన హామీలను ఆచరణలో నిలబెట్టుకునే నాయకులు అరుదు అని చెప్పొచ్చు. ఆ కోవకు చెందిన వారే జమ్మికుంట మండల పరిధిలోని తనుగుల గ్రామ ఉప సర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వారు "స్వేచ్ఛ ఆడబిడ్డ" పేరిట ఆడబిడ్డ పుట్టిన కుటుంబానికి రూ. 2,016 ఇవ్వనున్నట్లు ప్రకటించారు. నాటి మాటను శుక్రవారం నిలబెట్టుకున్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు ఆడ బిడ్డలకు రూ. 2,016 చొప్పున అంబాల రజనీకాంత్ జన్మదినం సందర్భంగా అందజేశారు. ఆడపిల్ల జన్మను గౌరవిస్తూ, ఆడబిడ్డల పట్ల సమాజంలో గౌరవాన్ని పెంపొందిస్తూ, వారి భవిష్యత్తుకు భరోసా కల్పించే గొప్ప ఆశయంతో "స్వేచ్ఛ ఆడబిడ్డ **పథకాన్ని" ఉపసర్పంచ్ అంబాల స్వప్న రజనీకాంత్** ప్రారంభించడం పట్ల సర్పంచ్ జక్కె కిరణ్, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. "స్వేచ్ఛ ఆడబిడ్డ" వాల్ పోస్టర్ ను అందరూ కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉప సర్పంచ్ అంబాల రజనీకాంత్ మాట్లాడుతూ...ఆడపిల్ల అంటే భారం కాదు... ఒక కుటుంబానికి వరం, సమాజానికి గర్వకారణం అని, ప్రతి ఆడబిడ్డకు గౌరవం, ప్రేమ, సమాన అవకాశాలు అందాలనే ఆలోచనతో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్టు వెల్లడించారు. ఆడపిల్ల పుట్టుకను గౌరవించే ఆలోచన మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని, ఈ పథకం ఆడబిడ్డల జీవితాల్లో ఆనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని పేర్కొన్నారు. ఆడబిడ్డను గౌరవిద్దాం... ఆడబిడ్డను ఆదరిద్దాం... ఆడపిల్లల భవిష్యత్తుకు బంగారు బాటలు వేద్దాం అని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీ ఆఫీసుకు "గ్రామ పంచాయతీ కార్యాలయం" పేరిట బోర్డును సైతం ఉప సర్పంచ్ దంపతులు బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ కిరణ్ జక్కే, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అంబాలకు పింగిళి చిరు సత్కారం

తనుగుల గ్రామ వాసి, యువ కెరటం అంబాల రజనీకాంత్ జన్మదిన సందర్భంగా శుక్రవారం జమ్మికుంట పట్టణంలో స్పైసి కిచెన్ లో ఆయనను.. ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిళి రమేష్ శాలువా తో సత్కరించారు. రజనీకాంత్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. సేవా పథంలో ముందున్న రజనీకాంత్.. భవిష్యత్తులో నాయకుడిగా మరింతగా రాణించాలని, ఆయనకు పదవులు వరించి రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఎస్వీ నాయకులు రాపర్తి అఖిల్ గౌడ్ నాయకులు జవాజి చిరంజీవి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి అండగా ఇందిరమ్మ ఇల్లు



కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సింగిడి): పేద కుటుంబాలకు సొంతింటి కలను సాకారం చేయాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం నిరుపేదలకు అండగా నిలుస్తోంది. లింగంపేట్ మండలం బానాపూర్ గ్రామానికి చెందిన బొంగరం అశ్విని, భర్త స్వామి కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటి నిర్మాణం చేపట్టలేని పరిస్థితి ఏర్పడింది. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబం ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్‌ను ఆశ్రయించింది. వారి పరిస్థితిని అర్థం చేసుకున్న ఎమ్మెల్యే, గ్రామ సర్పంచ్ సహకారంతో ఇంటి నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద ప్రభుత్వం అందించే రూ. 5 లక్షల ఆర్థిక సహాయంతో ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు కాంట్రాక్టర్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో బానాపూర్ గ్రామంలో నాలుగు ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టగా, బొంగరం అశ్విని ఇంటికి సంబంధించి ఈరోజు బేస్‌మెంట్ పనులు పూర్తయ్యాయి. ఆర్థిక ఇబ్బందులతో సొంతింటి నిర్మాణం సాధ్యం కాక ఆందోళన చెందుతున్న తమకు ఎమ్మెల్యే మదన్ మోహన్ అండగా నిలవడం పట్ల లబ్ధిదారు అశ్విని సంతోషం వ్యక్తం చేశారు. తమ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడంతో పాటు, ఇంటి నిర్మాణానికి సహకారం అందిస్తున్న ఎమ్మెల్యేకు ఎల్లవేళలా రుణపడి ఉంటామని ఆమె కృతజ్ఞతలు తెలిపారు. పేదల సొంతింటి కల నెరవేరేలా ప్రభుత్వ పథకాలు సద్వినియోగం కావడంతో పాటు, ప్రజాప్రతినిధుల సహకారం అందితే ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఎంతో మేలు జరుగుతుందని ఈ ఘటన తెలియజేస్తోంది.

హిందీ అమలుకు కార్యాచరణ వేగవంతం.. సభ్య సంస్థలకు ఎన్టీపీసీ ఈడీ దిశానిర్దేశం!

హిందీ అమలులో అలసత్వానికి తావులేదు..

ప్రతి కార్యాలయం బాధ్యతగా పనిచేయాలి

హిందీ ఉత్తరాలకు హిందీలోనే బదులివ్వాలి..

త్రైమాసిక నివేదికలు సకాలంలో సమర్పించాలి

రాజభాషా అమలులో ప్రతిభ చాటిన రామగుండం కేంద్ర విద్యాలయానికి ప్రశంసా పురస్కారం



గోదావరిఖని, అక్టోబర్ 23 (సింగిడి): ప్రభుత్వ కార్యాలయాల్లో రాజభాషా హిందీ వినియోగాన్ని విస్తృతం చేయడంతోపాటు, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలో సాధించేందుకు అన్ని ప్రభుత్వ విభాగాలు, ప్రభుత్వ రంగ సంస్థలు సమన్వయంతో ముందుకు సాగాలని ఎన్టీపీసీ రామగుండం కార్యనిర్వాహక సంచాలకులు ఫైజ్ తయ్యబ్ స్పష్టం చేశారు. రాజభాషా నిబంధనల అమలు కేవలం అధికారిక ప్రక్రియకే పరిమితం కాకుండా, రోజువారీ పరిపాలనా వ్యవహారాల్లో హిందీ వినియోగం పెరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్టీపీసీ రామగుండం సూపర్ థర్మల్ పవర్ స్టేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన 2026 సంవత్సరపు నగర రాజభాషా అమలు కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్టీపీసీ పరిపాలనా భవనం మొదటి అంతస్తులోని సమావేశ మందిరంలో జరిగిన ఈ సమావేశానికి వివిధ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థలు, బ్యాంకుల ప్రతినిధులు హాజరై రాజభాషా అమలు పురోగతిపై చర్చించారు. కార్యాలయాల్లో హిందీ భాష వినియోగాన్ని పెంపొందించేందుకు సభ్య సంస్థలు చొరవ చూపాలని సమావేశంలో సూచించారు. హిందీలో అందిన ఉత్తరాలకు హిందీలోనే సమాధానాలు పంపాలని, రాజభాషా అమలుకు సంబంధించిన త్రైమాసిక నివేదికలను నిర్దేశిత విధానంలో ఆన్‌లైన్ ద్వారా సకాలంలో సమర్పించాలని స్పష్టం చేశారు. నివేదికల సమర్పణలో నిర్లక్ష్యం వహించకుండా, నిబంధనలను కచ్చితంగా పాటించాలని అధికారులకు మార్గనిర్దేశం చేశారు.'గ' ప్రాంతానికి నిర్దేశించిన 60 శాతం హిందీ వినియోగ లక్ష్యాన్ని చేరుకునేందుకు అన్ని సభ్య కార్యాలయాలు సమష్టిగా కృషి చేయాలని ఎన్టీపీసీ లిమిటెడ్ కేంద్ర కార్యాలయ రాజభాషా విభాగాధిపతి అతర్ సింగ్ గౌతమ్ సూచించారు. ఆయా కార్యాలయాల్లో హిందీ అమలు తీరును సమీక్షిస్తూ, లక్ష్యాల సాధనకు అవసరమైన చర్యలను వివరించారు. నగర రాజభాషా అమలు కమిటీ సమావేశాలు వివిధ కార్యాలయాల్లో హిందీ వినియోగాన్ని అంచనా వేయడానికి, అమలు పురోగతిని సమీక్షించడానికి దోహదపడతాయని ఎన్టీపీసీ మానవ వనరుల విభాగాధిపతి సాగర్ రంజన్ సాహు పేర్కొన్నారు. రాజభాషా శాఖ నిబంధనల ప్రకారం సంవత్సరానికి రెండుసార్లు సమావేశాలు నిర్వహించాల్సి ఉంటుందని వివరించారు. భవిష్యత్తులో జరిగే సమావేశాలకు సభ్య కార్యాలయాల అధిపతులు హాజరయ్యేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో కేంద్ర విద్యాలయం, ఆదాయపు పన్ను శాఖ, భారతీయ స్టేట్ బ్యాంక్, సీఐఎస్ఎఫ్, హెచ్‌పీసీఎల్, ఐఓసీఎల్, భారతీయ జీవిత బీమా సంస్థ, యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్, కెనరా బ్యాంకు తదితర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీపీసీ రామగుండం కార్యనిర్వాహక సంచాలకులు ఫైజ్ తయ్యబ్‌ను సభ్య కార్యాలయాల ప్రతినిధులకు పరిచయం చేయగా, సభ్య కార్యదర్శి సమావేశానికి హాజరైన అధ్యక్షుడు, ప్రతినిధులకు స్వాగతం పలికారు. రాజభాషా హిందీ వినియోగం, అమలులో సాధించిన పురోగతిని సమీక్షించిన అనంతరం, హిందీ అభివృద్ధికి విశేష కృషి చేసిన రామగుండం కేంద్ర విద్యాలయాన్ని సమావేశంలో అభినందించారు. ఆ పాఠశాలకు ప్రశంసా చిహ్నాన్ని అందజేసి సత్కరించారు. హిందీ భాషా వినియోగాన్ని ప్రోత్సహిస్తూ ఇతర సభ్య కార్యాలయాలు కూడా ఆదర్శప్రాయమైన ఫలితాలు సాధించాలని సూచించారు. సమావేశానికి అధ్యక్షత వహించిన ఫైజ్ తయ్యబ్ మాట్లాడుతూ, రాజభాషా నిబంధనల అమలుకు సభ్య కార్యాలయాలు చేస్తున్న కృషిని ప్రశంసించారు. నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడంలో పరస్పర సమన్వయం, నిరంతర పర్యవేక్షణ, అధికారుల చురుకైన భాగస్వామ్యం ఎంతో అవసరమని పేర్కొన్నారు. హిందీ అమలులో ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి ఎన్టీపీసీ రామగుండం రాజభాషా అధికారిని సంప్రదించి అవసరమైన సహకారం పొందాలని సభ్య కార్యాలయాలకు సూచించారు. అన్ని సంస్థలు సమన్వయంతో పనిచేస్తూ రాజభాషా హిందీ అభివృద్ధికి, నిర్దేశిత లక్ష్యాల సాధనకు అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు.

గౌడ కుటుంబాల బహిష్కరణపై చర్యలు చేపట్టాలని ఎమ్మార్వోకు వినతిపత్రం



కామారెడ్డి ప్రతినిధి, అక్టోబర్ 23 (సింగిడి): గౌడ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయకులు సదాశివ నగర్ ఎమ్మార్వోకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలం తిర్మన్ పల్లి గ్రామంలో కల్లు గీత కార్మిక కుటుంబాలను గ్రామ సాంఘిక బహిష్కరణ చేసిన గ్రామ కమిటీ పై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా గౌడ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ లింగా గౌడ్ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సైదగౌని వెంకట్ గౌడ్ జైగౌడ జిల్లా అధ్యక్షులు మురళి గౌడ్ డిమాండ్ చేశారు ఈరోజు సదాశివ నగర్ మండలం తహసిల్దార్ కి మెమోరండం ఇవ్వండి జరిగింది అనంతరం మాట్లాడుతూ తిర్మన్ పల్లి గ్రామంలో మూడు రోజుల క్రితం గౌడ కులస్తులు ను గ్రామ కమిటీ డబ్బులు డిమాండ్ చేశారు గౌడ కులస్తులు డబ్బులు ఇవ్వకపోతే గ్రామ బహిష్కరణ చేసారు గౌడ కులస్తులతో ఎవ్వరూ మాట్లాడ వద్దు ఎవరు వస్తువులు ఇవ్వదు ఇస్తే 5 వేల రూపాయలు జరిమానా విధిస్తా మని గ్రామంలో చాటింపు వేయించారు కావున సమాంతరంగా ప్రభుత్వం నడుపుతున్న గ్రామ కమిటీ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు ఈ విషయం పై జిల్లా కలెక్టర్ కి జిల్లా ఎస్పీ కి కూడా వినతి పత్రాలు ఇస్తామని చెప్పారు. కార్యక్రమంలో రామా గౌడ్ తిర్మన్ పల్లి గీత కార్మికులు స్వామి గౌడ్, మైసాగౌడ్, మల్లా గౌడ్, శ్రావణ్ గౌడ్, లక్ష్మణ్ గౌడ్ చిన్న మైసా గౌడ్, మహేష్ గౌడ్, బాలా గౌడ్ మండల గౌడ సంఘం నాయకులు సాయి గౌడ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.

పోలీసుల పనితీరుపై సీపీ సమీక్ష.. కేసుల పరిష్కారానికి దిశానిర్దేశం!



గోదావరిఖని, అక్టోబర్ 23 (సింగిడి): పోలీస్ స్టేషన్ నిర్వహణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసుల పనితీరును క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్., అంతర్గాం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్‌లో అందుతున్న సేవలు, కేసుల దర్యాప్తు స్థితిగతులు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై సమగ్రంగా సమీక్షించారు. విధుల్లో నిర్లక్ష్యానికి తావివ్వకుండా ప్రజలకు బాధ్యతాయుతమైన సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. అంతర్గాం ఎస్ఐ ఉదయ్ కిరణ్‌తో కలిసి స్టేషన్‌లో నమోదైన కేసుల వివరాలను కమిషనర్ పరిశీలించారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుని, నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంతంగా ముగిసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారుల సమస్యలను బాధ్యతగా స్వీకరించి, చట్టపరిధిలో సత్వర పరిష్కారానికి కృషి చేయాలని కమిషనర్ సూచించారు. విధి నిర్వహణలో క్రమశిక్షణ, అప్రమత్తత పాటిస్తూ ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. నేరాల నియంత్రణ, కేసుల దర్యాప్తు, శాంతిభద్రతల నిర్వహణలో సమర్థవంతంగా పనిచేస్తూ పోలీ



శాస్త్రీయ సంగీతానికి ప్రాచుర్యం కల్పించిన గిరిజాదేవి

గిరిజాదేవి సేనియా, బెనారస్ ఘరానాకు చెందిన ఒక భారతీయ శాస్త్రీయ సంగీత విద్వాంసురాలు. ఆమె లలిత శాస్త్రీయ సంగీతంతో పాటుగా టుమ్రీలను గానం చేసింది. గిరిజాదేవి వారణాశిలో ఒక జమీందారీ కుటుంబంలో మే 8, 1929లో జన్మించింది. ఆమె తండ్రి రాందేవ్ రాయ్ హార్మోనియం వాయించేవాడు. తండ్రి ఆమెకు తొలి సంగీత గురువు. ఆమె తన ఐదవ యేట నుండి ప్రముఖ సారంగి విద్వాంసుడు సర్జు ప్రసాద్ మిశ్రా వద్ద ఖయాల్, టప్పాలు పాడడం నేర్చుకుంది. తర్వాత శ్రీచంద్ మిశ్రా వద్ద వివిధ రీతుల సంగీతాన్ని అభ్యసించింది. తన తొమ్మిదవ యేట "యాద్ రహే" అనే సినిమాలో నటించింది.

గిరిజా దేవి తొలి సారి ఆకాశవాణి అలహాబాద్ కేంద్రం ద్వారా 1949లో బహిరంగంగా పాడింది. కానీ ఉన్నత తరగతి కుటుంబీకులు బహిరంగంగా ప్రదర్శనలు ఇవ్వడం సంప్రదాయం కాదని తన తల్లి, అమ్మమ్మల నుండి వ్యతిరేకత రావడంతో కొంతకాలం ఆమె సంగీతం నాలుగు గోడలకే పరిమిత మయ్యింది. చివరకు 1951లో బీహార్‌లో ఈమె తన తొలి సంగీత ప్రదర్శన చేసింది. ఆమె శ్రీచంద్ మిశ్రా వద్ద ఆయన 1960లలో మరణించే వరకు శిష్యరికం చేసింది. 1980లలో కలకత్తాలోని ఐ.టి.సి. సంగీత్ రీసర్చ్ అకాడమీ ఫ్యాకల్టీ సభ్యురాలిగా పనిచేసింది. 1990 తొలినాళ్లలో బెనారస్ హిందూ విశ్వ విద్యాలయంలో సంగీత శాఖలో పని చేసి పలువురికి సంగీత పాఠాలు నేర్పి తన సంగీత వారసత్వాన్ని నిలుపు కుంది. ఆమె తరచూ పలుచోట్ల పర్యటిస్తూ అనేక ప్రదర్శనలు ఇచ్చింది.

గిరిజా దేవి బెనారస్ ఘరానా పద్ధతిలో, పూరబీ అంగ్, టుమ్రీ పద్ధతులలో పాడి ఆ శాస్త్రీయ పద్ధతులకు ప్రాచుర్యం కల్పించింది. ఈమె కచేరిల్లో కజ్రి, చైతీ, హోళీ, ఖయాల్, జానపద గీతాలు, టప్పా మొదలైన పాక్షిక సాంప్రదాయ శాస్త్రీయ పద్ధతులలోని పాటలు ఉంటాయి. ఆమె "క్వీన్ ఆఫ్ టుమ్రీ"గా పరిగణించ బడింది. ఆమె శిష్యురాలు మమతా భార్గవ అలంకార్ స్కూల్ ఆఫ్ మ్యూజిక్ ద్వారా అనేక మందికి సంగీత శిక్షణ ఇచ్చింది.

ఆమె పద్మశ్రీ పురస్కారం (1972), పద్మ భూషణ్ (1989), పద్మ విభూషణ్ (2016), సంగీత నాటక అకాడమీ అవార్డు (1977), సంగీత నాటక అకాడమీ ఫెలోషిప్ (2010),
మహా సంగీత్ సమ్మాన్ అవార్డు (2012), సంగీత్ సమ్మాన్ అవార్డు, గ్లోబల్ ఇండియన్ మ్యూజిక్ అకాడమీ అవార్డ్ 2012 (జీవన సాఫల్య పురస్కారం), తనరిరి పురస్కార్ సొంతం చేసుకుంది. ఆమె తన 88వ యేట అక్టోబర్ 24, 2017 న కోల్‌కతాలో గుండెపోటుతో మరణించింది.

రామ కిష్టయ్య సంగన భట్ల,
సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ కాలమిస్ట్...
9440595494



అతివ
Athiva
శనివారం
24-10-2026

ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి

అయితే, ఇవే కాకుండా పెదాలు నల్లగా మారకుండా ఉండేందుకు తేమగా ఉంచుకోవాలి. బయటికి వెళ్ళినప్పుడు స్రాఖీ 30 కంటే ఎక్కువగా ఉండే లిప్‌బామ్ వాడాలి. ఫ్రాగ్రన్స్ ఫ్రీ ప్రోడక్ట్స్ వాడాలి. ఎక్కువగా స్క్రబ్ చేయొద్దు. పెదాలను పదే పదే నాకడం, కొరకడం చేయొద్దు.

ఇంటి చిట్కాలు పనిచేస్తాయా

ఎవరైనా ఏదైనా సమస్య రాగానే ముందుగా ఇంటి చిట్కాలను ఫాలో అవ్వాలనుకుంటారు. కానీ, ఇవి అందరికీ సూట్ అవ్వవు. పైగా ఇంటి చిట్కాలతో కచ్చితమైన రిజల్ట్ వస్తుందన్న గ్యారెంటీ లేదు. అందుకే, పెదాలపై నలుపు తగ్గేందుకు తేనె, నిమ్మరసం, పసుపు, బేకింగ్ సోడావంటివి రాయడం చేయొద్దు. వీటి వల్ల సమస్య తగ్గుతుందని ఆధారాలు లేవు.

పెదాలు నల్లగా మారాయని టెన్షన్ వద్దు

ఎర్రగా మారేందుకు ఎన్ని ఆప్షన్స్ ఉన్నాయంటే పెదాలు ఎర్రగా ఉంటే అందంగా కనిపిస్తాయి. కానీ, కొందరి పెదాలు అలా ఉండవు. నల్లగా మారి చూడ్డానికే ఇబ్బందిగా ఉంటాయి. దీనిని కవర్ చేయడానికి లిప్‌స్టిక్స్, బామ్స్ వంటివి వాడతారు. అయితే, అవన్నీ కూడా బయటనుంచి ఎర్రగా కనిపించేలా చేస్తాయి. కానీ, లోపల ప్రాబ్లమ్ అలానే ఉంటుంది. అలా కాకుండా పెదాలు ఎర్రగా మారాలంటే ఏం చేయాలి? చేసే ముందు ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి. అసలు లిప్ పిగ్మంటేషన్ తగ్గేందుకు ఏమేం మార్గాలున్నాయో తెలుసుకోండి. పెదాలను ఎర్రగా మార్చేందుకు ఎన్నో మార్గాలని ఫాలో అవుతారు చాలామంది. అందులో ఇంటి చిట్కాల దగ్గర్నుంచీ కెమికల్ పీల్స్ వరకూ చాలా పద్ధతులు ఉంటాయి. వాటిలో ఎవరికి వీలైనవి వారు ఫాలో అవుతుంటారు. అయితే ఫాలో అయ్యేముందు వాటి గురించి అన్నీ విషయాలు తెలుసుకుని ఆ తర్వాతే ఫాలో అవ్వడం మంచిది. లేదంటే కొన్ని సమస్యలొస్తాయి. ముఖ్యంగా సోషల్ మీడియాలో వచ్చిన టిప్స్, తెలిసిన వారు చెప్పిన చిట్కాలు అంటూ ఏదో చిట్కాను, మరేదో విషయాన్ని గుడ్డిగా నమ్మొద్దు. సమస్య ఏదైనా సరే దానికి సంబంధించిన ఎక్స్‌పర్ట్‌ని కలవడం మంచిది. అయితే, ముందుగా నల్లని పెదాలు ఎర్రగా మారేందుకు ఏయే మార్గాలున్నాయి. వాటిలో ఏవి సేఫ్ తెలుసుకోండి.

పెదాలు నల్లగా మారడానికి కారణాలు

పెదాలు నల్లగా మారడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. అందులో సిగరెట్స్, పొగాకు వాడడంనీరు తాగకపోవడం వల్ల డీహైడ్రేషన్ నాణ్యతలేని లిప్ బామ్, లిప్‌స్టిక్స్ వాడడం కొన్ని ఆరోగ్య సమస్యలు
ఇలా కొన్ని కారణాల వల్ల పెదాలు నల్లగా మారతాయి. వీటిని సరిచేసుకోవడానికి సాధారణంగా ఏయే పద్ధతులు ఉంటాయంటే

కెమికల్ పీల్స్

కెమికల్ పీల్స్ అనేవి ఈ మధ్యకాలంలో పెదాల నలుపుని పోగొట్టుకునేందుకు వాడుతున్నారు. అయితే, దీనిని నేరుగా తీసుకోవద్దు. డాక్టర్ సజెస్ట్ చేస్తేనే వారి పర్యవేక్షణలోనే చేయించుకోవడం మంచిది. కెమికల్ పీల్‌ని ఎలా చేస్తారంటే ముందుగా పెదాలని క్లీన్ చేస్తారు. దీనికోసం క్లెన్సర్ వాడతారు. తర్వాత పెదాల చుట్టూ ఉండే చర్మం, నోటి లోపలి శ్లేష్మ పొర లోనికి కెమికల్ వెళ్ళకుండా జాగ్రత్త పడతారు. తర్వాత పెదాలకోసం తయారుచేసిన కొన్ని యాసిడ్స్‌ని జాగ్రత్తగా పెదాలపై పూస్తారు. ఆపై పెదాలను క్లీన్ చేసి మాయిశ్చరైజర్ రాస్తారు. ఇవన్నీ కూడా చాలా జాగ్రత్తగా చేయాలి. కాబట్టి, ఎక్స్‌పర్ట్‌తోనే చేయించుకోవాలి. అంతేకానీ, మీరే ప్రయత్నించడం, నిపుణుల పర్యవేక్షణలో చేయించుకోకపోవడం వల్ల సమస్యలొస్తాయి.

క్రీమ్స్, మెడిసిన్స్

. ఇది మీ పెదాలని గమనించాక డాక్టర్ వాటి సమస్యని బట్టి సజెస్ట్ చేస్తారు. కొంతమందికి లిప్‌స్టిక్, లిప్‌బామ్, ఇతర ప్రోడక్ట్స్ వల్ల అలర్జీ, చికాకు పెరిగి పెదాలు నల్లగా మారతాయి. వాటిని గుర్తించి సమస్యని బట్టి డాక్టర్ మెడిసిన్ అండ్ క్రీమ్స్ సజెస్ట్ చేస్తారు. అన్నీ లిప్ క్రీమ్స్ మంచివి కాకపోవచ్చు. అందుకే, మనకి మనంగా తీసుకోవద్దు. డాక్టర్‌ని సంప్రదించకుండా ఎలాంటి క్రీమ్స్, మాయిశ్చరైజర్స్ వంటివి వాడొద్దు.

స్టాక్ మార్కెట్
Stock Market

జియో ఐపీఓకు ఇవాళే లాస్ట్ ఛాన్స్



రోజురోజుకూ తగ్గుతున్న జీఎంపీ.. ఎలా అప్లై చేయాలంటే?

ఒకవైపు భారత్ స్టాక్ మార్కెట్ సూచీలు వరుస సెషన్లలో భారీగా నష్టపోతున్నా మరోవైపు జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓకు మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇవాళ సబ్‌స్క్రిప్షన్‌కు లాస్ట్ డేట్. ఈ క్రమంలో మార్కెట్ ప్రతికూలంగా ఉండటం, ఇతర కారణాల వల్ల జీఎంపీ కూడా రోజురోజుకూ తగ్గుతూ వస్తోంది. ఇప్పటివరకు సబ్‌స్క్రిప్షన్ ఎలా జరిగింది, ఐపీఓ వివరాలు సహా అసలు ఈ ఐపీఓకు ఎలా అప్లై చేయాలనేది చూద్దాం. స్టాక్ మార్కెట్లలో గ్రాండ్ ఎంట్రీ ఇచ్చేందుకు రిలయన్స్ ఇండస్ట్రీస్ అనుబంధ సంస్థ జియో ప్లాట్‌ఫామ్స్ లిమిటెడ్ సిద్ధమైంది. అక్టోబర్ 21న ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కాగా, అక్టోబర్ 23 లాస్ట్ డేట్. అంటే ఈ ఐపీఓలో భాగంగా షేర్లు దక్కించుకోవాలంటే ఇవాళే ఆఖరు తేదీ. శుక్రవారం సాయంత్రం 5 గంటల వరకు అప్లై చేసేందుకు ఛాన్స్ ఉంటుంది. యూపీఐ మ్యాండేట్ అప్రూవల్‌కు 7 గంటల వరకు సమయం ఉంటుంది. ఈ ఐపీఓ అక్టోబర్ 21న పబ్లిక్ ఇష్యూ సబ్‌స్క్రిప్షన్ ప్రారంభించగా కేవలం 100 నిమిషాల్లోనే పూర్తి స్థాయిలో అంటే 100 శాతం సబ్‌స్క్రైబ్ అయిన సంగతి తెలిసిందే. ఇక క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటా కేవలం 10 నిమిషాల్లోనే ఫుల్ సబ్‌స్క్రైబ్ అయింది. అంటే అందుబాటులో ఉంచిన అన్ని షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. ఇక ఇప్పుడు పరిస్థితి ఎలా ఉందో, ఎలా అప్లై చేయాలో, జీఎంపీ ఇంకా ఎంత ఉందో పూర్తి వివరాల్ని చూద్దాం. అక్టోబర్ 23న మధ్యాహ్నం 11.30 గంటల వరకు చూస్తే జియో పబ్లిక్ ఇష్యూ ఓవరాల్‌గా దాదాపు 7 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఇక్కడ అత్యధికంగా క్యూఐబీ కోటా 14 రెట్లకుపైగా సబ్‌స్క్రైబ్ అయింది. ఇక్కడ మొత్తం 4.90 కోట్లకు పైగా షేర్లను ఆఫర్ చేయగా రికార్డు స్థాయిలో 69 కోట్లకుపైగా షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. దీని విలువ రూ. 77 వేల కోట్లకుపైగా ఉండటం గమనార్హం. ఇక నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల కోటాలో దాదాపు 9 రెట్లు సబ్‌స్క్రిప్షన్ సాధించింది. చిన్న మదుపరుల విషయానికి వస్తే రిటైల్ కేటగిరీలో (రూ. 2 లక్షల కంటే తక్కువ పెట్టుబడి పెట్టేవారు) 2 రెట్లు సబ్‌స్క్రిప్షన్ సాధించింది. ఇంకా ఎంప్లాయీస్ కోటా 2.44 రెట్లు, రిలయన్స్ షేర్ హోల్డర్ల కోటా 5.50 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. మొత్తంగా ఇప్పటివరకు 97 లక్షలకుపైగా అప్లికేషన్లు వచ్చాయి

ఐపీఓ వివరాలు ఇవే

జియో ప్లాట్‌ఫామ్స్ ఐపీఓ విషయానికి వస్తే ఇష్యూ ప్రైస్ బ్యాండ్ రూ. 1065-1119 గా ఉంది. ఒక్కో లాట్ కింద 12 షేర్లను కొనుగోలు చేయాలని నిర్ణయించారు. ఈ లెక్కన అప్పర్ ప్రైస్ బ్యాండ్ వద్ద ఒక్కో లాట్‌కు కనీస పెట్టుబడి రూ. 13428 గా ఉంది. అక్టోబర్ 26న షేర్ల అలాట్‌మెంట్ ఉండగా, అక్టోబర్ 28న ఎక్స్ఛేంజీలో షేర్లు లిస్టింగ్ కానున్నాయి. మొత్తంగా ఐపీఓ కింద 27 కోట్ల షేర్లను ఇష్యూ చేసి రూ. 30213 కోట్ల నిధుల్ని సేకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. మార్కెట్ విలువను రూ. 10.3 లక్షల కోట్లుగా ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఐపీఓ సబ్‌స్క్రిప్షన్‌ను రెస్పాన్స్ బాగానే ఉన్నా, మరోవైపు మార్కెట్ పరిస్థితి బాగోలేక పోవడం వల్ల, ఇతర కారణాల వల్ల జియో ఐపీఓ జీఎంపీ క్రమక్రమంగా తగ్గుతూ వస్తోంది.

హైదరాబాద్‌లో మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్

బ్రైడల్ జ్యువెలరీ షో





హైదరాబాద్ బ్యూరో, (సింగిడి): మలబార్ గోల్డ్ డ డైమండ్స్ ఆధ్వర్యంలో సోమాజిగూడ షోరూమ్‌లో బ్రైడల్ జ్యువెలరీ షో నిర్వహించారు. ప్రముఖ మోడల్, ఫ్యాషన్ డిజైనర్ శిల్పా రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ ప్రదర్శనలో సంప్ర దాయ, పోల్కీ, ఆలయ శైలి, రత్న, వజ్రాభర ణాలతో పాటు ఆధునిక డిజైన్లను ప్రదర్శించారు. ప్రెషియా, ఎరా, మైన్, విరాజ్, డివైన్, ఎత్నిక్స్ బ్రాండ్ల ప్రత్యేక కలెక్షన్లు సందర్శకులను ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మలబార్ గ్రూప్ చైర్మన్ ఎం.పి. అహమ్మద్ మాట్లాడుతూ, భారతీయ వివాహ సంప్రదాయాలను ప్రతి బింబిస్తూ, ఆధునిక వధువుల అభిరుచులకు అనుగుణంగా విభిన్న ఆభరణాలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. సంస్థ 'ప్రతి పండుగకు మలబార్' ప్రచారంలో భాగంగా బంగారు, అన్‌కట్ డైమండ్, రత్నాభరణాల తరుగు ఛార్జీలపై, వజ్రాభరణాల్లో వజ్రాల విలువపై 30 శాతం వరకు తగ్గింపు అందిస్తోంది. ఈ ఆఫర్ నవంబర్ 15, 2026 వరకు వర్తిస్తుందని సంస్థ వెల్లడించింది.

హైదరాబాద్‌లో నీమన్స్ 50వ స్టోర్ ప్రారంభం

మూడేళ్లలో 500 స్టోర్ల లక్ష్యం



హైదరాబాద్ బ్యూరో , (సింగిడి): ప్రముఖ దేశీయ ఫుట్‌వేర్ బ్రాండ్ నీమన్స్ (చీవవఝఅ'ం) హైదరాబాద్‌లోని పంజాగుట్టలో తన 50వ ప్రత్యేక రిటైల్ స్టోర్‌ను ప్రారంభించింది. 2,437 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఏర్పాటు చేసిన ఈ స్టోర్‌తో సంస్థ తన రిటైల్ వ్యాపారాన్ని మరింత విస్తరించనుంది. రానున్న మూడేళ్లలో దేశవ్యాప్తంగా 500 స్టోర్లను ఏర్పాటు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకుడు, సీఈఓ తరుణ్ ఛబ్రా మాట్లాడుతూ, నీమన్స్ ప్రస్థానానికి హైదరాబాద్ వేదిక కావడంతో ఇక్కడ 50వ స్టోర్‌ను ప్రారంభించడం ప్రత్యేకమని తెలిపారు. వినియోగదారులకు సౌకర్యవంతమైన పాదరక్ష లను అందుబాటులోకి తీసుకురావడమే తమ లక్ష్యమన్నారు. ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ వ్యాపారాలను సమన్వయం చేస్తూ దేశవ్యాప్తంగా విస్తరించనున్నట్లు సంస్థ సహ వ్యవస్థాపకుడు, సీఓఓ అమర్ ప్రీత్ సింగ్ పేర్కొన్నారు. ఈ స్టోర్‌లో పురుషులు, మహిళల కోసం స్నీకర్స్, వాకింగ్ షూస్, స్లిప్-ఆన్స్, శాండల్స్, స్లిప్పర్స్, ఫ్లాట్స్ తదితర విభిన్న డిజైన్ల పాదరక్షలు అందుబాటులో ఉంటాయి. ఆధునిక డిజైన్‌తో పాటు సౌకర్యానికి ప్రాధాన్య మిచ్చే తమ ఉత్పత్తులను వినియోగదారులు ప్రత్యక్షంగా పరిశీలించి ఎంపిక చేసుకునే అవకాశం కల్పించినట్లు సంస్థ వెల్లడించింది.

బంగారం ధరలు



ప్రస్తుతం దేశంలో తులం బంగారం రేటు రూ. 1,50,000 స్థాయిలో ఉంది. అయితే, 2000 సంవత్సరంలో తులం బంగారం రేటు కేవలం రూ. 4400 ఉంది అంటే నమ్ముతారా? అవునండీ నిజమే.. అప్పుడు అంత తక్కువ ఉండగా ఇప్పుడు 34 రెట్లు పెరిగింది. ఈ 26 ఏళ్ల దసరా ప్రయాణంలో ఎప్పుడు ఎంత ధర ఉంది అనేది ఒకసారి గుర్తు చేసుకుందాం. భారతీయ సాంప్రదాయంలో దసరా, ధంతేరాస్ పండుగలకు పసిడి కొనుగోలుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. బంగారం కేవలం ఒక ఆభరణం మాత్రమే కాదు, భారతీయులకు అత్యంత విశ్వసనీయమైన పెట్టుబడి సాధనం. 2000వ సంవత్సరం దసరా పండుగ సమయంలో 10 గ్రాముల తులం బంగారం రేటు కేవలం రూ. 4,400 గా ఉండగా 2026 అక్టోబర్ దసరా పండుగ నాటికి ఆ ధర రూ. 1,50,000 మార్క్ తాకింది. గడిచిన 26 సంవత్సరాల వ్యవధిలో పసిడి ధర ఏకంగా 34 రెట్లు పెరిగి ఇన్వెస్టర్లకు బంగారం లాంటి రాబడిని అందించింది. ఈ 26 ఏళ్ల కాలంలో పసిడి సాగించిన చారిత్రాత్మక ప్రయాణం, ప్రతీ సంవత్సరం దసరా నాటి ధరల గణాంకాలు, పసిడి ఇంతటి భారీ ఎత్తుకు చేరుకోవడానికి గల కారణాలను తెలుసుకుందాం.

2000 నుంచి 2026 వరకు దసరా పండుగ నాటి బంగారం ధరలు
2000 సంవత్సరం దసరా రోజు 10 గ్రాముల బంగారం ధర రూ. 4,400
2001లో తులం బంగారం రేటు రూ. 4,300
2002లో తులం బంగారం ధర రూ. 4,990
2003లో తులం బంగారం రేటు రూ,5600, తొలిసారి రూ. 5 వేల మార్క్ దాటిన ధర
2004లో 10 గ్రాముల పసిడి రేటు రూ. 6,307
2005లో 10 గ్రాముల పసిడి రేటు రూ. 7,638
2006లో 10 గ్రాముల పసిడి రేటు రూ. 9,265
2007లో 10 గ్రాముల పసిడి రేటు రూ. 10,598, తొలిసారి రూ. 10 వేల మైలురాయి
2008లో 10 గ్రాముల పసిడి రేటు రూ. 13,630
2009లో తులం బంగారం రేటు రూ. 16,686 2010లో తులం బంగారం రేటు రూ. 20,728, తొలిసారి రూ. 20,000 మార్క్ దాటిన ధర 2011లో తులం బంగారం రేటు రూ. 27,329.

గుడ్‌న్యూస్ చెప్పిన ICICI బ్యాంక్

- ఫిక్స్‌డ్ డిపాజిట్ వడ్డీ రేట్లు పెంపు..
- సీనియర్లకు 7.20 శాతం మేర ఆఫర్!



బ్యాంకుల్లో డబ్బులు దాచుకోవాలనుకుంటున్న వారికి అదిరే శుభవార్త. దేశంలోని దిగ్గజ ప్రైవేట్ బ్యాంకుల్లో ఒకటైన ఐసీఐసీఐ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. రూ. 3 కోట్ల లోపు ఉండే రిటైల్ టర్మ్ డిపాజిట్లలోని ఎంపిక చేసిన టెన్యూర్లపై ఈ వడ్డీ రేట్లు పెంచినట్లు తాజాగా ప్రకటించింది. ఎంపిక చేసిన టెన్యూర్లపై 10 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ పెంచినట్లు తెలిపింది. అలాగే సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.20 శాతం మేర వడ్డీ రేటు ఆఫర్ చేస్తోంది. సవరించిన వడ్డీ రేట్లను అక్టోబర్ 23, 2026 నుంచే అమలులోకి తెచ్చినట్లు వెల్లడించింది. మరి కొత్త వడ్డీ రేట్ల వివరాలను ఇప్పుడే మనం తెలుసుకుందాం. జనరల్ కస్టమర్లకు ఐసీఐసీఐ బ్యాంక్ ఇప్పుడు 7 రోజుల నుంచి 10 సంవత్సరాల మెచ్యూరిటీ పీరియడ్ గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై 2.75 శాతం నుంచి 6.60 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. ఇక 60 సంవత్సరాల వయసు దాటిన సీనియర్ సిటిజన్లకు గరిష్ఠంగా 7.20 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తున్నట్లు తెలిపింది. ఇంతకు ముందు ఈ బ్యాంకులో జనరల్ కస్టమర్లకు గరిష్ఠంగా 6.50 శాతం వడ్డీ ఆఫర్ చేయగా సీనియర్లకు 7.10 శాతం వడ్డీ ఇచ్చింది. తాజాగా 10 బేసిస్ పాయింట్ల మేర పెంచింది.

లేటెస్ట్ ఐసీఐసీఐ బ్యాంక్ ఎఫ్‌డీ రేట్లు

ఐసీఐసీఐ బ్యాంక్ 2 సంవత్సరాల 1 రోజు నుంచి 3 సంవత్సరాల టెన్యూర్ గల ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను 6.45 శాతం నుంచి 6.55 శాతానికి పెంచింది.
ఇక 3 సంతవ్సరాల 1 రోజు నుంచి 5 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై 6.50 శాతం నుంచి 6.60 శాతానికి పెంచింది. ఇక 5 సంవత్సరాల ట్యాక్స్ సేవల్ ఎఫ్‌డీ పథకం వడ్డీ రేటును 6.50 శాతం నుంచి 6.60 శాతం వడ్డీ రేటుకు మార్చింది. ఇక 5 సంవత్సరాల 1 రోజు నుంచి 10 సంవత్సరాల టెన్యూర్ గల డిపాజిట్లపై వడ్డీ రేటును 6.50 శాతం నుంచి 6.60 శాతం వరకు పెంచింది.
ఇక 7 రోజుల నుంచి 2 సంవత్సరాల వరకు గల డిపాజిట్ల వడ్డీ రేట్లను యథాతథంగా కొనసాగించింది.
ఇక సీనియర్ సిటిజన్ల విషయానికి వస్తే 2 సంవత్సరాల 1 రోజు నుంచి 10 సంవత్సరాల టెన్యూర్ డిపాజిట్లపై 10 బేసిస్ పాయింట్ల మేర వడ్డీ రేట్లు పెంచింది.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 24-10-2026

తొర్రూరుకు సబ్ రిజిస్ట్రార్, అగ్నిమాపక కేంద్రం, పోస్టుమార్టం సేవలపై ఆశలు

కార్యాలయాల ఏర్పాటులో విఫలమైన పాలకులు ప్రభుత్వాలు మారినా ప్రజల ఆకాంక్ష నెరవేరడం లేదు







తొర్రూరు, (సింగిడి):మహబూబాబాద్ జిల్లాలో తొర్రూరు మండలం నుంచి డివిజన్ కేంద్రంగా అభివృద్ధి చెందినప్పటికీ, ప్రజలకు అవసరమైనకీలక ప్రభుత్వ సేవలు పూర్తిస్థాయిలో అందుబాటులోకి రాక పోవడంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చి అధికారంలో ఉన్నప్పటికీ అమలు చేయకపోవడంతో తొర్రూరు ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పట్టణంతో పాటు డివిజన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు అవసరమైన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు కాకపోవడం,పోస్టుమార్టం సేవలు నిలిచిపోవడం వంటి సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకుగురిచేస్తున్నాయి. డివిజన్ కేంద్రంగా గుర్తింపు పొందిన ప్రాంతంలోనూ కనీసఅవసరమైన ప్రభుత్వ సేవలు అందుబాటులో లేకపోవడంతో ప్రజలు అసంతృప్తి వ్యక్తంచేస్తున్నారు.

సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లేక రిజిస్ట్రేషన్లకు ఇబ్బందులు

తొర్రూరు పట్టణం చుట్టుపక్కల గ్రామాలకు ప్రధాన వాణిజ్య, పరిపాలనా కేంద్రంగా కొనసాగుతోంది. ఈ ప్రాంతంలో భూములు, ఇళ్ల క్రయవిక్రయాలు, ఇతర ఆస్తుల రిజిస్ట్రేషన్ల కోసంప్రజలకు సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయ సేవలు అవసరం. అయితే తొర్రూరులో ప్రత్యేక సబ్ రిజిస్ట్రార్ కార్యాల యంఅందుబాటులో లేకపోవడంతో రిజిస్ట్రేషన్ సంబంధిత పనుల కోసం మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని ప్రజలుచెబుతున్నారు.దీంతో రైతులు, భూముల యజమానులు, వ్యాపారులు, సామాన్య ప్రజలు సమయం, ప్రయాణఖర్చులు వెచ్చించాల్సి వస్తోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, ఆర్థికంగాఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ పరిస్థితి భారంగా మారుతోంది.డివిజన్ పరిధిలోని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని తొర్రూరులో సబ్‌రిజిస్ట్రార్ కార్యాల యాన్ని ఏర్పాటు చేస్తే రిజిస్ట్రేషన్ సేవలుస్థానికంగానే అందు బాటులోకి వస్తాయని ప్రజలు అభిప్రాయవ డుతున్నారు. ఈ దిశగాప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖ ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలనికోరుతున్నారు.

అగ్నిమాపక కేంద్రం లేక ప్రమాదాల వేళ ఆందోళన

గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో తొర్రూరు డివిజన్ కేంద్రానికి మంజూరైనఅగ్నిమాపక కేంద్రాన్ని మరిపెద మండలానికి తరలించారు. దీంతో అగ్నిమాపకకేంద్రం ఏర్పాటు కలగానే మిగిలిపోయింది. పట్టణంతో పాటు పరిసర గ్రామాల్లోఅగ్నిప్రమాదాలు సంభవించినప్పుడు తక్షణమే స్పం దించేందుకు అగ్నిమాపకకేంద్రం అందుబా టులో ఉండటం అత్యంత అవసరం. అయితే స్థానికంగా అగ్నిమాపకకేంద్రం లేకపోవడంతో అత్యవసర సమయాల్లో మంటలను అదుపు చేసేందుకు జాప్యంజరిగే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.పట్టణంలో నివాస గృహాలు, దుకాణాలు, వ్యాపార సముదాయాలు, గోదాములు ఉండటంతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ క్షేత్రాలు, పంటలు, వ్యవసాయ పనిముట్లకు సంబంధించిన ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉంది. ఇలాంటి సందర్భాల్లోసకాలంలో అగ్నిమాపక సేవలు అందకపోతే ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం జరిగేప్రమాదం కూడా ఉంటుంది. ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందస్తుగాఅవసరమైన సదుపాయాలను ఏర్పాటు చేయడం ఎంతో ముఖ్యమని ప్రజలు పేర్కొంటు న్నారు. తొర్రూరు డివిజన్ పరిధిలో అగ్ని ప్రమాదాలు సంభ వించినపుడు అగ్నిమాపకసిబ్బంది సమయానికి సంఘటన స్థలానికి రాకపోవంతో పూర్తి నష్టంవాటిల్లు తుంది.ఇప్ప టికైనా డివిజన్ కేంద్రంగా ఉన్న తొర్రూరులో అగ్నిమాపక కేంద్రాన్నిఏర్పాటు చేసి, అవసరమైన వాహనాలు, సిబ్బందిని అందుబాటులో ఉంచాలని ప్రజలుకోరుతున్నారు. ఈ సమస్యను సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతిని ధులుప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

పోస్టుమార్టం సేవలు నిలిచిపోవడంతో ఇబ్బందులు

తొర్రూరు ప్రాంతంలో పోస్టుమార్టం సేవలు నిలిచిపోవడం ప్రజలకు మరో ప్రధానసమస్యగా మారింది. గత ప్రభుత్వ హయాంలో రూపాయలు 10 లక్షలతో పోస్టుమార్టంగదిని ఏర్పాటు చేసి ప్రస్తుతం 100 పడకల ఆసుపత్రి నిర్మాణం పేరుతోకూల్చివేశారు. దీంతో ప్రజాధనం వృధాతో పాటు సేవలు నిలిచి పోయాయిప్రమాదాలు, అనుమానాస్పద మరణాలు, ఇతర కారణాలతో మృతదేహాలకు పోస్టుమార్టం నిర్వహించాల్సిన సందర్భాల్లో స్థానికంగా సేవలు అందు బాటులో లేకపోవడంతోమృతుల కుటుంబ సభ్యులు ఇబ్బం దులు ఎదుర్కొంటున్నారని తెలుస్తోంది.ఇప్పటికే కుటుంబ సభ్యుడిని కోల్పోయి విషాదంలో ఉన్నవారు పోస్టుమార్టం కోసంమృతదేహాలను మహబూబాబాద్, వర్ధన్నపేట వంటి ప్రాంతాలకు తరలించాల్సినపరిస్థితులు ఎదుర్కొంటున్నారని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మృతదేహాల తరలింపు, సమయానికి వైద్య సేవలు అందకపోవడం, కుటుంబ సభ్యులు పడేమానసిక వేదన వంటి అంశాలు ఈ సమస్య తీవ్రతను తెలియజేస్తున్నాయి.అత్యవసర వైద్య సేవల్లో భాగంగా పోస్టుమార్టం సౌకర్యం అందుబాటులో ఉండటం ఎంతో అవసరమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారంచూపేందుకు వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతు న్నారు.అవసరమైన వైద్యసిబ్బంది, మౌలిక సదుపాయాలను సమకూర్చి పోస్టుమార్టం సేవలను పునరుద్ధరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

డివిజన్ కేంద్రానికి పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పించాలి

తొర్రూరు పట్టణం రోజురోజుకూ అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో చుట్టుపక్కలగ్రామాల ప్రజలు వివిధ ప్రభుత్వ పనుల కోసం ఇక్కడికి వస్తుంటారు. దీంతోప్రభుత్వ కార్యాల యాలు, అత్యవసర సేవల అవసరం మరింత పెరుగుతోంది. అయితేడివిజన్ కేంద్రానికి తగిన స్థాయిలో ప్రభుత్వ సేవలు అందుబాటులో లేకపోవడంవల్ల ప్రజలు ఇతర ప్రాంతాలపై ఆధారపడాల్సి వస్తోంది.డివిజన్ కేంద్రంగా గుర్తింపు పొంది న ప్రాంతంలో ప్రజలకు అవసర మైనకార్యాలయాలు, అత్యవసర సేవలు అందుబాటులోకి రావాల్సిన అవసరం ఉందనిస్థానికులు అభిప్రాయపడు తున్నారు. ప్రభుత్వ పరిపాలన ప్రజలకు మరింత చేరువకావాలంటేకీలక శాఖల కార్యాలయాలను ఏర్పాటు చేయడంతో పాటు ఇప్పటికే అందుబాటులో ఉన్న సేవలను మెరుగుపరచాలని కోరుతున్నారు.

హామీలకే పరిమితమైన ఎమ్మెల్యే..?

తొర్రూరు ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న ఈ సమస్యల పరిష్కారంపై స్థానికఎమ్మెల్యే ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని ప్రజలుఅభిప్రాయపడుతున్నారు. డివిజన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు ఉపయోగపడేలా సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడంతో పాటుపోస్టుమార్టం సేవలను పునరుద్ధరించేందుకు ప్రభుత్వ స్థాయిలో చొరవతీసుకోవాలని కోరుతున్నారు.ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో ప్రజాప్రతిని ధుల పాత్ర కీలకమని,సంబంధిత శాఖల మంత్రులు, ఉన్నతాధికారులతో చర్చించి సమస్యల పరిష్కారానికికృషి చేయాల్సిన బాధ్యత వారిపై ఉందని స్థానికులు పేర్కొం టున్నారు.

కార్యాలయాలు అందుబాటులోకి తేవడంలో ఎమ్మెల్యే విఫలం?

తొర్రూరు డివిజన్‌కు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, అత్యవసర సేవలుఅందుబాటులోకి తీసుకురావడంలో ఎమ్మె ల్యే విఫలం అయ్యారని స్థానికులువిమర్శిస్తున్నారు. డివిజన్ కేంద్రంగా అభివృద్ధి చెందిన ప్రాంతానికిఅవ సరమైన సదుపాయాలు కల్పించేందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వంపై ఒత్తిడితీసుకు రావాలని ప్రజలు కోరుతున్నారు. ఎన్నికల సమయంలో, ఇతర సందర్భా ల్లోప్రజలకు ఇచ్చిన హామీలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.డివిజన్ కేంద్రంగా ఉన్న తొర్రూరులో ప్రభుత్వ సేవలు అందుబాటులోకి వస్తేపట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు ప్రయాణ భారం తగ్గడంతో పాటు సమయం ఆదాఅవుతుందని చెబుతున్నారు. ప్రజల సమస్యలను కేవలం హామీలకే పరిమితం చేయకుండా, ఆచరణలో పరిష్కారాలు చూపించాలని కోరుతున్నారు .ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులుస్పందించి తొర్రూరు డివిజన్‌కు అవసరమైన ప్రభుత్వ కార్యాలయాలు, అత్యవసరసేవలు అందుబా టులోకి తీసుకువచ్చి ప్రజల ఇబ్బందులను తొలగించాలని స్థానికులు
కోరుతున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి



కమలాపూర్,(సింగిడి):మండలంలోని గూ డూరు గ్రామంలో నినిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వద్ద పెండింగులో ఉన్నటివంటి శానిటేషన్,విద్యుత్ పనులు జరు తున్నాయి. ఈ పనులను గురువారంవ్యవసాయ మార్కెట్‌చైర్మన్‌తౌటం ఝాన్సీ రాణి రవిందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ మిగులు పనులను పూర్తి చేసి, లబ్ధిదా రులకు అతి తొందరలో స్వాధీనం చేయాలని అధికారు లకు, కాంట్రాక్టర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాక చంద్రమౌళి, భాష బోయిన రమేష్, డైరెక్టర్లు గట్టు శ్రీధర్ జనగాని శివకృష్ణ ఆకినపల్లి భిక్షపతి మిల్కూరు శ్రీనివాస్ కిన్నర కృష్ణమూర్తి నీగ్గుల లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో వేళ.. ఆరుతడి పంటలే మేలు!

40 శాతం రాయితీపై శనగ విత్తనాలు..
రైతులు సద్వినియోగం చేసుకోవాలి



బిక్కనూర్,(సింగిడి)::ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు వరి సాగుకు బదులుగా ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని బిక్కనూర్ మండల వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. శనగ, మొక్కజొన్న, జొన్న, రాగులు, సజ్జలు, పొద్దుతిరుగుడు, నువ్వులు వంటి పంటలను సాగు చేయడం ద్వారా వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయం చేపట్టాలని కోరారు.రైతులకు ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం 40 శాతం రాయితీపై శనగ విత్తనాలను అందుబాటులో ఉంచింది. 25 కిలోల శనగ విత్తనాల సంచి పూర్తి ధర రూ. 2,500 కాగా, ప్రభుత్వం రూ. 1,000 రాయితీ అందిస్తోంది. దీంతో రైతులు రూ. 1,500 చెల్లించి ఒక సంచి విత్తనాలను పొందవచ్చు.రైతులు ఈ రాయితీ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించాలని బిక్కనూర్ మండల వ్యవసాయ అధికారి నాగరాజు తెలియజేశారు.

గుండె చికిత్సకు రూ.5 లక్షల ఎల్ఓసీ అందజేత

భిక్కనూర్ యువతికి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఆర్థిక భరోసా



బిక్కనూర్,(సింగిడి):గుండె సంబం ధిత వ్యాధితో బాధప డుతున్న భిక్కనూర్ గ్రా మానికి చెందిన పేరుముల శ్రీలతకు మెరుగైన వైద్యం అందించేందుకు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటర మణారెడ్డి రూ. 5 లక్షల ఎల్ఓసీ అందజేశారు. హై దరాబాద్‌లోని నిమ్స్ ఆసు పత్రిలో చికిత్స కోసం వైద్యు లు సుమారు రూ. 5 లక్షలు ఖర్చవుతుందని సూచించడంతో, శ్రీలత కుటుంబ సభ్యులు ఆర్థిక సహాయం కోరారు. ఈ విషయాన్ని భిక్కనూర్ మండల బిజెపి అధ్యక్షుడు ఉప్పరి రమేష్ ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, ఆయన స్పందించి శ్రీలత చికిత్స కోసం రూ. 5 లక్షల ఎల్ఓసీ మంజూరు చేయించారు. దీంతో బాధిత కుటుంబానికి చికిత్స ఖర్చుల విషయంలో ఆర్థిక భరోసా లభించింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఉప్పరి ర మేష్, జంగం ప్రభాకర్, శ్రీలత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

దైవ కార్యానికి సుభాష్ రెడ్డి దంపతుల భారీ చేయూత

శ్రీ సీతారామ భద్ర క్షేత్ర నిర్మాణానికి రూ.3,65,111 విరాళం

బిక్కనూర్,(సింగిడి): బిక్కనూర్ మండలం రామేశ్వర్‌పల్లి గ్రామంలోని శ్రీ సీతారామ భద్ర క్షేత్రం ఆలయ నిర్మాణానికి



ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాదాత తిమ్మ య్యగారి సుభాష్ రెడ్డి, రజిని దంపతులు రూ. 3,65,111 భారీ విరాళాన్ని అందించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి దంపతులను ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మద్ది చంద్రకాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఆలయ నిర్మాణానికి ఉదారంగా విరాళం అం దించిన సుభాష్ రెడ్డి, రజిని దంపతులు దాతృత్వానికి ప్రతీకగా నిలిచారని కొనియాడారు. ఈ కుటుంబంపై శ్రీ సీతారామ భద్ర క్షేత్ర స్వామివారి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో చుక్కాపూర్ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం చైర్మన్ శనిగరం కమలాకర్ రెడ్డి, అంకం రాజు పాటిల్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు దళారులను నమ్మవద్దు

ఇన్చార్జి ఏ.వో ప్రకాష్



ధర్మారం(సింగిడి): వ్యవసాయ శాఖ ఆధ్వ ర్యంలో మండలం లోని పలు గ్రామాలు దొంగతుర్తి, రామ య్యపల్లె లో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించి వరి పంటను సాగు చేస్తున్నరైతులకు పలు సూచనలు చేశారు. ఈ సంద ర్భంగా మండల వ్యవసాయ అధికారి కే. ప్రకాష్ మాట్లా డుతూ రైతులు తమ వరి సన్న వడ్ల అమ్మకం విషయం లో అప్రమత్తముగా ఉండి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్ కి 2461 రూపాయలు బోనస్ 500 తో కలిపి 2961విక్రయించి, గిట్టుబాటు ధర పొందాలని సూచిం చారు.రైతులు తమ కష్టానికి తగిన ఫలితం పొందాలంటే దళారుల మాటలు నమ్మి తక్కువ ధరలకు పంట ఉత్పత్తులను ఎట్టి పరిస్థితుల్లో విక్రయించవద్దని, మార్కెట్‌లో పంటలకు లభిస్తున్న ధరలపై అవగాహన కలిగి ఉండాలని తెలియజ ేసాడు. అలాగే పంట ఉత్పత్తుల విక్రయాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, దళారుల చేతిలో మోసపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని రైతులకు సూచించడమైన ది.రైతులు తమ పంట ఉత్పత్తులను సరైన ధరకు విక్రయించుకుని ఆర్థికంగా లాభపడాలని, వ్యవసాయ శాఖ అందించే సూచనలు, సేవలను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ వినీత్, రైతులు పాల్గొన్నారు.

పత్తి కొనుగోలులో రైతులు జాగ్రత్తలు పాటించాలి

ఎల్‌నినో ప్రభావంతో యాసంగిలో ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలి
రైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన





భీమదేవరపల్లి (సింగిడి): పత్తి విక్రయాల సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు పాటిస్తూ, పంట నాణ్యత విషయంలో అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచించారు. మరోవైపు ఎల్‌నినో ప్రభా వంతో యాసంగి సీజన్‌లో భూగర్భ జలాలు తగ్గే అవకాశం ఉండటంతో, వరి సాగుకు బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి పంటలను సాగు చేయాలని రైతులకు సలహాలు ఇచ్చారు. ఈ మేరకు గురువారం భీమదేవరపల్లి మండలం లోని గట్లనర్సింగాపూర్, కొత్తపల్లిరైతు వేదికల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు అవగాహన కార్యక్ర మాలు నిర్వహించారు.

పత్తి కొనుగోలుపై అవగాహన

గట్లనర్సింగాపూర్ రైతు వేదికలో నిర్వహించిన కార్యక్ర మంలో పత్తి కొనుగోలు సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పత్తి నాణ్యత, విక్రయాల సమయంలో పాటిం చాల్సిన నిబంధనలపై అవగాహన కల్పించారు. ఎల్‌నినో ప్రభావం కారణంగా యాసంగిలో భూగర్భ జలాల లభ్యత తగ్గితే విద్యుత్ ఉత్పత్తి, సరఫరాపై ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని వివరించారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి వినియోగాన్ని తగ్గిస్తూ ఆరుతడి పంటల సాగుకు మొగ్గు చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గట్లనర్సింగాపూర్ సర్పంచ్ బొల్లంపల్లి అజయ్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి సంతోష్ పాల్గొన్నారు.

ఆరుతడి పంటల సాగుపై దిశానిర్దేశం

కొత్తపల్లి రైతు వేదికలోనూ ఇదే అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. పత్తి కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలతో పాటు యాసంగిలో నీటి లభ్యతను బట్టి పంటల ఎంపిక చేసుకోవాలని సూచించారు. వరి సాగుకు అధిక నీరు అవసరమయ్యే నేపథ్యంలో ప్రత్యామ్నాయంగా ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటి వనరులను పొదుపుగా వినియోగించుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎలకతుర్తి మార్కెట్ కమిటీ వైస్ చైర్‌పర్సన్ బొక్కల ప్రవంతి రెడ్డి, వ్యవసాయ అధికారి పద్మ, మార్కెట్ కమిటీ సభ్యులు, సైనగర్ సర్పంచ్ మేకల వెంకన్న, క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారులు క్రిసొలైట్, నాగరాజు, కమలహాసన్, అరవింద్, మౌనికతో పాటు వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

'ఖేత్ బచావో అభియాన్'పై అవగాహన

రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగానికి సంబంధించిన అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ పథకంగా పేర్కొన్న 'ఖేత్ బచావో అభియాన్' గురించి కూడా ప్రస్తావించారు. ఈ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించినట్లు నిర్వాహ కులు తెలిపారు. వాతావరణ పరిస్థితులు, నీటి లభ్యతను ముందుగానే అంచనా వేసుకొని పంటల ఎంపికలో తగిన నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకోవచ్చని, నీటి వనరులను సంరక్షించుకోవచ్చని ఈ సందర్భంగా రైతులకు సూచించారు.

వడ్ల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి: గద్దల రమేష్



హుస్నాబాద్,(సింగిడి):అక్కన్నపేట మండలంలోని ప్రతి గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి దళారుల దోపిడీ నుంచి రైతులను ఆదుకో వాలని బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి, మాజీ సర్పంచ్ గద్దల రమేష్ డిమాండ్ చేశారు. ఎల్‌నినో ప్రభావం నేపథ్యంలో రైతుల ను ఆదుకునేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టడంలో విఫలమైందని, రైతులకు సక్రమంగా విద్యుత్ సరఫరా చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని ఆరోపించారు. అష్టకష్టాలు పడి సాగు చేసిన పంటలో ఎండిపోయిన వరిని వదిలి మిగిలిన పంటనైనా రైతులు కోసుకుం టున్నారని, అయినప్పటికీ వరికోతలు ప్రారంభమైనా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోవడం శోచనీయ మన్నారు. గతంలో కొనుగోలు కేంద్రాలు లేక దళారులకు ధాన్యం విక్రయించి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించి అక్కన్నపేట మండలంలోని ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. లేనిపక్షంలో హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని గద్దల రమేష్ హెచ్చరించారు.

ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన



బిక్కనూర్,(సింగిడి):బిక్కనూర్ పట్టణంలో ఇంది రమ్మ ఇళ్ల నిర్మాణానికి సర్పంచ్ బాల్యాల రేఖ సుదర్శన్, ఉప సర్పంచ్ దుంపల మోహన్ రెడ్డి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారుల సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపట్టిన ఇంది రమ్మఇళ్ల పథకంలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ అందె దయాకర్ రెడ్డి, వార్డు సభ్యుడు సురేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యతోనే సామాజిక మార్పు సాధ్యం
స్వేరోస్ ములుగు జిల్లా అధ్యక్షుడు వావిలాల రవితేజ

ములుగు ప్రతినిధి, (సింగిడి): విద్య, సమానత్వం, సామాజిక చైతన్యమే స్వేరో ఉద్యమ ప్రధాన ఆశయాలని స్వేరోస్ ములుగు జిల్లా అధ్యక్ష డు వావిలాల రవితేజ అన్నారు. విద్య ద్వారానే సమాజంలో సామాజిక స్థితిగ తులు మారుతాయని పేర్కొన్నారు. ములుగు జిల్లా ఏటూరునాగారం మండలం లో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్య ద్వారానే సమా జంలో మార్పు సాధ్యమని నమ్మిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులను ఉన్నత లక్ష్యాల వైపు నడిపించేందుకు స్వేరో నెట ్‌వర్క్ కృషి చేస్తోందని రవితేజ తెలిపారు. విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసి, వా రిని ప్రపంచ స్థాయిలో రాణించేలా ప్రోత్సహించడమే తమ లక్ష్యమని పేర్కొ న్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో గురుకుల విద్యా వ్యవస్థ అభివృద్ధికి పునాదులు వేసి, అక్షరానికి దూరంగా ఉన్న అణగారిన, పేద వర్గాల విద్యాభి వృద్ధికి విశేష కృషి చేసిన ఘనత ఎస్ఆర్ శంకరన్‌కు దక్కుతుందని అన్నారు. పేద విద్యా ర్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు గురుకులాల ద్వారా ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీనియర్ స్వేరో నాయకులు వావిలాల కిషోర్ కుమార్, ఎంపెల్లి రాజు, మా మిడి రాజు, మా మిడి చింటూ, దీపక్ సాగర్, వావిలాల రామారావు, ఎంపెల్లి జాషువా, చిరం జీవి, పెద్దబోయిన చిరంజీవి, రెబ్బల లక్ష్మణ్, వావిలాల అనిల్ కుమార్, ఎండీ అసిఫ్, అల్లూరి అభిలాష్, కొమురం శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

మల్యాల పోలీసులను సన్మానించిన యువకులు



మల్యాల, (సింగిడి): ఇటీవల ప్రజలు ఘనంగా నిర్వహించుకున్న గణేష్ నవరాత్రి ఉత్సవాలు, బతుకమ్మ, దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించేందుకు ప్రజలకు అందుబాటులో ఉంటూ యువతను ప్రోత్సహిస్తూ ఎలాంటి అవంచనీయ సంఘటనలకు చోటు లేకుండా కృషిచేసిన మల్యాల ఎస్ఐ సందీప్, మరియు సిబ్బందికి తెలంగాణ ఉద్యమ విద్యార్థి నాయకులు మల్యాల రమేష్ ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందిని శాలువాతో సత్కరించారు. ఈ సంద ర్భంగా గణేష్, అలంకార్, రంజిత్, ప్రణేష్, అరుణ్, సురేష్, చందు, తదితరులు ఉన్నారు.

మల్లారం సర్పంచ్ మేకల రాజయ్య తండ్రి అప్పయ్య మృతి

అంత్యక్రియల్లో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



మల్హర్ (సింగిడి):మండలంలోని మల్లారం గ్రామ సర్పంచ్ మేకల రాజయ్య తండ్రి మేకల అప్పయ్య బుధవారం సాయంత్రం అనారోగ్యంతో మృతిచెందారు. గురువారం నిర్వహించిన ఆయన అంత్యక్రియల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.రాష్ట్ర ఐటీ, శాస నసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శీనుబాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఎడ్లపల్లి సర్పంచ్ జంగిడి శ్రీనివాస్ అంత్యక్రియలకు హాజరై అప్పయ్య పార్థివదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ మేకల రాజయ్య కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుం దని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు బండి స్వామి, కొండ రాజమ్మ, గడ్డం క్రాంతి, అబ్బినేని లింగస్వామి, కాంగ్రెస్ నాయకులు బొమ్మరమేష్‌రెడ్డి, రాజు నాయక్, మాజీ ఎంపీపీ మలహర్‌రావు యూత్ అధ్యక్షుడు మండల అధ్యక్షులు వార్డ్ మెంబర్స్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్‌కు చేరిన ఫ్లెక్సీల రగడ



ధర్మారం (సింగిడి):మండలంలో కిలవ నపర్తి గ్రామంలో దసరా ఉత్సవాలను పురస్కరించుకొని కొత్తూరు మహేందర్, మండల ఎంఆర్పిఎస్ జనరల్ సెక్రెటరీ మరియు కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీలను కొందరు గుర్తుతెలియని వ్యక్తులు చింపి వేయడం జరిగింది ఈ విషయమై కొత్తూరు మహేందర్ మరియు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈరోజు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ నా ఎదుగుదలను చూసి ఓర్వలేక నే ప్రతిపక్ష నాయకులు నా యొక్క ఫ్లెక్సీలను చింపివేశారని ఇది ఒక రకంగా కాంగ్రెస్ పార్టీ పైన అలాగే నా పైన దాడి జరిగినట్లుగా నేను భావిస్తున్నాను అని అన్నారు. దోషులను వెంటనే పట్టుకుని భవిష్యత్తులో ఇలాంటి చర్యలకు పాల్పడకుండా కఠినంగా శిక్షించాలని ఆయన పోలీసులను కోరారు. ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముడికందుల సురేష్ ఉపసర్పంచ్ మోతే కావ్య వెంకటస్వామి లక్ష్మీనం సింహస్వామి ఆలయ కమిటీ అధ్యక్షులు పోలు దాసరి సంతోష్ మాజీ సర్పంచ్ తార కొండయ్య, తదితరులు పాల్గొని, ఈ చర్యను తీవ్రంగా ఖండించారు.

బైక్ అదుపుతప్పి యువకుడు మృతి



ధర్మారం (సింగిడి):మండలంలోని కమ్మర్ ఖాన్ పేట గ్రామానికి చెందిన జవ్వాజి రాధాకృష్ణ , తన యొక్క పల్సర్ బైక్ (o+ 22 దీూా 2449) పైన తన స్నేహితుడు బుర్ర సాయి తో కలసి అబ్బాపూర్ గుడి వద్దకి వెళ్లి తిరిగి తన గ్రామానికి వస్తున్నక్రమంలో బైక్ అదుపుతప్పి రోడ్డు పై పడగ రాధాకృష్ణ చెవిలో ముక్కులో నుండి రక్తం కారు తుండగా అది గమనించి స్థానికులు సహాయంతో ఆసుపత్రికి తరలిస్తుం డగా మార్గమధ్యంలో చనిపోయాడనీ మరియు బుర్ర సాయి గాయాలతో బయట పడ్డాడ ని జవ్వాజి కనుకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎంబడి శ్రీకాంత్, తెలిపాడు.

తిమ్మాపూర్ గ్రామపంచాయతీ ప్రత్యేక సమావేశం...



ఆర్మూర్, (సింగిడి):నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ0 మోర్తాడ్ మండలంలోని తి మ్మాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గురువారం రోజున స్థానిక సర్పంచ్ పుప్పల నరేష్ అధ్యక్షతన పాలకవర్గ సభ్యులతో ప్రత్యేకంగా దేవి దుర్గామాత విగ్రహాల నిమజ్జ నోత్సవం, బతుకమ్మ నిమజ్జోత్సవం పై ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. గ్రామంలో ప్రశాంతంగా జరిగే లా ఈ సమావేశంలో చర్చించి పలు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా గ్రామంలో నెలకొన్న పలు సమస్యలపై, జరుగుతున్న అభివృద్ధి పనుల పై సమావేశం నిర్వహించి, నెలకొన్న సమస్యలపై అభివృద్ధి పరిచేందుకు స్థానిక జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరాలని తీర్మానించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో ఉప సర్పంచ్ తుపాకుల రాజేందర్ గౌడ్, పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి, కారోబార్, తదితరులు, పాల్గొన్నారు.

రెడ్‌క్రాస్ జిల్లా తొలి సమావేశంలో కలెక్టర్

జూనియర్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి
మానవత్వానికి మరో రూపం రెడ్ క్రాస్ సొసైటీ..
జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్,(సింగిడి):ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా తొలి మేనేజింగ్ కమిటీ సమావేశాన్ని గురువారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధ్యక్షతన నిర్వహించనైనది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సామాజిక సంక్షేమ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని వారు పేర్కొన్నారు. మానవత్వానికి మరో రూపం ఇండియన్ రెడ్‌క్రాస్ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీగా సేవా దృక్పథంతో పనిచేయాలని సూచించారు.ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రపం చవ్యాప్తంగా మానవతా విలువలకు, స్వచ్ఛంద సేవలకు ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ప్రతి పౌరుడు రెడ్‌క్రాస్ సభ్యత్వం తీసుకొని సమాజ సేవలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు.మహిళా, శిశు సంక్షేమం, వయోవృద్ధుల సంక్షేమ శాఖల సహకారంతో ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను విస్తృతంగా చేపట్టాలని సూచించారు.

వయోవృద్ధుల సంక్షేమానికి 'ప్రణామ్' కార్యక్రమం

వయోవృద్ధుల కోసం 'ప్రణామ్' కార్యక్రమం ద్వారా ఆహ్లాదకరమైన కార్యక్రమాలు నిర్వహించి, వారిలో మానసిక ఉల్లాసాన్ని పెంపొందించడంతోపాటు సామాజిక భాగస్వామ్యాన్ని ప్రోత్సహించాలని కలెక్టర్ తెలిపారు.జిల్లావ్యాప్తంగా రక్తదాన



శిబిరాలను విస్తృతంగా నిర్వహించాలని, పాఠశాలలు, కళాశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ విభాగాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.యువతలోమాదకద్రవ్యాల దుష్ప్రభావాలపై అవగాహన కల్పిం చేందుకు నషా ముక్త్ భారత్ మాదకద్రవ్య రహిత వరంగల్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అన్నారు.ఎల్‌నినో ప్రభావంతో నీటిలభ్యతకు ఎదురయ్యే సవాళ్లను దృష్టిలో ఉంచుకొని నీటి పొదుపు, సంరక్షణపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.అవసరంలో ఉన్న పేదలు, నిరుపేదలు, బాధితులకు రెడ్‌క్రాస్ సభ్యులందరూ సమన్వయంతో సేవలందించాలని పిలుపునిచ్చారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ వరంగల్ బేతి అశోక్ బాబు మాట్లాడుతూవరంగల్‌లో నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ భవన సముదాయంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా కార్యాలయానికి స్థలం కేటాయించాలని,ఎంజీఎం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రితోపాటు నర్సంపేట, వర్ధన్నపేట ప్రాంతాల్లో జనరిక్ మెడికల్ స్టోర్ల ఏర్పాటుకు అనుమతులు మంజూరు చేసి, అవసరమైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్‌ను కోరగా అందుకు కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో మేనేజ్‌మెంట్ కమిటీ నిర్ణయం మేరకు ఇ.వి. శ్రీనివాసరావును ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ వరంగల్ జిల్లా సలహాదారుగా ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. సమావేశంలో వరంగల్‌జిల్లా ఎగ్రగ్రీవంగా ఎంపిక చైర్మన్‌బేతి అశోక్‌బాబు, మేనేజింగ్‌కమిటీ పరిచయం చేసినారుహనుమకొండ రెడ్‌క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు, జిల్లా గౌరవ సలహాదారు ఇ.వి. శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ శానబోయిన రాజ్‌కుమార్, రాష్ట్ర పాలక మండలి సభ్యులు నాడెం శాంతికుమార్, కోశాధికారి బొల్లం శివ, జిల్లా పాలక మండలి సభ్యులు మండల పరశురాములు, తోట సంపత్ కుమార్, చొప్పరి సోమయ్య, కుసుమ సత్యనారాయణ, మామిడాల రమేష్ బాబు, మోతె తిరుపతిరెడ్డి, డా. గజవెల్లి రాజ్‌కుమార్, ముల్కప్రసాద్, వడ్డె రాజు తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ప్రశాంత్ రెడ్డి, ఇంటర్మీడియట్ అధికారి శ్రీధర్, సుమన్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వసంత, సహాయ కార్మిక శాఖ అధికారి భార్గవ్‌తోపాటు వివిధ శాఖల అధికారులు హాజరయ్యారు.ప్రజల ఆరోగ్యం, రక్తదానం, విపత్తుల సమయంలో సహాయక చర్యలు, సామాజిక సంక్షేమం వంటి రంగాల్లో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ సేవలను మరింత విస్తరించేందుకు ప్రభుత్వ శాఖలు, రెడ్‌క్రాస్ ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని ఈ సమావేశంలో నిర్ణయించారు..

యోగా సాధనతో క్షణికావేశానికి చెక్!



బోర్లగూడెంలో యోగా వికాస ఆధ్వర్యంలో అవగాహన

మహాముత్తారం, (సింగిడి): క్షణికావేశంలో నిర్ణయాలు తీసుకోకుండా మనస్సును ప్రశాంతంగా ఉంచుకోవడానికి యోగా సాధన ఎంతో దోహదపడుతుందని యోగా వికాస వ్యవస్థాపకులు వావిల్ల కిష్టయ్య అన్నారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా బోర్లగూడెం గ్రామంలో యోగా వికాస ఆధ్వర్యంలో యోగా సాధనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని యువతీ యువకులకు, ప్రజలకు యోగా వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. మానసిక ప్రశాంతత, ఆత్మనియంత్రణ పెంపొం దించుకోవడంతో పాటు



ఆవేశపూరిత నిర్ణయాలకు దూరంగా ఉండేందుకు యోగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ అజ్మీర ధరం సింగ్ సహకారం అందించారు. అనంతరం సర్పంచ్ ధరమ్ సింగ్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం వల్ల పర్యావరణానికి కలిగే నష్టాలను వివరించారు. బోర్లగూడెం గ్రామాన్ని ప్లాస్టిక్ రహిత గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ దిశగా త్వరలోనే అవసరమైన చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన గ్రామ ప్రజలకు యోగా వికాస వ్యవస్థాపకులు వావిల్ల కిష్టయ్య అభినందనలు తెలిపారు.

ఘనంగా కొమురం భీం జయంతి వేడుకలు

గూడూరు, (సింగిడి):మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మట్టేవాడ గ్రామంలో ఆదివాసీ పోరాట యోధుడు కొమురం భీం 125వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రప టానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ గూడూరు మండల అధ్యక్షుడు ముయ్యబోయిన వెంకన్న మాట్లాడుతూ.. కొమురం భీం 1901లో ప్రస్తుత తెలంగాణలోని ఆదిలాబాద్ ప్రాంతంలో గోండు గిరిజన కుటుంబంలో జన్మించారని తెలిపారు. ఆయనకు అధికారిక విద్య లేకపోయినా, జీవితంలో ఎదురైన అన్యాయాలు, గిరిజనులపై జరుగుతున్న దోపిడీ



ఆయనను పోరాట యోధుడిగా తీర్చిదిద్దాయని పేర్కొ న్నారు.'జల్, జంగల్, జమీన్' (నీరు, అడవి, భూమి) పై ఆదివాసీలకు హక్కులు కల్పించాలనే లక్ష్యంతో కొమురం భీం నిజాం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారని గుర్తుచేశారు. గిరిజనుల హక్కుల సాధన కోసం ఆయన చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ దొర బిజ్జా పొట్టయ్య, పటేల్ రేగ వెంకటేశ్వర్లు, మండల పీసా మొబిలైజర్ ఆగబోయిన సమ్మయ్య, పీసా కార్యదర్శి బిజ్జా నరసయ్య, ఆదివాసీ ఉపాధ్యాయులు రేగ పాపారావు, పూణెం భద్రయ్య, ముయ్యబోయిన వెంకన్న, రేగ వెంకన్న, రేగ సురేందర్, మేడ కళా వెంకట్, బిజ్జా రణధీర్, సోలం ప్రవీణ్, ఐలబోయిన భూపతిరావు, బొడ్డు రాములు, పూణెం సుధాకర్, శ్రీపతిరావు, పెనక అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పండుగ సాయన్న, కొమరం భీమ్ జయంతి వేడుకలు

భీమదేవరపల్లి (సింగిడి):అణగారిన వర్గాల హక్కులు, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం కోసం పోరాడిన వీర యోధులు పండుగ సాయన్న, కొమరం భీమ్ ఆశయాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కుల అనిల్ యాదవ్ పిలుపునిచ్చారు. భీమదేవరపల్లి మండల యువజన కాంగ్రెస్ అధ్యర్యంలో ముల్కనూర్ అంబేద్కర్ కూడలిలో గురువారం పండుగ సాయన్న, కొమరం భీమ్ జయంతి ఉత్స వాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. సమాజంలో అణచివే తకు గురైన వర్గాల హక్కుల పరిరక్షణ, ఆత్మగౌరవం, సమానత్వం కోసం వారు సాగించిన పోరాటాలను స్మరించుకున్నారు. వారి త్యాగాలు, పోరాటాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని నాయకులు పేర్కొ న్నారు. ఈ సందర్భంగా జక్కుల అనిల్ యా దవ్ మాట్లాడుతూ, మహనీయుల పోరాట స్ఫూర్తిని యువతలో నింపుకొని, కులమత భేదాలు లేని సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సామాజిక న్యాయం సాధనకు, అణగారిన వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని సూచించారు.కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉషాకోయిల ప్రకాష్, బొజ్జపురి అశోక్ ముఖర్జీ, ఆదరి రవీందర్, పొన్నాల మురళి, డబ్బా శంకర్, శ్రీరామోజు సమ్మయ్య, మాడుగుల గోపి, కాసగోని బాలకృష్ణ, తల్లా సదానందం, వెంకన్న, మాడుగుల కొమురయ్య, పూర్ణచందర్, వొల్లాల రమేష్, కిషోర్, తాకిల్ పాషా, పొన్నాల మధుసూదన్ రెడ్డి, కూన దేవరాజు, బొల్లంపల్లి షెడ్రక్, సదానందం, మొండయ్య, మాడుగుల యాదగిరి, సికా



ప్రభాకర్, నాగరబోయిన నాగరాజు తదితరులు పాల్గొన్నారు.సర్పంచులు మేకల వెంకన్న, డప్పు శ్రీనివాస్, కాలేరు శ్రవణ్‌తో పాటు యువజన కాంగ్రెస్ నాయకులు పోగు ల శ్రీకాంత్, గుడికందుల రాజు, మాడుగుల చింటూ, బొల్లంపల్లి రంజిత్, చిలుకూరి నితిన్, నిఖిల్, ఎల్దీ వినోద్, రాకేష్, అజయ్, రెనా ప్రవీణ్ పాల్గొన్నారు. మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు ఆదరి స్వప్న, అన్నపూర్ణమ్మ, శోభతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

మెట్‌పల్లి వ్యాన్ అసోసియేషన్‌కు కొత్త సారథి

నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ హుస్సేన్ (మోయిన్) ఎంపిక



మెట్ పల్లి (సింగిడి):మెట్‌పల్లి వ్యాన్ అసోసి యేషన్ నూతన అధ్యక్షుడిగా మహమ్మద్ హుస్సేన్ (మోయిన్) ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన అధ్యక్షుడి నాయకత్వంలో అసోసియేషన్ మరింత అభివృద్ధి సాధించాలని సభ్యులు ఆకాంక్షించారు. వ్యాన్ యజమా నులు, డ్రైవర్లు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేయడంతోపాటు సభ్యుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇవ్వాలని పలువురు అభిప్రాయప డ్డారు. అసోసియేషన్ సభ్యుల మధ్య ఐక్యతను పెంపొందిస్తూ, పరస్పర సహకారంతో ముందుకు సాగాలని సూచించారు. వ్యాన్ రంగానికి సంబంధించిన సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాలని కోరారు.మోయిన్ అధ్యక్షుడిగా ఎంపిక కావడంతో అసోసి యేషన్ సభ్యుల్లో హర్షం వ్యక్తమైంది. ఆయన నాయ కత్వంలో సభ్యుల ప్రయోజనాల పరిరక్షణకు, అసోసియేషన్ బలోపే తానికి కృషి జరగాలని పలువురు ఆకాంక్షించారు.

టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడుకి దసరా శుభాకాంక్షలు తెలిపిన జిల్లా నాయకులు



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి):టీఎన్జీవో కేంద్ర కార్యాలయంలో ఎంప్లాయిస్ జేఏసీ రాష్ట్ర చైర్మన్, టీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షులు మారం జగదీశ్వర్ ని, రాష్ట్ర అసోసియేట్ అధ్య క్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్ ని, రాష్ట్ర కోశాధికారిని ఉమాదేవిని నిజామాబాద్ టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు నాశెట్టి సుమన్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దసరా పండుగను పురస్కరించుకుని జంబి ఆకు అందజేసి, దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జిల్లా ఉద్యోగుల సమస్యలపై చర్చించారు. రాష్ట్ర చైర్మన్ ను కలిసిన వారిలో జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, వీరితో పాటు టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, జిల్లా కోశాధికారి నిరంజన్ గౌడ్ తదితరులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

ఎంపీని సన్మానించిన రెడ్ క్రాస్ సొసైటీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్..

ఆర్మూర్, (సింగిడి): ఇందూరు రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికలలోగెలవడమే కాకుండా రాష్ట్రకౌన్సిల్‌మెంబర్ గా నియమించినందుకు ప్రముఖ న్యాయవాది, రెడ్ క్రాస్ సొసైటీ కౌన్సిల్ మెంబర్ జె స్సు అనిల్ కుమార్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ఎంపీ ధర్మపురి ప్రత్యేక శు భాకాంక్షలు తెలియజేశారు.జిల్లా కేంద్రంలో గల భారతీయ జనతా పార్టీ కార్యా లయంలో గురువారం జిల్లా బిజెపి పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిజామాబాద్ జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ విచ్చేసి పదాధికారులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం దసరా పర్వదిన శుభ సందర్భంగా జిల్లా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల వేసి, శాలువలు కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం ఎంపీ ధర్మపురి అరవింద్ చేతుల మీదుగా నోటు



పుస్తకాలు, పెన్నులు అందజేశారు. రాబోయే కాలంలో రెడ్ క్రాస్ సొసైటీ సేవలు పల్లె పల్లెకు విస్తరించాలని, యువకులలో రక్తదానం యొక్క ఉద్దేశాన్ని తెలియజేయాలని, దీనికై కళాశాలలో, విద్యాలయాలలో అవగాహన సదస్సులను నిర్వహిం చాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పసుపు బోర్డు జాతీయ చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ కులాచారి, బిజెపి జిల్లా ప్రధాన



కార్యదర్శి, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ పోతంకర్ లక్ష్మీనారాయణ, బిజెపి జిల్లా కార్యదర్శి సంఘం అనిల్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకరి రంగన్న, దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి పులి యుగంధర్, బిజెపి ఆర్మూర్ మండల ప్రధాన కార్యదర్శి అంకాపూర్ నరేష్ చారి, ఐడియా సాగర్, కృష్ణ గౌడ్, మోహన్ రెడ్డి, బుచ్చన్న తదితరులు పాల్గొన్నారు.

దుర్గామాత విగ్రహాలు, బతుకమ్మల నిమజ్జనాలకు ఏర్పాట్లు పూర్తి

ఆర్మూర్, (సింగిడి):బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామంలో గల ముసలమ్మ చెరువు వద్ద దేవి దుర్గామాత విగ్రహాల నిమజ్జోత్సవం, బతుకమ్మ నిమజ్జోత్సవం పురస్కరించుకొని ఏర్పాట్లు చేశారు. సర్పంచ్ భోగ నిత్యానంద్, స్థానిక కార్యదర్శి సైపుద్దున్, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు ఎలా రమేష్, పలువురు, సజావుగా నిమజ్జనం జరిగేలా చెరువు ప్రాంతంలో బ్లేడ్ ట్రాక్టర్ తో చదును చేయించి, మొరం మట్టి పోయించి, వీధి దీపాలు ఏర్పాటు చేసి నిమజ్జనం ప్రశాంతంగా జరిగేలా సౌకర్యాలు కల్పించారు.



డీజేలకు స్వస్తి.. సంప్రదాయ డప్పు వాయిద్యాలకే ప్రాధాన్యం

పండుగలు, ఉత్సవాల్లో డప్పు వాయిద్యాలతోనే వేడుకలు నిర్వహించాలి



బిక్కనూర్,(సింగిడి):గ్రామాల్లో జరిగే పండుగలు, ఉత్సవాలను సంప్రదాయ డప్పు వాయిద్యాలతో నిర్వహించాలని కోరుతూ వివిధ మండలాల డప్పు కళాబృందాల నాయకులు పోలీసు అధికారులతో సమావేశం నిర్వహించారు. బిక్కనూర్ సీఐ జగడం నరేష్, ఎస్ఐ అనిల్ సమక్షంలో జరిగిన ఈ సమావేశంలో రాజంపేట, దోమకొండ, బీబీపేట మండలాలకు చెందిన డప్పు కళాకారులు, నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రా మాల్లో జరిగే పండుగలు, జాతరలు, ఇతర ఉత్సవాల్లో డప్పు వాయిద్యాలకు ప్రాధాన్యం కల్పిం చాలని, డీజేలను నిషేధించేలా చర్యలు తీసుకోవాలని నాయకులు పోలీసు అధికారులను కోరారు. సంప్రదాయ కళలను ప్రోత్సహించడంతో పాటు డప్పు కళాకారులకు ఉపాధి అవకా శాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శంకర్, లక్ష్మణ్, నడుపుల రామస్వామి మాదిగతో పాటు వివిధ మండలాల డప్పు కళాబృందాల నాయకులు పాల్గొన్నారు.

ప్రభాతనవ సింగిడి ప్రతి రంగూ ఓ నిజం
Singidi
శనివారం 24-10-2026

ఘనంగా పండుగ సాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలు

తొర్రూరు (సింగిడి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణంలోని స్థానిక అతిథి గృహంలో పండుగసాయన్న ముదిరాజ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడుచిల్లా సహదేవ్ ఆదేశాల మేరకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆలువాల సోమయ్య,మండల ప్రధాన కార్యదర్శి గంధం చంద్రమూర్తి, మండల కార్యదర్శి పులుగుజ్జమహేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పండుగ సాయన్నచిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ముదిరాజ్ సంఘం నాయకులు మాట్లాడుతూ.. పండుగ సాయన్న పేద ప్రజల పక్షాన నిలిచి, అప్పటి సమాజంలో నెలకొన్న అన్యాయాలు, దోపిడీ, ఆధిపత్యధోరణులకు వ్యతిరేకంగా పోరాడిన ధైర్యశాలి అని కొనియాడారు. సంపద, అధికారంకొందరి చేతుల్లోనే కేంద్రీకృతమై, పేద ప్రజలు అనేక ఇబ్బందులుఎదుర్కొంటున్న కాలంలో సాయన్న అణగారిన వర్గాలకు అండగా నిలిచారనిపేర్కొన్నారు. పేదల కష్టాలను తన కష్టాలుగా భావించి, వారికి సహాయం చేయడమేలక్ష్యంగా ముందుకు సాగిన ప్రజా వీరుడిగా ఆయనకు చరిత్రలో ప్రత్యేక స్థానంఉందన్నారు. పండుగ సాయన్నను తెలంగాణ ప్రజలు పేదల పాలిట ఆశాజ్యోతిగా, తెలంగాణరాబిన్‌హుడ్‌గా గుర్తుంచుకుంటారని నాయకులు తెలిపారు. అన్యాయాన్నిఎదిరించే ధైర్యం, పేదలకు అండగా నిలిచే గుణం, సమాజంలో సమానత్వం ఉండాలనేఆకాంక్ష ఆయన జీవితంలో కనిపిస్తాయని అన్నారు. ఆయన పోరాటం కేవలం ఒక వ్యక్తిపోరాటం మాత్రమే కాదని, అణగారిన వర్గాల ఆత్మగౌరవానికి, సామాజిక న్యాయానికిప్రతీకగా నిలిచిందని పేర్కొన్నారు. పండుగ సాయన్న చేసిన పోరాటాలు, ప్రజలకు అందించిన సేవలు నేటి యువతకుస్ఫూర్తిదాయకమని నాయకులు అన్నారు. సమాజంలో ఎక్కడ అన్యాయం జరిగినాప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకోవాలని, పేదలు, బలహీన వర్గాల అభ్యున్నతికిప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని



పిలుపునిచ్చారు. ఆయన ఆశయాలను ముందుకుతీసుకెళ్లడం, ఆయన చరిత్రను భావితరాలకు అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అనిస్పష్టం చేశారు. చరిత్రలో మరుగునపడిన ప్రజా వీరుల జీవితాలను వెలుగులోకి తీసుకురావాల్సినఅవసరం ఉందని, పండుగ సాయన్న వంటి మహనీయుల పోరాటాలను పాఠ్యాంశాల్లోనూ,ప్రజా కార్యక్రమాల్లోనూ ప్రస్తావించడం ద్వారా యువతకు వారి సేవలను పరిచయంచేయవచ్చని అభిప్రాయపడ్డారు. పండుగ సాయన్న జయంతి వేడుకలను నిర్వహించడంద్వారా ఆయన త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, సమాజంలో ఐక్యత, సేవాభావం,ఆత్మగౌరవం వంటి విలువలను పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కొత్తూరు బ్రహ్మయ్య ముదిరాజ్, గుంటుకవెంకటేష్ ముదిరాజ్, కొండా వెంకన్న ముదిరాజ్, భాషబోయిన పూర్ణచందర్‌ముదిరాజ్, చాట్ల సతీష్, కాగు నవీన్ ముదిరాజ్, రెడ్డబోయిన దిలీప్‌ముదిరాజ్, పులుగుజ్జ మల్లయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



తొర్రూరు, (సింగిడి): తొర్రూరు డివిజన్ కేం ద్రంలోని 5వ వార్డు దుబ్బ తండాలో ఉన్న శ్రీఅభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దసరాపండుగ సందర్భంగా శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ ప్రాంగణంలో నూతన కమిటీనిభక్తుల సమక్షంలో పాత కమి టీని రద్దు చేసి నూతన కమిటీని ఎన్నుకు న్నారు.మాజీచైర్మన్ బాలాజీ తీర్మానం పెట్టగా అందుకు సభ ఏకగ్రీ వంగాఆమోదం తెలిపారు.ఆలయ కమిటీ చైర్మన్ గా ధారావత్ శంకర్ (డివో), ప్రధాన కార్యదర్శిగాధారావత్ జై సింగ్ నాయక్, కోశాధికారిగా భూక్యా హేమంత్ కుమార్, వైస్‌చైర్మన్లుగా ధరావత్ నెహ్రూ టీచర్, భూక్య శ్రీనివాస్ లను ఏకగ్రీవంగాఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ చైర్మన్ మాట్లాడుతూ ఆలయఅ భివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. భవిష్యత్తులో మన తండాప్రజలు, గుడికి ఆర్థిక సాయం చేస్తున్న సభ్యులకు మరియు కొత్త కమిటీకిసహకరించిన ప్రతి సభ్యులకు కొత్త కమిటీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

బుర్ర సతీష్‌ను ముఖ్యమంత్రి సన్మానించారు

బెజ్జంకి, (సింగిడి): బహుజన వీరుడు పండుగసాయన్న 174వ



జయంతి ప్రభుత్వం అధికారంగా నిర్వహి స్తున్న సందర్భంగా బెజ్జంకి మండలం గుండారం కు చెందిన ప్రముఖ కవి గాయకుడు రాసిన పండుగ సాయన్న పాటను ఈ రోజు రవీంద్రభారతిలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవిష్క రించారు,బుర్ర సతీష్ ను అభినందించారు,ఈ కార్యక్రమంలో మంత్రులు పొన్నం ప్రభాకర్,వాకిటి శ్రీహరి తదితర నాయకులు పాల్గొన్నారు,

భవన నిర్మాణ కార్మికుల సంఘం ఆధ్వర్యంలో దసరా అలయ్ బలయ్



నిజామాబాద్ ప్రతినిధి, (సింగిడి): తెలంగాణ భవన నిర్మాణ కార్మి కుల సంఘం ఆధ్వర్యంలో దసరా పండుగను పురస్కరించుకుని అలయ్ బలై కార్యక్రమాన్నిజిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి 14 రంగాలకు చెందిన కార్మిక సంఘాల అధ్య క్షులు, కార్యదర్శులు, కార్యవర్గ సభ్యులు హాజరై ఒకరికొకరు దసరా శుభాకాం క్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పెంచాల వేణు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న స మస్యల పరిష్కారం కోసం తన వంతుగా నిరంతరం పోరాటం చేస్తానని తెలి పారు. కార్మికుల హక్కుల పరిరక్షణకు, వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా నని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేస్త్రి సంఘం అధ్య క్షులు కల్లెడ గంగాధర్, కార్యదర్శి రామాంజనేయులు, కోశాధికారి అరీఫ్ పాల్గొ న్నారు. అనంతరం నూతనంగా ఏర్పాటు చేసిన గోవా కట్టుట సంఘం కార్యవ ర్గాన్నినియమించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులుగా తమ్మల చిలకయ్య (శీను), ఉపాధ్యక్షులుగా గుడుమల భాను, కోశాధికారిగా పిల్లి తిరుమల్లయ్య, కార్యదర్శిగా పిల్లి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎలక్ట్రీషియన్ సంఘం అధ్యక్షులు రమేష్, మేస్త్రి సంఘం కార్యవర్గ సభ్యులు పెంచాల శ్రీనివాస్, ప్రభాకర్, బాబూరావు షిండే, కూన గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం కార్మికుల మధ్య ఐక్యతను, పరస్పర సహకారాన్ని మరింత బలోపేతం చేసేలా విజయవంతం చేశారు.

అమ్మవారి కలశంతో ఆధ్యాత్మిక ఆనందం..

పెండ్యాల మహేష్‌కు అపూర్వ గౌరవం!

లింగాపూర్‌లో తొలిసారిగా దుర్గామాత మండపం ఏర్పాటు.. విగ్రహ దాతగా అవకాశం కల్పించిన యువతకు కృతజ్ఞతలు

భక్తి భావాన్ని పెంపొందించిన నవరాత్రి ఉత్సవాలు..

అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరికీ సుఖసంతోషాలు కలగాలని ఆకాంక్ష

గోదావరిఖని, (సింగిడి): భక్తి భావానికి ఆధ్యాత్మిక అనుభూతి తోడైతే కలిగే ఆనందం మాటల్లో వర్ణించలేనిదని డీసీసీ అధికార ప్రతినిధి, పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పెండ్యాల మహేష్ అన్నారు. రామగుండం నియోజకవర్గంలోని లింగాపూర్ గ్రామంలో తొలిసారిగా ఏర్పాటు చేసిన దుర్గామాత మం డపంలో విగ్రహ దాతగా తనకు అవకాశం కల్పించడంతో పాటు, నవరాత్రి ఉత్సవాల అనంతరం అమ్మవారి పవిత్ర కలశాన్ని అందజేయడం తనకు ఎంతో ఆనందాన్ని, ఆధ్యాత్మిక బలాన్ని అందించిందని పేర్కొన్నారు. లింగా పూర్ గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ సభ్యులు ఐక్యం గా ముందుకొచ్చి తొలిసారిగా దుర్గామాత మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని మహేష్ కొనియా డారు. యువత ఆధ్యాత్మిక కార్యక్రమాలకు ప్రాధాన్య తనిస్తూ సంప్రదాయాలను కొనసాగించడం సమాజానికి



స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అమ్మవారి విగ్రహ దాతగా సేవ చేసే అవకాశం కల్పించడం తనకు లభించిన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు.దుర్గామాత నవరా త్రి ఉత్సవాల్లో భాగంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, బ్రాహ్మణుల మంత్రోచ్ఛారణల మధ్య పవిత్ర కార్యక్రమాలను నిర్వహించారు. పూజారి గోవర్ధన్ శాస్త్రి ఆధ్వర్యంలో పూజలు ముగిసిన అనంతరం అమ్మవారి కలశాన్ని పెండ్యాల మహేష్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఛత్రపతి శివాజీ యూత్ కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి గౌరవించారు. ఈ అపూర్వ అనుభూతి తనకు ఎప్పటికీ గుర్తుండిపోతుందని మహేష్ ఆనందం వ్యక్తం చేశారు.దుర్గామాత నవరాత్రి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించి, తనకు ఈ



ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కల్పించిన ఛత్రపతి శివాజీ యూత్ లింగాపూర్ కమిటీ సభ్యులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భక్తుల సహకారం, యువత ఐక్యతతో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు.దుర్గామాత ఆశీస్సులు లింగాపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంత ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఇంటా సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌభాగ్యాలు వెల్లివిరియాలని అమ్మవారిని ప్రార్థించినట్లు పెండ్యాల మహేష్ వెల్ల డించారు.ఈ కార్యక్రమంలో పెండ్యాల మహేష్, పూజారి గోవర్ధన్ శాస్త్రి, ఛత్రపతి శివాజీ యూత్ లింగాపూర్ కమిటీ సభ్యులు పులి శివగౌడ్, సృజన్, వంశీ, పులి శ్రీనివాస్ తదితరులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రుల్లో డీఎంహెచ్ఓ ఆకస్మిక తనిఖీలు..

నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

కాటారం, (సింగిడి): ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్య సేవలు, రోగుల భద్రత, నిబంధనల అమలుపై వైద్య ఆరోగ్య శాఖ దృష్టి సారించింది. ఇందులో భాగంగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. మధుసూదన్ గురువారం కాటారం మండల కేంద్రంలోని ఆరు ప్రైవేట్ ఆసుపత్రులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాలాజీ, శ్రీ లక్ష్మీ, సాయి, రఫీ, సురేష్, రాజరాజేశ్వరి ఆసుపత్రులను సంద ర్శించి, పలు అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

రికార్డులపై ప్రత్యేక పరిశీలన

ఆసుపత్రుల క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ చట్టం రిజిస్ట్రేషన్లు, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణ, అగ్ని ప్రమాద నివారణ ఏర్పాట్లు, రికార్డుల నిర్వహణ తీరును తనిఖీ చేశారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు నిబంధనలకు అనుగుణంగా ఉండాలని సూచించారు.

రోగులకు అందుబాటులో ధరల పట్టిక



ప్రతి ఆసుపత్రిలో రిజిస్ట్రేషన్ ధ్రువీకరణ పత్రాన్ని తప్పనిసరిగా ప్రదర్శించాలని, చికిత్స రుసుములు, వివిధ వైద్య సేవల ధరల పట్టికను రోగులకు స్పష్టంగా కనిపించేలా ఏర్పాటు చేయాలని డా. మధుసూదన్ ఆదేశించారు. అగ్ని ప్రమాదాలను నివారిం చేందుకు ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచు కోవాలని సూచించారు. అర్హత కలిగిన వైద్యులు మాత్రమే ఓపీ సేవలు అందించాలని, అనర్హులతో వైద్యం చేయించరాదని స్పష్టం చేశారు.

నిబంధనల ఉల్లంఘనపై కఠిన చర్యలు

రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతోపాటు



ఆసుపత్రుల నిర్వహణలో పారదర్శకత పాటించాలని డీఎంహెచ్ఓ సూచించారు. ప్రభుత్వ నిబంధనలను నిర్లక్ష్యం చేసే ఆసుపత్రులపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో ఎన్‌సీడీ కార్యక్రమ అధికారి డా. దేవేందర్, మాతా శిశు ఆరోగ్య కార్యక్రమ అధికారి డా. శ్రీదేవి, క్షయ నివారణ కార్యక్రమ అధికారి డా. సందీప్, ఆరోగ్య విస్తరణ అధికారి శ్రీదేవి, కాటారం స్థానిక వైద్యాధికారిణి డా. మౌనిక పాల్గొన్నారు.

సాహసమే శ్వాసగా... హిమాలయాల బాటలో 6,500 కి.మీ. కారు ప్రయాణం!

గూడూరు, (సింగిడి): సాహసమే శ్వాసగా.. ప్రకృతి అందాలను ఆస్వాదించడమే లక్ష్యంగా వరంగల్‌కు చెందిన దొమ్మటి భిక్షపతి తన సతీమణి దొమ్మటి చంద్రకళతో కలిసి హిమాలయ పర్వత ప్రాంతాల్లో సుమారు 6,500 కిలోమీటర్ల సుదీర్ఘ కారు ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. సవాళ్లతో కూడిన పర్వత మార్గాల్లో ధైర్యంగా ముందుకు సాగుతూ 12 రోజుల పాటు సాగిన ఈ సాహసయాత్రలో ఎన్నో ప్రకృతి అందాలను వీక్షించారు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం తలమడ్లలోని పీఎంశ్రీ జడ్పీ ఉన్నత పాఠశాలలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న దొమ్మటి భిక్షపతి, తన కారును స్వయంగా నడుపుతూ ఈ యాత్రను చేపట్టారు. 2026 అక్టోబర్ 10న ప్రారంభమైన వీరి ప్రయాణం అక్టోబర్ 21న ముగిసింది. ఈ సాహసయాత్రలో భాగంగా అరుణాచల్ ప్రదేశ్‌లోని బొండిలా, దిరాంగ్, సెల్లా పాస్, తవాంగ్‌తో పాటు చైనా సరిహద్దుకు సమీపంలోని భూంలా పాస్ ప్రాంతాలను సందర్శించారు. ఎత్తైన పర్వతాలు, మలుపులతో కూడిన కొండదారులు, ప్రకృతిరమణీయత నడుమ సాగిన ఈ ప్రయాణం సాహసం, పట్టుదల, ప్రకృతిపై ప్రేమకు నిదర్శనంగా నిలిచింది .సుదీర్ఘ దూరాన్ని స్వయంగా కారు



నడుపుతూ, తన భార్య చంద్రకళతో కలిసి యాత్రను పూర్తి చేయడం విశేషం. పర్యాటక ప్రాంతాలను సందర్శించడమే కాకుండా, కొత్త ప్రదేశాలను అన్వేషిస్తూ సాహస యాత్రల పట్ల తమకున్న ఆసక్తిని ఈ దంపతులు చాటిచె ప్పారు.వయసుతో సంబంధం లేకుండా సాహసయాత్రలు చేయవ చ్చని, సరైన ప్రణాళిక, ధైర్యం, పట్టుదల ఉంటే అనుకున్న లక్ష్యాలను సాధించవచ్చని ఈ ప్రయాణం చాటిచెబుతోంది. హిమాలయాల అందాలను వీక్షిస్తూ వేల కిలోమీటర్ల ప్రయాణాన్ని విజయవంతంగా పూర్తి చేసిన దొమ్మటి బిక్షపతి దంపతుల యాత్ర పలువురికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.

రైతులు ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు వేయాలి



కమలాపూర్,(సింగిడి): ఎలనినో ప్రభావం కారణంగా రాబోయే రబీ సీజన్ లో రైతులు ఆరుతడి పంటలు, కూరగాయల పంటలు వేసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర రైతులను కోరారు. ఎలనినో ప్రభావము పై రైతులకు అవగాహన కల్పించేందుకు,గురువారం వ్యవసాయ శాఖ భూమి సాగు సంరక్షణ అనే అంశంపై రాష్ట్రంలోని రైతులతో వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమం నిర్వహించారు.మండలంలోని గూడూరు రైతు వేదిక నుండి రైతులు, అధికారులుపాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రస్తుతం దేశములోఎలివినో ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు ఎక్కువగా పెరుగుతున్నాయని అన్నారు. మనమంతా కలిసి కట్టుగా ఈ ఎలనినో ప్రభావాన్నిఎదుర్కోవాలన్నారు.అందువలనరైతులు రబీసిజన్లో ఎక్కువనీరు ఉపయోగపడేవరి పంటను సాగు చేసి రైతులు ఆర్థికంగా నష్ట పోవద్దన్నారు. అలాగే వరి పంటకు బదులుగా



ఆరుతడిపంటలు, కూరగాయల పంటలను వేసుకోవాలనిరైతులకు సూచించారు.అదేవిధంగా పత్తి కోసుగోలు కేంద్రాలను వినియోగించుకోని మద్దతు ధరను పొందాలని రైతులను కోరారు .పంటల సాగు కోసం ప్రభుత్వం ఇచ్చే సలహాలు సూచనలు రైతులు పాటించి ప్రభుత్వానికి సహకారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి వేణు,వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఝాన్సీ రాణి ,మార్కెట్ సెక్రటరీ యాకయ్య ,మండల వ్యవసాయ విస్తరణ అధికారులు జయప్రకాష్ రెడ్డి, రహీం, ప్రశాంత్, తిరుపతి, సరిత. బాలసాని రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్లు సముద్రాల కృష్ణ, జనగానీ శివకృష్ణ, గట్టు శ్రీధర్, కిన్నెర కృష్ణమూర్తి, ఆకిన పెళ్లి బిక్షపతి, మిల్కూరు శ్రీనివాస్ ,పాక చంద్రమౌలి,బాషాబోయన రాజయ్య,పలువురు రైతులు,తదితరులు పాల్గొన్నారు.

కిష్టాపురంలో గుడుంబా తయారీపై పోలీసుల దాడి



10 లీటర్ల గుడుంబా స్వాధీనం.. 300 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

- తొర్రూరు ఎస్సై మహేందర్‌రెడ్డి

తొర్రూరు, (సింగిడి): మహబూబాబాద్ జిల్లా తొర్రూరు మండలం కిష్టాపురం గ్రామంలో అక్రమంగా గుడుంబాతయారు చేస్తున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు పోలీసులు దాడు లునిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా తయారు చేస్తున్న 10 లీటర్ల గుడుంబానుస్వాధీనం చేసుకోవడంతో పాటు, గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన సుమారు 300లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు.కిష్టాపురం గ్రామానికి చెందిన యెల్లమ్మ (60) నివాసంలో గుడుంబా తయారుచేస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు



అక్కడ తనిఖీలు చేపట్టారు. ఈసందర్భంగా అక్రమంగా తయారు చేసిన గుడుంబాను గుర్తించి స్వాధీనంచేసుకున్నారు. గు డుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకాన్ని ధ్వంసంచేశారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపట్టారు.గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా గుడుంబా తయారీ, విక్రయాలకు పాల్పడితే కఠినచర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అక్రమ మద్యం తయారీ, విక్రయాలవల్ల ప్రజల ఆరోగ్యానికి ప్రమాదం కలిగే అవకాశం ఉందని, ఇలాంటికా ర్యకలాపాలకు పాల్పడవద్దని సూచించారు. గ్రామాల్లో ఎక్కడైనా అక్రమ మద్యంతయారీ లేదా విక్రయాలు జరుగుతున్నట్లు సమాచారం తెలిస్తే పోలీసులకు తెలియజేయాలని కోరారు.

పేదల కోసం పోరాడిన వీరుడు పండుగ సాయన్న!

తెలంగాణ రాబిన్‌హుడ్‌గా చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన ప్రజా నాయకుడు

పండుగ సాయన్న జయంతి వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి, (సింగిడి): అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడుతూ, పేద ప్రజలకు అండగా నిలిచిన ధీరుడు పండుగ సాయన్నఅని పెద్దపల్లిజిల్లాకలెక్టర్ కోయ శ్రీహర్ష అన్నారు. సామాజిక అసమానతలు, దోపిడీకి వ్యతిరేకంగా పోరాడిన ఆయన ప్రజా పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. తెలంగాణ రాబిన్‌హుడ్‌గా పేరుగాంచిన పండుగ సాయన్న సేవలు, పోరాట గాథలు తెలంగాణ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని కొనియాడారు. గురువారం పండుగ సాయన్న జయంతి సందర్భంగా పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని, ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న జీవిత విశేషాలను, ప్రజల కోసం ఆయన సాగించిన పోరాటాలను స్మరించుకున్నారు.

దోపిడీ వ్యవస్థపై తిరుగుబాటు

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిజాం పాలన కాలంలో దొరలు, దేశ్‌ముఖ్‌లు, భూస్వాములు, సంపన్న వర్గాల దోపిడీకి వ్యతిరేకంగా పండుగ సాయన్న పోరాటం చేశారని తెలిపారు. ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ప్రజలకు అండగా నిలిచి, అణగారిన వర్గాల్లో ధైర్యాన్ని నింపారని పేర్కొన్నారు. సంపన్నుల ఆధీనంలోని ఆస్తులను పేదలకు పంచిపెట్టిన వ్యక్తిగా ప్రజల్లో గుర్తింపు పొందడంతో ఆయనకు తెలంగాణ రాబిన్‌హుడ్ అనే పేరు స్థిరపడిందన్నారు. పండుగ సాయన్న పోరాటం కేవలం సంపద పంపిణీకి మాత్రమే పరిమితం కాలేదని, ఆనాటి అధికార వ్యవస్థలోని ఆధిపత్య ధోరణులను ప్రశ్నిస్తూ ప్రజల హక్కుల కోసం ధైర్యంగా నిలబడ్డారని కలెక్టర్ వివరించారు. అణగారిన వర్గాలకు న్యాయం జరగాలని, సమాజంలో సమానత్వం నెలకొనాలని ఆయన చేసిన ప్రయత్నాలు ప్రజా చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని పేర్కొన్నారు.

భావితరాలకు స్ఫూర్తిదాయకం

ఆధిపత్య శక్తులైన దేశ్‌ముఖ్‌లు, కరణాలు, పటేళ్లు, భూస్వాముల కుట్రల నేపథ్యంలో పండుగ సాయన్న నిజాం ప్రభుత్వ హయాంలో హత్యకు గురయ్యారని ఆయన చరిత్రను కలెక్టర్ గుర్తుచేశారు. ప్రజల కోసం పోరాడిన నాయకులు ఎదుర్కొన్న సవాళ్లు, వారి త్యాగాలు సమాజానికి ఎప్పటికీ స్ఫూర్తినిస్తాయని అన్నారు. పేదల పక్షాన నిలిచి అన్యాయాన్ని ఎదిరించిన పండుగ సాయన్న ధైర్యసాహసాలను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.పండుగ సాయన్న వీరోచిత పోరాట గాథను జానపద కళాకారుడు దర్శనం మొగులయ్య 12 మెట్ల



కిన్నెరపై ఆలపిస్తూ ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని తెలిపారు. జానపద కళలు, గేయాల ద్వారా చారిత్రక పోరాటాలను భావితరాలకు అందించడం అభినందనీ యమన్నారు. తెలంగాణ చరిత్రలో ప్రజల కోసం పోరాడిన మహనీయుల జీవితాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, వారి ఆశయాలు, సామాజిక న్యాయ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డీఏస్సీ డీఓ రవీందర్, జిల్లా సహకార అధికారి శ్రీమాల, కలెక్టరేట్ ఏవో బండి ప్రకాష్, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు, బీసీ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

20ఏళ్ల కల రేవంత్ రెడ్డితో సాకారం

పాలాభిషేకం చేసిన ఎఫ్‌టిఈ అధికారులు



కొడంగల్, (సింగిడి): 20ఏళ్లుగా ఎదురు చూ స్తున్న ఎఫ్ టిఈ ల కలను సాకారం చేసినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉపాధి హామీ పథకం ఎఫ్ టి ఈ అధికారులు గురువారం కొడంగల్ లోని ఎంపిడిఓ కార్యాల యంలో పాలాభిషేకం చేశారు. దీంతో 3874 మంది ఉద్యో గులకు భరోసా ఏర్పడిందని సంతోషం వ్యక్తం చేస్తున్నారు. దసరా కానుకగా ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి గ్రాట్యుటీ మంజూరు చేస్తూ జీవో జారీ చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. గ్రాట్యుటీ మంజూరు చేయడంతో రిటైర్మెంట్ సమ యంలో పదేళ్ల సర్వీసు పూర్తి చేసుకున్న వారికి 10లక్షల రూపాయలు, పది నుంచి ముప్పై ఏళ్ల సర్వీస్ పూర్తి చేసుకున్నవారికి 16లక్షల రూపాయల గ్రాట్యుటీ అందుతుందనీ వారు పేర్కొన్నారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎపిడి సరళ,ఎంపిడిఓ ఉషశ్రీ, ఎపిఓ రాములు, వివిజి రాంజీ ఉద్యోగులు ఈసి,సిఓ టిఈఓ లు తదితరులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి హరీశ్ రావుకు దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



సంగారెడ్డి బ్యూరో, (సింగిడి): హైదరాబాద్‌లో మాజీ మంత్రివర్యులు, బీఆర్ఎస్ పార్టీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కు దసరా సందర్భంగా మీూా చింత ప్రభాకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనకు జమ్మి ఆకులు అందిం చి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆప్యా యంగా పలకరించుకుని, ఆలింగనం చేసుకుని పండుగ శు భాకాంక్షలు పరస్పరం తెలియజే సుకున్నారు.దసరా పం డుగ ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురా రో గ్యాలు, శాంతి, సౌభాగ్యాలను తీసుకురావాలని ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో సంగారెడ్డి నియోజకవర్గ నాయ కు లు, ప్రజా ప్రతినిధులు, కౌన్సిలర్ లు కార్యకర్తలు ఉన్నారు.

ఆమనగల్లు బస్టాండ్‌లో
ప్రయాణికుల భారీ రద్దీ

ఆమనగల్లు, (సింగిడి): దసరా పండుగ ముగి యడంతో ఆమనగల్లు పట్టణ కేంద్రంలోని బస్టాండ్‌లో ప్రయాణికుల రద్దీ భారీగా పెరిగింది. పండుగ సంబరాలు ముగించుకుని, దసరా సెలవులు పూర్తి కావడంతో ప్రజలు తిరిగి తమ గమ్యస్థానాలకు పయనమయ్యారు. పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వచ్చిన వారంతా ఒకేసారి తిరుగు ప్రయాణం కావడంతో బస్టాండ్ పరిసరాలు కిక్కిరి సిపోయాయి.ముఖ్యంగా హైదరాబాద్‌తో పాటు ఇతర సు దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు బస్సుల కోసం పెద్ద సంఖ్యలో వేచి ఉండటంతో బస్టాండ్‌లో తీవ్ర సందడి నెల కొంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా బస్సులు సరిపో కపోవడంతో, గమ్యస్థానాలకు చేరుకోవడానికి ప్రయా ణికు లు కొంత ఇబ్బందులు పడుతున్నట్లు తెలుస్తోంది. సెలవుల ముగింపు నేపథ్యంలో బస్టాండ్ ప్రాంగణమంతా ప్రయాణ ికుల కోలాహలంతో రద్దీగా మారింది.

కేటీఆర్‌కు మాజీ మంత్రి లక్ష్మారెడ్డి దసరా శుభాకాంక్షలు



జడ్చర్ల, (సింగిడి): దసరా పండుగను పురస్కరిం చుకుని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను మాజీ మంత్రి డాక్టర్ సి. లక్ష్మారెడ్డి మర్యాదపూ ర్వకంగా కలిశారు. కేటీఆర్ నివాసంలో జరిగిన ఈ భేటీలో ఆయనకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇరువురు పరస్పరం పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. దసరా పండుగ నేపథ్యంలో ఈ మర్యాదపూర్వక భేటీ జరిగింది.

ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు
మెరుగైన వైద్య సేవలు అందించాలి..

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష..
సుల్తానాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్..
వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించాలి..
మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉంచాలి...





సుల్తానాబాద్,(సింగిడి): పభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష వైద్యాధికారు లు, సిబ్బందిని ఆదేశించారు.గురువారం సుల్తానాబాద్‌లోని ప్రభుత్వ ఆసుప త్రిని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరి శీలించి, రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఔట్ పేషెంట్ (ఓపీ) సేవలు, మందుల నిల్వలు,వైద్యపరీక్షల నిర్వహణ,ఆసుపత్రిపరిసరాల పరిశు భ్రత తదితర అంశాలను సమీక్షించారు. ఈ సం దర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, వైద్యులు, వైద్య సిబ్బంది విధులకు నిర్దేశించిన సమయానికిహాజరై,విధులనుబాధ్యతాయుతంగా నిర్వహించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఓపీ సేవలను మరింత మెరుగుపరచాలని, రోగులకు సకాలంలో వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమై న చికిత్స అందించాలని ఆదేశించారు. రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సిన పరిస్థితులు తలె త్తకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

మందులు, వైద్య పరీక్షల కిట్లు అందుబాటులో ఉండాలి.....

ఆసుపత్రిలో అవసరమైన మందుల నిల్వలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, రోగులకు అవ సరమైన మందులు అందుబాటులో ఉండేలా ముందస్తుగా తగిన నిల్వలు సమకూర్చుకోవాలని ఆదేశించారు. మందుల వినియోగం, నిల్వల వివరాలను క్రమం తప్పకుండా నమోదు చేయా లని సూచించారు. అదేవిధంగా, రోగులకు అవస రమైన వైద్య పరీక్షలు నిర్వహించేందుకు పరీక్షల కిట్లను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలని, నిల్వలు తగ్గకముందే వాటిని సమకూర్చుకునేలా ప్రణాళిక రూపొందించుకోవాలని తెలిపారు.

ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలి..

ఆసుపత్రి ఆవరణ, రోగుల వేచిచూసే ప్రదేశాలు, వైద్య పరీక్షల గదులు, వార్డులు, శుభ్రంగా ఉం చాలని ఆదేశించారు. రోగులకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన వాతావరణం కల్పించాలని, వైద్య వ్యర్థాలను నిబంధనల ప్రకారం సురక్షితంగా తొలగించాలని సూచించారు. తాగునీరు, పారిశు ద్ధ్యం, రోగులకు అవసరమైన కనీస సౌకర్యాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.

రోగులతో మర్యాదగా వ్యవహరించాలి..

ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి బంధువులతో వైద్యులు, సిబ్బంది మర్యాదపూర్వకంగా మాట్లా డాలని సూచించారు. రోగుల సమస్యలను ఓపి కగా విని, వారికి అందించే వైద్య సేవల గురించి స్పష్టంగా వివరించాలని తెలిపారు. రోగులకు వైద్య సేవల విషయంలోసరైన సమాచారం అందిస్తూ, వారి పట్ల బాధ్యతా యుతంగా వ్యవహ రించాలని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం పెరిగేలా వైద్య సేవల నాణ్యతను మెరుగుపరచాలని, ప్రతి రోగికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా వైద్యా ధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయా లని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలను నిరంతరం పర్యవేక్షిస్తూ, లోపాలను గుర్తించి వెంటనే సరిదిద్దుకోవాలని ఆదేశించారు. జిల్లా ప్రజల కు నాణ్యమైన వైద్య సేవలు అందిం చడంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండ కూడదని, రోగుల



పట్ల సానుకూల దృక్ప థంతో వ్యవహరి స్తూ ప్రభుత్వ వైద్య సేవల ను మరింత మెరుగుప రచాలని సూచించా రు.ఈ పర్యటనలో సంబంధి త డాక్టర్ లు,తదితరులు, పాల్గొన్నారు.

గృహ నిర్మాణ సమస్యలు పరిష్కరించాలి

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



అల్వాల్, (సింగిడి): మల్కాజిగిరి నియోజకవర్గంలోని గృహ నిర్మాణానికి సంబంధించి సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అధికారులను కలసి వినతి పత్రం అందజేశారు.డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి, తెలంగాణ రాష్ట్రహౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.పి. గౌతమ్ ను మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి ఇతర ఎమ్మెల్యేలతో కలిసి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో గృహ నిర్మాణానికి సంబంధించిన పలు కీలక అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రధానంగా ప్రస్తావించిన అంశాలు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపులో పారదర్శకత: డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కేటాయింపు ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, నిజమైన అర్హులైన పేద కుటుంబాలకు న్యాయం లాటరీ పద్ధతిలో లబ్ధిదారులను ఎంపిక చేయాలని కోరారు. కౌకూర్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం: కౌకూర్‌లో ప్రతిపాదించిన ఇందిరమ్మ ఇళ్ల టవర్ల నిర్మాణానికి త్వరితగతిన భూమి పూజ నిర్వహించి, నిర్మాణ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు సొంత ఇంటి కలను సాకారం చేసే దిశగా పనుల్లో జాప్యం లేకుండా చూడాలని సూచించారు. కౌకూర్‌లోని రాజీవ్ గృహకల్ప, వాంబే గృహ సముదాయాల నివాసితులు ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యను పరిష్కరించాలని కోరారు. గృహ నిర్మాణ శాఖ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు (జలమండలి) అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, నివాసితులకు నిరంతర తాగునీటి సౌకర్యం కల్పించేలా ఓరేడ్ ట్యాంక్ ల నిర్మాణం , మౌలిక వసతుల కల్పనకు తగిన చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.మల్కాజ్‌గిరి నియోజకవర్గ ప్రజలకు మెరుగైన గృహ వసతులు కల్పించడంతో పాటు, అర్హులైన పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే కోరారు.అనంతరం మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి, శ్రీ దేవిరెడ్డి సుధీర్ రెడ్డి, శ్రీ మాధవరం కృష్ణారావు, శ్రీ కేపీ వివేకానంద గౌడ్, శ్రీ బండారి లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

11 ఏళ్ల తర్వాత ఒక్కటైన స్నేహబంధం..

మైసిగండిలో రావిచేడ్ స్కూల్ బ్యాచ్ సందడి

ఆమనగల్లు, (సింగిడి): కడ్తాల్ మండలం రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 2014-15 ఎస్ఎస్సీ బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గురువారం మైసిగం డిలోని ఓ కన్వెన్షన్ హాల్‌లో ఘనంగా జరిగింది. పాఠశాల విద్య ముగించి 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా విద్యార్థులంతా ఒకే చోట చేరి సందడి చేశారు.ఈ సందర్భంగా ఒకరి నొకరు ఆత్మీయంగా పలకరించుకుంటూ, తమ చిన్ననాటి తీపి గుర్తులను, పాఠశాల జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పరస్పరం యోగక్షేమాలు అడిగి తెలుసుకున్న అనంతరం, ఆటపాటలతో రోజంతా హుషారుగా గడిపారు. తాము చదువుకున్న రావిచేడ్ పాఠశాల అభివృద్ధికి తమ వంతు తోడ్పాటునందించాలని ఈ సందర్భంగా వారంతా తీర్మానించుకున్నారు..ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రవి, అండేకార్ సాయికుమార్, వంశీ, రాజు, నరేష్, వినోద్, సందీప్, హరికృష్ణ, రాకేష్, ప్రశాంత్, అశోక్, శ్రీశైలం, గాయత్రి, వనిత, రోజా, స్వప్న, అశ్విని తదితరులు పాల్గొన్నారు. దశాబ్దం తర్వాత స్నేహితులంతా కలుసుకోవడంతో అక్కడ పండుగ వాతావరణం నెలకొంది.

ధైర్యసాహసాలకు ప్రతీక పండుగ సాయన్న





– ఎమ్మెల్యే కాలె యాదయ్య

చేవెళ్ల, (సింగిడి): కాలం మారినా.. తరాలు మారినా.. ధైర్యసాహసాలకు, ఆత్మగౌరవ పోరాటానికి ప్రతీకగా పండుగ సాయన్న పేరు చిరస్థాయిగా నిలిచిపోతుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు.పండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని బుధవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో ఆయన విగ్రహానికి ఎమ్మెల్యే కాలె యాదయ్య పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చేసిన పోరాటాలను, ఆయన ధైర్యసాహసాలను స్మరించుకున్నారు. సమాజంలో ఆత్మగౌరవం, ధైర్యానికి ప్రతీకగా నిలిచిన పండుగ సాయన్న జీవితం నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, ముదిరాజ్ సంఘం నాయకులు, పండుగ సాయన్న అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు ప్రజా సంఘాలలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పండుగ సాయన్న త్యాగాలు, సేవలు చిరస్మరణీయం!



బిజినపల్లి, (సింగిడి): నాయకత్వ లక్షణాలు, త్యాగనిరతి, పేదల కోసం చేసిన సేవలతో ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన బహుజన వీరుడు పండుగ సాయన్న అని మత్స్యశాఖ సహకార సంఘం గౌరవ అధ్యక్షులు సోప్పరి బాలస్వామి అధ్యక్షుడు సొప్పరి కాశాన్న అన్నారు. గురువారం బిజినపల్లి మండలం పాలెం గ్రామంలోనిమత్స్యశాఖ సహకార సం ఘం భవనంలో సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షుడు సొప్పరి కాశాన్న అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో నాయకులు, సంఘం సభ్యులు పండుగ సాయన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను స్మరించుకున్నారు.అదేవిధంగా సొప్పరి బాలస్వామి మాట్లాడుతూ, పండుగ సాయన్న చూపిన మార్గం నేటి తరానికి ఆదర్శ ప్రాయమని పేర్కొన్నారు. పేదలు, బడుగు బల హీన వర్గాల కోసం ఆయన చేసిన పోరాటాలు, సేవలు ఎప్పటికీ మరువలేనివని అన్నారు. ఆయ న ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ సహకార సంఘం గౌరవ అధ్యక్షులు సోప్పరి బాలస్వామి ఉపాధ్యక్షు డు జంగం నారాయణ, కార్యదర్శి దొంతర మౌని నాగన్న, కోశాధికారి కొంకలి రామకృష్ణ, సొప్పరి శివ.పాల్గొన్నారు. వీరితో పాటు సంఘం మహి ళలు, పురుషులు, యువకులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను విజయవంతం చేశారు.

ఘనంగా పండుగ సాయన్న జయంతి వేడుకలు



అమరచింత, (సింగిడి): అమరచింత పట్టణంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం భవనంలో బహుజన బంధువు, తెలంగాణ రాబిన్‌హుడ్ పండుగ సాయన్న జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పించారు. పండుగ సాయన్న జయంతిని అధికారికంగా గుర్తించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి, మక్తల్ ఎమ్మెల్యే, మత్స్య శాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరికి కృతజ్ఞతలు తెలిపారు. పండుగ సాయన్న పేదలు, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన ధైర్యశాలిగా, అన్యాయాన్ని ఎదిరిస్తూ పేద ప్రజలకు అండగా నిలిచి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శప్రాయమని సభ్యులు పేర్కొన్నారు. ఆయన ఆశయాలను భావితరాలకు అందించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు టి. రవికాంత్, మాజీ అధ్యక్షులు టి. గోపాల్, ఉపాధ్యక్షులు రమేష్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి జి. శ్రీనివాసులు, కోశాధికారి తెలుగు తిరుమలేష్, సభ్యులు పెద్ద వెంకటన్న, రాఘవేంద్ర, వెంకటన్న, శ్రీనివాసులు, నాగరాజు, జి. రవి, జి. రాము, టి. రవి, రాజు, అంజి, సూరి, మాజీ డైరెక్టర్లు వెంకట్ రాములు, తెలుగు రమేష్, శ్రీను, అనీల్, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

బీసీల ఆత్మగౌరవానికి ప్రతీక పండుగ సాయన్న

బిజినపల్లి, (సింగిడి): నాగర్‌కర్నూల్ జిల్లా బిజినపల్లి మండల కేంద్రంలో పండుగ సాయన్న 174వ జయంతి వేడుక లను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండుగ సాయన్న చిత్రప టానికి పూలమాలలు వేసి నాయకులు ఘనంగా నివాళులర్పించారు. సమాజానికి ఆయన అందించిన సేవలను, ప్రజలకు చూపిన స్ఫూర్తిదాయక మార్గాన్ని స్మరించు కున్నారు.పండుగ సాయన్న ఆశయాలను నేటి తరానికి అందిస్తూ, ఆయన స్ఫూర్తితో ముందుకు సాగాలని నాయకులు పిలుపు నిచ్చారు. బీసీ వర్గాల ఐక్యతను బలోపేతం చేయడంతో పాటు సామాజిక న్యాయం, సమానత్వం సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పేర్కొన్నారు. వెనుకబడిన వర్గాల హక్కుల పరిరక్షణకు, వారి అభ్యున్నతికి ఐక్యంగా పోరాడాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో అల్లోజి ముదిరాజ్, అబ్బ కరుణాకర్ ముదిరాజ్, రాజేందర్ గౌడ్, సత్యశీల సాగర్, దసర్లు వెంకటస్వామి, అప్పుల మాసయ్య, రఘుబాబు, బిజినపల్లి గ్రామ సర్పంచ్ మిద్దె ఇందిరా రాములు, ఉపసర్పంచ్ మహేష్, చింతకాయల యాదయ్య, శివ, చిరంజీవి, బాలరాజు, ఇర్ల శ్రీకాంత్, కావలి మన్నె కొండతో పాటు పలువురు బీసీ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



పండుగ సాయన్న జయంతి సందర్భంగా
రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణీ





చేవెళ్ల,(సింగిడి): ండుగ సాయన్న జయంతిని పురస్కరించుకుని చేవెళ్లలో ముదిరాజ్ నాయకులు సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగులకు బ్రెడ్, పండ్లు పంపిణీ చేశారు.జయంతి సందర్భంగా రోగులకు ఆహార పదార్థాలు అందజేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా ఆపదలో ఉన్నవారికి అండగా నిలవాలని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు శ్రీనివాస్ ముదిరాజ్, ఊరడి విజయ్ ముదిరాజ్, తెలుగు విజయ్ ముదిరాజ్, బంటు జనార్దన్ ముదిరాజ్, బంగారు శివ ముదిరాజ్, మున్నెగారి వెంకటేష్ ముదిరాజ్, కృష్ణ ముదిరాజ్, ఊరడి చరణ్ ముదిరాజ్, కడమంచి వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

singidinews@gmail.com

సినిమా సింగిడి Cinma Singidi

శనివారం
24-10-2026

Rukmini Maitra



Chaitra Achar



రుక్మిణితో జరుపుకుంటుండగా..

జరుగుతుండగా..

‘సముక్’ లో హాట్ హీరోయిన్ ఫిక్స్

బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్ కుమార్ ఇప్పటివరకు చేయని సరికొత్త జోనర్‌లోకి అడుగుపెడుతున్నారు. ఆయన నటిస్తున్న మోస్ట్ అంబిషియస్ ఏలియన్ సర్వైవల్ యాక్షన్ థ్రిల్లర్ ‘సముక్’. ఇంటర్నేషనల్ క్రియేచర్, స్టంట్ టీమ్‌తో కలిసి భారీ హంగులతో ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు. ప్రముఖ నిర్మాత విపుల్ అమృత్‌లాల్ షా నిర్మిస్తుండగా, దర్శకుడు కనిష్క్ వర్మ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ ప్రాజెక్ట్‌కు సంబంధించిన వర్క్ మిలిటరీ రియలిజం, సర్వైవల్ హర్రర్, ఏలియన్ మైథాలజీ కలగలిపి ఓ సరికొత్త ప్రపంచాన్ని మేకర్స్ సృష్టిస్తున్నారు.

పాన్ ఇండియా స్థాయితో పాటు గ్లోబల్ ప్రొడక్షన్ యాంబిషన్స్‌తో ఈ మూవీని తెరకెక్కిస్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుపుకుంటుండగా.. తాజాగా, ఈ చిత్రంలో హాట్ బ్యూటీ రుక్మిణి మైత్రా జాయిన్ అయినట్లు మేకర్స్ ప్రకటించారు. అక్షయ్ కుమార్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్నట్లు సన్ షైన్ పిక్చర్స్ అఫీషియల్‌గా అనౌన్స్ చేశారు. గతంలో ‘సనక్’ సినిమాలో నటించిన ఈ భామ.. ఇప్పుడు ‘సముక్’ కోసం సన్ షైన్ పిక్చర్స్‌తో మరోసారి చేతులు కలిపారు. రుక్మిణితో కలిసి పనిచేయడం చాలా ఎక్సైటింగ్‌గా ఉందని ప్రొడక్షన్ హౌస్ పేర్కొంది. అక్షయ్ కుమార్ కెరీర్‌లోనే అత్యంత డిఫరెంట్ ఏలియన్ యాక్షన్ థ్రిల్లర్‌గా వస్తున్న ఈ చిత్రంపై భారీ అంచనాలు నెలకొన్నాయి

‘సిలా’.. క్యూరియాసిటీ పెంచుతున్న లుక్



: టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌లో తనదైన నటనతో ప్రత్యేకమైన ఇమేజ్ సొంతం చేసుకున్న హ్యాండ్సమ్ హీరో హర్షవర్ధన్ రాణే కొత్త ప్రాజెక్ట్‌తో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయన ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ ‘సిలా’ కు సంబంధించిన బిగ్ అప్‌డేట్‌ను మేకర్స్ అధికారికంగా రివీల్ చేశారు. ప్రముఖ నిర్మాణ సంస్థ జీ స్టూడియోస్ ఈ సినిమా పవర్‌ఫుల్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేయడంతో పాటు, థియేట్రికల్ రిలీజ్ డేట్‌ను కూడా అనౌన్స్ చేసింది.

విలువైన సమయాన్ని కోల్పోయా.. ఆమిర్‌ఖాన్

బాలీవుడ్ స్టార్ ఆమిర్ ఖాన్ సింగపూర్ ఇంటర్నేషనల్ ఫిలిం ఫెస్టివల్ వేదుకల్లో పాల్గొని ఎమోషనల్ అయ్యారు. ఇందులో ప్రసిద్ధ దర్శకుడు పీటర్ చాన్ చేతుల మీదుగా ‘స్క్రీన్ ఐకాన్ అవార్డు’ అందుకున్న అనంతరం ఆమిర్ ఖాన్.. చేసిన వ్యాఖ్యలు నెట్టింట వైరల్‌గా మారాయి. తన సినీ ప్రయాణంలో ఎదుర్కొన్న అత్యంత క్లిష్ట సమయాలను గుర్తుచేసుకుంటూ కన్నీళ్లు పెట్టుకోవడం అక్కడున్న వారందరినీ ఆశ్చర్యపరిచింది.



దాదాపు ముప్పై ఏళ్ల పాటు సినిమాలే ప్రపంచంగా గడిపేయడం వల్ల సొంత కుటుంబాన్ని, పిల్లలతో గడపాల్సిన అమూల్యమైన క్షణాలను కోల్పోయానని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా సమయంలో ఇంట్లో ఉన్నప్పుడు తన గత జీవితం గురించి ఆలోచించానని ఆయన చెప్పారు. ఒకట్రెండు ఏళ్లు పనిపై పిచ్చితో కష్టపడితే పర్లేదు కానీ, ఏకంగా 30 ఏళ్లు అదే పనిలో మునిగిపోతే కుటుంబ బంధాలు దూరం అయినట్లు గ్రహించానని తెలిపారు. 56 ఏళ్ల వయసులోనే తన తప్పు తెలుసుకుని కుటుంబానికి సమయం కేటాయించడం మొదలు పెట్టానని, లేదంటే 86 ఏళ్లకు బాధపడినా ప్రయోజనం ఉండేది కాదని ఆమిర్ అన్నారు. తన కళ్ల ముందే పిల్లలు పెద్దవారైపోయారని, ఆ సమయాన్ని తిరిగి తీసుకురాలేననే బాధ తనను ఎంతగానో కలచివేసిందని చెప్పారు. తన కెరీర్ తొలిరోజుల్లో ఎదురైన చేదు అనుభవాలను కూడా ఆయన పంచుకున్నారు. ‘కయామత్ సే కయామత్ తక్’ విజయం తర్వాత తొందరపడి ఒకేసారి తొమ్మిది సినిమాలు ఒప్పుకున్నానని, ఆ తర్వాత అవన్నీ వరుసగా డిజాస్టర్ కావడంతో అందరూ తనపై ‘వన్ ఫిల్మ్ వండర్’అనే ముద్ర వేశారని గుర్తుచేసుకున్నారు.

Chaitra Achar

దానికోసమే నా కలలు...

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, డైరెక్టర్ హను రాఘవపూడి కాంబోలో తెరకెక్కుతున్న భారీ పిరియాడికల్ యాక్షన్ డ్రామా ‘ఫౌజీ’. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రంలో ఇమాన్వి హీరోయిన్‌గా నటిస్తుండగా.. మిథున్ చక్రవర్తి, అనుపమ్ ఖేర్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. అయితే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌లో ‘418’ ఫేమ్ కన్నడ బ్యూటీ చైత్ర అచార్ కూడా ఓ వైవిధ్యమైన పాత్రలో నటిస్తోంది. తాజాగా, ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె ఈ సినిమా విశేషాలతో పాటు ప్రభాస్‌తో పనిచేసిన అనుభవాన్ని ఆమె పంచుకున్నారు. డైరెక్టర్ హను రాఘవపూడి తనకు ఫోన్ చేసి ‘ఫౌజీ’ గురించి చెప్పిన క్షణాలను చైత్ర గుర్తుచేసుకున్నారు. తనను ఎందుకు పిలిచారో మొదట్లో అర్థం కాలేదని, కానీ నా క్యారెక్టర్ నెరేషన్ విన్నాక ఫిదా అయిపోయానని ఆమె తెలిపారు.



శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టపడే ఇలాంటి రోల్‌లో నటించాలని ఎప్పుడో కలలు కన్నానని, వందలాది మందితో కూడిన ఇంతటి భారీ కమర్షియల్ సెట్‌లో పనిచేయడం తనకు ఇదే మొదటిసారంటూ చెప్పుకొచ్చారు. ఇక డార్లింగ్ ప్రభాస్ గురించి చెబుతూ.. ఆయన చాలా మంచివారని, ముద్దులొలికే అమాయకత్వం ఆయన సొంతమని, అందుకే అందరూ ఆయన్ని డార్లింగ్ అంటారని అన్నారు. ఆయనకు తినడం ఇష్టమని, తోటివారికి ప్రేమగా తినిపించడం అంతకంటే ఇష్టమని తెలిపారు. అంతేకాకుండా, ప్రభాస్ తనను ఎంతగానో ప్రోత్సహించారని చెబుతూ.. తాను నటించకపోయినా తన సీన్స్ ఫుటేజ్ చూసి, నీ యాక్టింగ్‌కి థియేటర్లలో విజిల్స్ పడతాయని అప్రిషియేట్ చేశారని చెప్పుకొచ్చారు.

Printed and Published by Mohan Pusala on behalf of Flamingo Media Networks, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar, Medchel Malkajgiri Dist.Hyderabad Telangana 500037.and Published from PLOT NO 74 A/D, KAMAKSHI NILAYAM, ESHWARIPURI COLONY, SAINIKPURI, MEDCHAL MALKAJGIRI, TELANGANA - 500094.
Editor : Pusala Mohan, PRGI.NO. TGTEL/26/A4370. Cell 91 89199 18737